గురువారం
14-11-2024
సంపుటి : 20
సంచిక : 47
పేజీలు : 12, వెల : 4 రూ.
thecrimenewsd@gmail.com

# ది క్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

విలేకరులు కావలెను
అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును
అనతికాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న ది క్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు మండల రిపోర్టర్లు కావలెను.
ది క్రైమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక
వివరాలకు...
D. SAINATH REDDY...
6305584064

# ఆర్ఓఆర్ చట్టం దేశానికే రోల్ మోడల్

## మంత్రి పొంగులేటి..

- దాడి వెనుక ఎంతటి వారున్నా వదిలే ప్రసక్తే లేదు
- రైతులను జైల్లో పెట్టిన వారే ధర్నాలు చేస్తారా?
- మిగిలిన అర్హులైన ప్రతి రైతుకూ రుణమాఫీ చేస్తాం
- మంత్రి పొంగులేటికి పలు సమస్యలపై దరఖాస్తులు



### జైల్లో పెట్టి ధర్నాలు చేస్తారా?

మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. **కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాటా నిలబెట్టుకుంది. ప్రతిపక్షాలు ధర్నాలు, నిరసనలు చేయాల్సిన అవసరం లేదు.** అధికారంలో ఉన్నప్పుడు అన్నదాతలను జైళ్లలో పెట్టినవారు ఇప్పుడు పచ్చ కండువా వేసుకుని వారి వద్దకే వెళ్లి మద్దతు ఇస్తున్నామని చెబుతున్నారు. బీఆర్ఎస్ హయాంలో రైతన్నలను జైళ్లలో పెట్టి ఇప్పుడు ధర్నాలు, నిరాహార దీక్షలు, పోరాటాలు అంటూ వారిని మోసం చేస్తున్నారు. ధరణి చట్టంతో అనేక ఇబ్బందులు పడ్డామని రైతులు, భూ యజమానులు చెప్పిన విషయం గుర్తు లేదా?. ఇందిరమ్మ ఇళ్లు అంటే ఇందిరమ్మ రాజ్యం. అర్హులైన ప్రతి పేదవాడికీ ఇల్లు ఇచ్చే కార్యక్రమం ప్రారంభించాం. ఇవాళ అత్యధికంగా వాటికి సంబంధించిన అర్జీలే వచ్చాయి. బీఆర్ఎస్ పార్టీ డబుల్ బెడ్ రూమ్‌ల ఆశ పెట్టి గత పదేళ్లపాటు ఎన్నికల్లో గెలిచింది. కానీ వాటిని ఇంతవరకూ కట్టించలేదు.

**హైదరాబాద్:** వికారాబాద్ కలెక్టర్, అధికారులపై దాడి ఘటన వెనుక ఎంతటి వారున్నా వదిలే ప్రసక్తే లేదని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించి త్వరలోనే మీడియా ముందుకు తీసుకువస్తామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కొంతమంది కుట్రలు చేస్తున్నారని, అలాంటి వారి ఆగడాలు ఏమాత్రం సాగవని మంత్రి హెచ్చరించారు. హైదరాబాద్ గాంధీ భవన్‌లో నిర్వహించిన మంత్రులతో ముఖాముఖి కార్యక్రమంలో పొంగులేటి పాల్గొన్నారు. ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున కార్యక్రమానికి హాజరై మంత్రి పొంగులేటికి పలు సమస్యలపై దరఖాస్తులు, ఫిర్యాదులు అందజేశారు.

### వికారాబాద్ ఘటనపై ప్రభుత్వం సీరియస్

**కుట్రలు చేసిన బిఆర్ఎస్‌ను వదిలేది లేదు**

- ఎవరున్నా కఠినంగా శిక్షించి తీరుతాం
- దాడిని కెసిఆర్ ఎందుకు ఖండించడం లేదు
- వేర్వేరుగా ఘాటుగా హెచ్చరించిన భట్టి, కోమటిరెడ్డి

03

## ఇందిరమ్మ పాలన కాదు.. రాక్షస పాలన

మాజీ మంత్రి కొప్పుల



2వ పేజీలో..

## సీఎంది తుగ్లక్ పాలన

**ఫార్మాలా వన్ గురించి కనీస నాలెడ్జ్ కూడా లేదు**
**రేవంత్‌పై నిప్పులు చెరిగిన కేటీఆర్**

2వ పేజీలో..

## ఇక ప్రాంతీయ భాషల్లోనూ వైద్యవిద్య

దేశీయంగా మరో 75వేల మెడికల్ సీట్ల పెంపు

- పేదలకు ఆరోగ్యం చేరువ చేయాలన్న లక్ష్యం
- దర్భంగా ఎయిమ్స్ శంకుస్థాపనలో ప్రధాని మోడీ



**పాట్నా:** త్వరలోనే హిందీ సహా పలు భారతీయ భాషల్లో వైద్య విద్య అందుబాటులోకి వస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దేశీయ భాషల్లో వైద్యవిద్య వల్ల సామాన్యలుకు అందుబాటులోకి రావడమే గాకుండా, వైద్య సేవల్లో నాణ్యత పెరుగుతుందన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా లక్ష మెడికల్ సీట్లను జోడించామని.. రాబోయే ఐదేళ్లలో మరో 75 వేల మెడికల్ సీట్లు అందుబాటులోకి తీసుకొస్తామని వైద్య విద్యార్థులకు ప్రధాని హామీ ఇచ్చారు. దేశంలో 1.5 లక్షలకుపైగా ఉన్న 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు' బడుగు బలహీన వర్గాలకు మెరుగైన సేవలందిస్తున్నాయన్నారు.

2వ పేజీలో..

## కాంగ్రెస్ కుంభకోణాలను బయటపెట్టడానికికే ఢిల్లీకి వెళ్లా..

### కొడంగల్‌లో ప్రజల తిరుగుబాటు మొదలైంది

- **రైతుల సమస్య పరిష్కరించని సంస్కారం కాంగ్రెస్‌ది**
- **9 నెలలుగా రైతులు ఆందోళన చేస్తున్నా సీఎంకు కలిసే తీరిక లేదా..?: మాజీ మంత్రి కేటీఆర్**

హైదరాబాద్, :
నేను ఢిల్లీకి వెళ్లింది అనుముల కుటుంబ కుంభకోణాలు బయటపెట్టేందుకు వెళ్లానని, మళ్లీ కూడా కుంభకోణాలను బయటపెడుతూనే ఉంటానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కొడంగల్‌లో ప్రజల తిరుగుబాటు, పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్ అంశం, రాష్ట్రంలో భూసేకరణ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న దురాగతాలపై తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ప్రెస్ మీట్ నిర్వహించారు.



కేటీఆర్ మాట్లాడుతూ నేను ఢిల్లీకి వెళితే బీజేపీతో కాళ్ల బేరానికి వెళ్లినట్లా..? మరీ బీజేపీకే చెందిన గవర్నర్‌ను రేవంత్ రెడ్డి కలిస్తే అది కాళ్ల బేరానికి వెళ్లినట్లు కాదా..? అదానీ కాళు పట్టుకొని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన మీద ఈడీ కేసు కాకుండా చూసుకున్నాడా..? లేదా..? చెప్పండి. నేను మలేషియా వెళ్లకుండానే వెళ్లినట్లు మీడియా వాళ్లు ఎలా రాస్తారు..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ తుగ్లక్ ప్రభుత్వం నిర్ణయం కారణంగా అధికారులు బలి అవుతున్నారు. ప్రభుత్వం కుట్రలో ..

## జార్ఖండ్‌లో తొలిదశ ఎన్నికలు పూర్తి

### మధ్యాహ్నం 3 వరకు 59.28 శాతం పోలింగ్

**రాంచీ:** జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల తొలిదశ పోలింగ్ ప్రశాంతంగా సాగింతోంది. మధ్యాహ్నం 3 గంటల సమయానికి 59.28 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల కమిషన్ తెలిపింది. ఇసి సమాచారం ప్రకారం.. సరాయికేలా-ఖర్సావాలో అత్యధికంగా 66.38 శాతం పోలింగ్‌తో ముందంజలో ఉండగా, లోహర్‌దాగా, సిమ్‌దేగా నియోజకవర్గాలు వరుసగా 65.99శాతం, 64.31శాతాలలో రెండవ స్థానంలో కొనసాగుతు న్నాయి. రాంచీలో అత్యల్పంగా 53శాతం ఓటింగ్ నమోదైనట్లు ఇసి పేర్కొంది. రిలిదశలో ప్రముఖ క్రికెట్ ప్లేయర్ ఎం.ఎస్.ధోనీ రాంచీలో తన ఓటు హక్కుని వినియోగించుకున్నారు. పోలింగ్ కొనసాగుతోందని, డ్రోన్లతో భద్రతను పర్యవేక్షిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. జార్ఖండ్‌లో తొలిదశ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి 46.25 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల కమిషన్ (ఇసి) ప్రకటించింది. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, ఆయన భార్య కల్పనా సోరెన్‌లు రాంచీలో తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు జార్ఖండ్‌లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలని హేమంత్ సోరెన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గుమ్లా నియోజకవర్గం 52.11 శాతం పోలింగ్‌తో ముందంజలో కొనసాగుతుండగా, లోహర్‌దాగా, ఖుంటిలు వరుసగా 51.53 శాతం, 51.37 శాతం పోలింగ్‌తో రెండవ స్థానంలో కొనసాగుతున్నట్లు ఇసి తెలిపింది. రాష్ట్ర రాజధాని రాంచీలో మధ్యాహ్నం సమయానికి అత్యల్పంగా 40.98శాతం పోలింగ్ మాత్రమే నమోదైందని పేర్కొంది. జార్ఖండ్‌లోని 81 అసెంబ్లీ సీట్లలో 43 స్థానాలకు నేడు తొలిదశలో ఓటింగ్ కొనసాగుతోంది. మరో 38 స్థానాలకు నవంబర్ 20న రెండవ దశలో పోలింగ్ జరగనుంది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ పోలింగ్‌కు అనుమతించారు. కొన్ని బూత్‌ల్లో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ జరగనుంది. భద్రత కోసం 200కుపైగా కంపెనీల భద్రత దళాలను మోహరించారు. బుధవారం దేశవ్యాప్తంగా మరో 31 అసెంబ్లీ స్థానాలు, కేరళలో వయనాడ్ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు.

## హోటళ్లలో అధికారుల తనిఖీలు..

సామ్రాట్ బార్ అండ్ రెస్టారెంట్, దసరా.., నవరసా రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించట్లేదు

**నాన్ వెజ్ వంటకాల్లో సింథటిక్ ఫుడ్ కలర్స్**
**కాలం చెల్లిన బ్రెడ్, మిల్క్ ప్యాకెట్లు, మసాలాలు వినియోగం**
**దసరా రెస్టారెంట్‌లో కుళ్ళిన మటన్ : ఫుడ్ సేఫ్టీ అధికారులు**



హైదరాబాద్ హైదరాబాద్‌లోని నాగోల్‌లో పలు హోటళ్లు, **రెస్టారెంట్లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు బుధవారం తనిఖీలు చేపట్టారు. కాలం చెల్లిన ఆహార పదార్థాల వినియోగాన్ని అధికారులు గుర్తించారు.**

బుధవారం నాగోల్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు పలు హోటళ్లలో తనిఖీలు చేపట్టారు. స్థానిక సామ్రాట్ బార్ అండ్ రెస్టారెంట్, దసరా రెస్టారెంట్, నవరసా రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించట్లేదని వారు గుర్తించారు. నాన్ వెజ్ వంటకాల్లో సింథటిక్ ఫుడ్ కలర్స్ కాలం చెల్లిన బ్రెడ్, మిల్క్ ప్యాకెట్లు, మసాలాలు, బ్లాక్ సాల్ట్, పసుపు, సాస్‌లను సైతం ఆహార పదార్థాల తయారీలో వాడుతున్నట్లు ఫుడ్ సేఫ్టీ అధికారులు గుర్తించారు. దసరా రెస్టారెంట్‌లో అయితే కుళ్ళిన మటన్ వాడుతున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో ఆయా ఆహార పదార్థాలను అధికారులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. అలాగే హోటల్, రెస్టారెంట్ యజమానులకు నోటీసులు సైతం ఫుడ్ సేఫ్టీ అధికారులు జారీ చేశారు.

## పట్నం నరేందర్‌రెడ్డికి 14 రోజుల రిమాండ్



లగచర్ల ఘటనలో పోలీసులు ఆయనను అరెస్టు చేసి కొడంగల్ కోర్టులో హాజరుపరిచారు. కోర్టు ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఈ నెల 27 వరకు ఆయన జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉండనున్నారు.

- హైదరాబాద్, (నినాదం)

2వ పేజీలో..

## డిప్యూటీ స్పీకర్‌గా రఘురామకృష్ణరాజు

ప్రకటించిన చంద్రబాబునాయుడు



**తిరుమల:** ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఖరారయ్యారు. ఈ నిర్ణయాన్ని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు.

2వ పేజీలో..

## సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం..

ఎవ్వరినీ వదిలి పెట్టే ప్రసక్తి లేదు

- **హెచ్చరించిన హోంమంత్రి అనిత**
- **అంబటి ఇంట్లో దొరికిన రాజశేఖర్**



2వ పేజీలో..

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారులపాలు

హైదరాబాద్
క్వింటాల్‌కు రూ. 500 ఇస్తానన్న సీఎం రేవంత్ బోనస్ మాట దేవుడెరుగు.. కనీసం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసే నాథుడే లేడని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారుల పాలైందని హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని హరీశ్‌రావు పరిశీలించారు.

### బోనస్ మాట దేవుడెరుగు.. కొనే నాథుడే లేడు : మాజీ మంత్రి హరీశ్‌రావు

హరీశ్‌రావు మాట్లాడుతూ.. గతేడాది నల్గొండ జిల్లాలో నాలుగు లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగితే ఈ సంవత్సరం కృష్ణా నదిలో పుష్కలంగా నీళ్లు రావడం వల్ల ఐదున్నర లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. సాగు పెరిగిన కారణంగా నల్గొండ జిల్లాలో ఏడున్నర మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ప్రభుత్వం అంచనా వేసింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల మూడు లక్షల మెట్రిక్ టన్నులు కూడా కొనుగోలు చేసే పరిస్థితి నల్గొండ జిల్లాలో లేదు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారుల పాలయిందని హరీశ్‌రావు పేర్కొన్నారు.

2వ పేజీలో..

**వారంరోజులుగా కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యం**



## సోషల్ మీడియా సైకోలపై చర్య తీసుకోవాల్సిందే

**పోలీసులను కోరిన వైఎస్ సునీతా రెడ్డి**

5వ పేజీలో..

## ఆదిలాబాద్ వెలిగిపోతోంది

ఉద్యోగాల వేటలో సామాన్యుల అసామాన్య ప్రతిభ
**ఒకేసారి ఆరు ఉద్యోగాలు కొట్టేసిన యువతి నిఖిత**

12



## రేవంత్, కవితకు బినామీ సృజన్ రెడ్డి..

**బీజేపీ నేత రాణిరుద్రమ**

2వ పేజీలో..

# సీఎం రేవంత్‌ది తుగ్లక్ పాలన

**హైదరాబాద్:** సీఎం రేవంత్‌రెడ్డి తుగ్లక్ విధానాల వల్ల రాష్ట్రంలో అయోమయ పరిస్థితులు నెలకొన్నాయని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి.. సీఎం రేవంత్ కుటుంబ సభ్యులపై వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ విధానాల వలనే లగచర్ల ఘటన జరిగిందన్నారు. కొడంగల్ నుంచే సీఎం రేవంత్ రెడ్డి భరతం పడుతామని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిది అరెస్ట్ కాదు.. కిడ్నాప్ అంటూ వ్యాఖ్యలు చేశారు. సీఎం సొంత అల్లుడు సత్యనారాయణరెడ్డికి చెందిన ఫార్మా కంపెనీ కోసమే ఫార్మా విలేజ్‌ను ఏర్పాటు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. సీఎం అల్లుడు సత్యనారాయణ రెడ్డి, అన్న శరత్‌ల ఫార్మా కంపెనీలను విస్తరించటం కోసం ప్రభుత్వం సహకరిస్తోందన్నారు. తన ఏడు ఎకరాల భూమి పోతుందనే కలెక్టర్‌ను సురేష్ అడిగాడని.. సురేష్ అనే వ్యక్తి.. బరాబర్ బీఆర్ఎస్ నాయకుడే అని స్పష్టం చేశారు. "సీఎం రేవంత్ .. వాడో పిచ్చోడు.. ఫార్ములా వన్ ఈ రేసు గురించి ఆయనకేం తెలుసు. నిఘా వ్యవస్థ వైఫల్యం వలనే లగచర్ల ఘటన.. కలెక్టర్ గన్ మెన్లు ఎక్కడ. ప్రభుత్వ కుట్రకు పోలీస్ ఉన్నతాధికారుల బలికావద్దు. కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు సురేష్ పద్ధతిగా.. మర్యాదగా చెప్తే తప్పా. సొంత పార్టీ కార్యకర్తలతో మా నేతలు మాట్లాడితే తప్పా. సురేష్ మమల్ని కలవటం తప్పు అయితే.. రాహుల్ గాంధీ రోజూ తిట్టే అదానీని రేవంత్ కలవటం కూడా తప్పే. హైకోర్టులో పిటిషన్లు వేసి ప్రభుత్వం జడ్జిలను కూడా తప్పుదోవ పట్టిస్తుంది. ఇది ఇందిరమ్మ రాజ్యం కాదు.. ఇందిరా గాంధీ ఎమర్జన్సీ పాలన. రేవంత్ పిచ్చి నిర్ణయాల వలనే కొడంగల్ రగులుతోంది. కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్.. మహారాష్ట్రకు మూటలు మోస్తున్నాడు. రైతులు అక్రమ అరెస్టులు జరుగుతుంటే సీఎం ఎక్కడ. షోలాపూర్ చౌరాస్తాలో నిలబడినా.. రేవంత్‌ను ఎవరూ గుర్తుపట్టరు" అంటూ వ్యాఖ్యలు చేశారు. కనీసం సతీమణికి కూడా సమాచారం ఇవ్వకుండా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేశారని మండిపడ్డారు. ఫార్మా విలేజ్ వలన వచ్చే లాభమేంటో ముఖ్యమంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర పెద్దలను తాను కలవటం తప్పు అయితే.. సీఎం గవర్నర్‌ను కలవటం కూడా తప్పే అని అన్నారు. కొడంగల్ రైతులు ఆరేడు నెలలుగా రగులుతున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిసి విజ్ఞప్తి చేసినా.. పట్టించుకోలేదని మండిపడ్డారు. ఫార్మా సిటీని రద్దు చేస్తామని పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి అనలేదా అని ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే ఫార్మా సిటీ రద్దు అని చెప్పి.. మళ్ళీ యూటర్న్ ఎందుకు తీసుకున్నారని నిలదీశారు. అయితే సీఎం సొంత అల్లుడు సత్యనారాయణ రెడ్డి మాక్స్ బీఎన్ ఫార్మా కంపెనీ విస్తర ణ కోసమే ఫార్మా విలేజ్‌ను ఏర్పాటు చేస్తున్నారన్నారు. వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు వెళ్ళని రేవంత్.. మెడికవర్ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి మాత్రం వెళ్తారన్నారు. తనపై దాడి జరగలేదని స్వయంగా కలెక్టర్ చెప్తుంటే.. ఐజీ దాడి జరిగిందంటున్నారని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

## 21, 22 తేదీల్లో రాష్ట్రపతి పర్యటన

### సిఎస్ శాంతికుమారి




**హైదరాబాద్,** ఈ నెల 21, 22 తేదీల్లో రెండు రోజులపాటు నగరంలో భారత రాష్ట్రపతి ముర్ము పర్యటించనున్న నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారుల తో సమావేశమ య్యారు. కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేందుకు మాన్యువల్ ప్రకారం తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బ్లూ బుక్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను ఆమె ఆదేశించారు. పోలీసు శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని అన్నారు. అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు అన్ని వేదికల వద్ద తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ÷ర్ టెండర్లను ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. వైద్యారోగ్యశాఖ సహాయక సిబ్బందితోపాటు అర్హులైన వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రాష్ట్రపతి బస చేసే ప్రదేశం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఓంజఆ శాఖను ఆదేశించారు. అన్ని వేదికల వద్ద అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖ ను ఆదేశించారు. డీజీపీ జితేందర్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, డీజీ అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ బీ వెంకటేశం, ప్రొటోకాల్ డైరెక్టర్ వెంకట్‌రావు, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హరీశ్, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## డిప్యూటీ స్పీకర్‌గా రఘురామకృష్ణరాజు

### ప్రకటించిన చంద్రబాబునాయుడు

**తిరుమల:** ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఖరారయ్యారు. ఈ నిర్ణయాన్ని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. డిప్యూటీ స్పీకర్ పదవికి ఇవాళ నోటిఫికేషన్ విడుదల కానుంది. దీంతో బుధవారం ఆయన నామినేషన్ వేయనున్నట్లు తెలుస్తోంది. డిప్యూటీ స్పీకర్‌గా రఘురామ రాజు ఎంపిక లాంఛనప్రాయంగానే జరగనుంది. ప్రస్తుతం అసెంబ్లీలో ఎన్డీయే కూటమికి స్పష్టమైన మెజారిటీ ఉంది. వైసీపీకి కేవలం 11 మంది ఎమ్మెల్యే ఉండటం.. పైగా వారు శాసన సభకు దూరంగా ఉండటంతో ఏకగ్రీవంగానే రఘురామ ఎన్నిక కానున్నారు. బీజేపీలో రాజకీ య ప్రస్థానం మొదలుపెట్టిన రఘురామ కృష్ణరాజు 2019 ఎన్నికల ముందు వైసీపీలో చేరారు. నరసాపురం నుంచి ఎంపీగా పోటీ చేసి గెలిచారు. కానీ కొంతకాలానికే జగన్‌పై ఆయన విమర్శలు చేస్తూ రెబల్‌గా మారారు. ఈ క్రమంలో గత ఎన్నికల ముందు రఘురామ టీడీపీలో చేరారు. ఉండి నుంచి ఎమ్మెల్యేగా పోటీ గెలిచారు.

## చేనేత కార్మికుడి ఆత్మహత్య

**రాజన్న సిరిసిల్ల:** రాష్ట్రంలో చేనేత కార్మికుల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం నుంచి ఆదరణ కరువై నేతలన్నలు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. తాజాగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో మరో నేత కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జిల్లా కేంద్రంలోని ఎర్రం కొమ్రయ్య (55) అనే వ్యక్తి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య కమల, ఇద్దరు కొడుకులు శ్రీకాంత్, సాయి కిరణ్, కూతురు వరలక్మి ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

**నిర్మల్:** నిర్మల్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంల బుధవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. 15వేల రూపాయల లంచం తీసుకుంటూ మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ షాకీర్ పట్టుపడ్డాడు. బిల్ కలెక్టర్ భరత్ సర్వీస్ బుక్ ఎంట్రీ కొరకు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నట్లు సమాచారం. కాగా, మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు చేస్తుండటంతో ఉద్యోగ వర్గాల్లో కలవరం మొదలైంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారులపాలు

సకాలంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేక, గన్నీ బస్తాలు అందించలేక రైతులను ఇబ్బంది పెడుతున్నారు. రైతులు రూ .1800లకు క్వింటాల్ చొప్పున దళారులకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇస్తున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నేను అడుగుతున్నాను ఎన్నికల ముందు బాండ్ పేపర్ రాసి రైతులకు 500 బోనస్, 15000 రైతుబంధు ఇస్తానని చెప్పి మాట తప్పవా లేదా? రైతుల వద్ద లోడ్ ఎత్తమంటే మహారాష్ట్రకు నోట్ల కట్టల లోడ్ ఎత్తుతున్నాడు ముఖ్యమంత్రి. నల్గొండ జిల్లాలో 9,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే, రూ. 200 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉంటే అందులో రూ. 50 కోట్లు మాత్రమే చెల్లించారు. రైతులకు సకాలంలో డబ్బులు అందించే పరిస్థితిలో ప్రభుత్వం లేదని హరీశ్‌రావు తెలిపారు. వడ్లకు మద్దతుధర వస్తలేదని రైతులు మిర్యాలగూడలో రాస్తారోకో చేసిన పరిస్థితి. కొన్న వడ్లకు కూడా విపరీతంగా తరుగు పెట్టి రైతులను తీవ్ర ఇబ్బంది పెడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. నిన్న జగిత్యాల జిల్లా పర్యటనలో అక్కడి రైతులని అడిగితే ఒక కిలో సన్నవడ్లు కూడా కొనలేదని చెప్పారు. ఇప్పటివరకు నల్గొండ జిల్లాలో కూడా ఒక కిలో సన్న వడ్లను కొనలేదు. సన్న వడ్లను కొనే వ్యవస్థ ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ విఫలమైందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# కాంగ్రెస్ కుంభకోణాలను బయటపెట్టడానికికే ..

అధికారులు బలి కావద్దని కోరుతున్నా. కొడంగల్‌లో రైతులతో భూసేకరణ పంచాయితీ వచ్చినప్పుడు పిలిచి మాట్లాడని కుసంస్కార ప్రభుత్వం ఇది. మా ప్రభుత్వంలో కూడా భూ సేకరణ సమస్యలు వస్తే రైతులను మెప్పించి ఒప్పించి, వాళ్ల కడుపులో తల పెట్టి మేము మంచి పరిహారం ఇచ్చాం. మల్లన్న సాగర్ వంటి ప్రాజెక్టును పూర్తి చేశాం. కానీ ఈ ముఖ్యమంత్రికి 9 నెలలుగా కొడంగల్‌లో ఆందోళన చేస్తున్న రైతులను కలిసే సమయం లేదని కేటీఆర్ మండిపడ్డారు. కలెక్టరే స్వయంగా దాడి జరగలే దని చెబుతున్నాడు. ఐజీ మాత్రం దాడి జరిగిందంటు న్నారు. కానీ ఇది ఇంటలిజెన్స్ వైఫల్యం. దాడి జరుగు తున్న సమయంలో సెక్యూరిటీ ఏదీ? ఉద్దేశ పూర్వకంగా గొడవ సృష్టించి రైతులు భూసేకరణకు సహకరించటం లేదని భూములను గుంజుకునే కుట్ర చేస్తున్నారు. ముఖ్యమంత్రికి రియల్ ఎస్టేట్ ఫార్ములా, బ్యాగ్‌ల ఫార్ములా మా త్రమే తెలుసు. ఈయనకు ఈ రేస్ అంటే ఏంటో తెలు సా..? అని ప్రశ్నించారు. 11 నెలలుగా రోజుకో కుంభకో ణం పేరుతో టైంపాస్ ప్రచారం చేస్తున్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయాలని మీడియా కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. మేము తప్పకుండా లగచర్ల రైతులకు అండగా ఉంటాం. ఆ ప్రాంతానికి మా పార్టీ నాయకులం వెళ్తాం. పీడిత, గిరిజన రైతులకు మేము కచ్చితంగా అండగా నిలబడతాం. లంబాడా హక్కుల సమితి వాళ్లను కూడా కలిసి వాళ్లతో పోరాటం చేస్తాం. భూ సేకరణ పేరుతో రేవంత్ రెడ్డి కుటుంబం చేస్తున్న దోపిడీ ప్రజల ముందు పెడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# రేవంత్, కవితకు బినామీ సృజన్ రెడ్డి..

### బీజేపీ నేత రాణిరుద్రమ

**హైదరాబాద్,** సీఎం రేవంత్ రెడ్డి కల్వకుంట్ల కవితకు బినామీగా సృజన్ రెడ్డి ఉన్నారని, బినామీగా అనేక వ్యాపారాలు చేస్తున్నాడని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమ ఆరోపణలు చేశారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. సృజన్ రెడ్డి ముఖ్యమంత్రి



రేవంత్ కు బావమరిది అని ఆమె చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కల్వకుర్తిఎత్తిపోతల పథకంపనులు కూడా సూదిని సృజన్ రెడ్డి కంపెనీకే దక్కిన మాట వాస్తవం కాదా అని ఆమె ప్రశ్నించారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కూడా కవితతో పాటు సూదిని సృజన్ రెడ్డి నిందితుడని రాణి రుద్రమ పేర్కొన్నారు. కల్వకుంట్ల కుటుంబం, రేవంత్ రెడ్డి కుటుంబం కలిసి తెలంగాణను దోచుకున్నాయని, ఇంకా దోచుకుంటున్నాయని ఆమె మండిపడ్డారు.

## కేసీఆర్ ఫార్మాసిటీపై ముందు చూపుతో వ్యవహరించారు

**హైదరాబాద్,** : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఫార్మా సిటీ ఏర్పాటు విషయంలో ఎంతో ముందు చూపుతో వ్యవహరించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ముచ్చర్లలో ఫార్మా పార్క్ పెట్టి అక్కడ నివాసాలు రాకుండా, 50 ఏళ్ల పాటు ఎలాంటి సమస్య లేకుండా ఫార్మా సిటీని డిజైన్ చేశారని కేటీఆర్ గుర్తు చేశారు. కొడంగల్‌లో ప్రజల తిరుగుబాటు, పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్ అంశం, రాష్ట్రంలో భూసేకరణ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న దురాగతాలపై తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఫార్మా స్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ రంగంలో మన హైదరాబాద్ లో ఐడీపీఎల్‌ను అప్పటి ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయి. ఐడీపీఎల్ సంస్థ ఎంతో మందికి గొప్ప వాళ్లను తయారు చేసింది. రెడ్డి ల్యాబ్ ఓనర్ సహా చాలా మంది ఐడీపీఎల్ నుంచి వచ్చారు. 40 శాతం భారత దేశంలో బల్క్ డ్రగ్స్ ఉత్పత్తి హైదరాబాద్‌లోనే జరుగుతుందని గర్వంగా చెబుతున్నా. హైదరాబాద్ ఫార్మా స్యూటికల్ రంగంలో లీడర్‌గా తయారైంది.

దాన్ని మరింత పెంచాలని కేసీఆర్ నిర్ణయించారు. అదే విధంగా తెలంగాణను ఫార్మా రంగంలో రారాజు చేసేందుకు కేసీఆర్ ఎంతో ముందుచూపుతో ఫార్మాసిటీ ప్లాన్ చేశారు. తెలంగాణ ఏర్పడిన వెంటనే మనం పంచాయితీలు పెట్టుకోకుండా తెలంగాణలో పెట్టుబడులను ఆహ్వానించాలని కేసీఆర్ మాకు చెప్పారని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ ఏర్పడిన కొత్తలోనే చైనాలో జరిగిన వరల్డ్ ఎకానమీ ఫోరమ్ సమావేశానికి కేసీఆర్ వెళ్లారు. చైనా ప్రపంచానికి తయారీ రంగంలో లీడర్ ఎట్ల అయిందని కేసీఆర్ రెండు రోజులు అక్కడే ఉండి పరిశీలించారు. ఒకే చోట 70 వేల ఎకరాల తయారీ రంగం ఉన్న ప్రాంతాన్ని పరిశీలించి ఎందుకు అక్కడ ఆ విధంగా ఏర్పాటు చేశారో తెలుసుకున్నారు. స్కేల్ ఆఫ్ ఎకానమీ ఉండే విధంగా అన్ని సంస్థలు ఒకే దగ్గర ఉండే విధంగా చేస్తే ప్రయోజనం ఉంటుందని చైనా వాళ్లు కేసీఆర్‌కు చెప్పారు. దీంతో హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత ఫార్మా పారిశ్రామిక వేత్తలతో కేసీఆర్ సమావేశమయ్యారు. వాళ్లు కూడా ఒకే చోట ఫార్మా కంపెనీలు పెట్టాలని కోరారు.

దీంతో కేసీఆర్ ఎంతో ముందు చూపుతో వ్యవహరించారు. ముచ్చర్లలో ఫార్మా పార్క్ పెట్టి అక్కడ నివాసాలు రాకుండా, 50 ఏళ్ల పాటు ఎలాంటి సమస్య లేకుండా ఫార్మా సిటీని డిజైన్ చేశారని కేటీఆర్ పేర్కొన్నారు. మూడు హెలికాప్టర్లలో పారిశ్రామిక వేత్తలను తీసుకెళ్లి ముచ్చర్లలో ఫార్మా సిటీకి ప్లాన్ చేశారు. దాదాపు 8 ఏళ్లు కష్టపడి 14 వేల ఎకరాలను మేము సేకరించాం. అప్పుడు ఇదే కాంగ్రెస్ నాయకులు, ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను రెచ్చగొట్టారు. ఫార్మా సిటీ వస్తే మీ ప్రాంతం కాలుష్యం అవుతుందని వాళ్లను రెచ్చగొట్టారు. కానీ ఈ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే తుగ్లక్ మాదిరిగా ఏం తెలుసుకోకుండా ఫార్మా సిటీ రద్దు అన్నారని కేటీఆర్ తెలిపారు.

# ఇక ప్రాంతీయ భాషల్లోనూ వైద్యవిద్య

దేశంలో దాదాపు నాలుగు కోట్ల మంది ప్రజలు దీని ద్వారా ప్రయోజనం పొందుతున్నారన్నారు. దర్భంగా చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీ అక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ప్రధాని మోదీ ఎయిమ్స్ దర్భంగాను ప్రారంభించారు. 1260 కోట్ల రూపాయలతో భాగల్‌పూర్ ఎయిమ్స్‌కు శంకుస్థాపన చేశారు. ఆరోగ్య రంగంలో ప్రధానంగా ఐదు అంశాలపై మా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నిరుపేదలకు మంచి ఆరోగ్య సౌకర్యాలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ప్రధాన మంత్రి అన్నారు. దర్భంగా ఎయిమ్స్ బీహార్ ఆరోగ్య రంగంలో భారీ మార్పు తీసుకువస్తుందని ఆయన అన్నారు.దేశప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడం, వారి జీవితాలను సులభతరం చేయడం మా ప్రధాన కర్తవ్యమని ప్రధాని మోదీ అన్నారు. దర్భంగా ఎయిమ్స్ నిర్మాణంతో మిథిలా, కోసి, తిర్హట్ ప్రాంతాలతో పాటు, పశ్చిమ బెంగాల్, అనేక పరిసర ప్రాంతాల ప్రజలకు ఆరోగ్య సౌకర్యాలు ఉంటాయి. పొరుగు దేశం నేపాల్ నుండి వచ్చే రోగులు కూడా ఈ ఆసుపత్రిలో చికిత్స పొందగలరు.దేశంలో ఆరోగ్యానికి సంబంధించి మా ప్రభుత్వం సమగ్ర దృక్పథంతో పనిచేస్తోందని ప్రధాని మోదీ అన్నారు. మా మొదటి దృష్టి వ్యాధి నివారణపై ఉంది. వ్యాధిని సక్రమంగా నిర్ధారించడంపై రెండో దృష్టి, ప్రజలకు ఉచితంగా, చౌకగా వైద్యం అందించడం, వారికి తక్కువ ధరకే మందులు అందజేయడం, వైద్యుల కొరతను అధిగమించడం, చిన్న పట్టణాల్లోనూ అత్యుత్తమ వైద్య సదుపాయాలు కల్పించడం నాల్గవ దృష్టి. దేశంలో ఐదవ దృష్టి ఆరోగ్య సేవల్లో సాంకేతికతను విస్తరించడం ముఖ్యమని అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం దేశంలోని పేదల జీవితాల్లో పెనుమార్పు తెస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఈ పథకం కింద దేశంలో దాదాపు నాలుగు కోట్ల మంది చికిత్స పొందారు. ఆయుష్మాన్ భారత్ పథకం లేకుంటే వీరిలో ఎక్కువ మంది ఆసుపత్రిలో చేరి ఉండేవారు కాదు. ఆయుష్మాన్ యోజన ద్వారా కోట్ల కుటుంబాలు దాదాపు రూ.1.25 లక్షల కోట్లు ఆదా చేశాయని అన్నారు. బిహార్‌లోని దర్భంగాలో నిర్వహించిన సభలో ప్రధాని ప్రసంగించారు. దేశవ్యాప్తంగా ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా దర్భంగాలో ఎయిమ్స్‌కు ప్రధాని శంకుస్థాపన చేసి, రూ.12,100 కోట్ల విలువైన ప్రాజెక్టులను ఆవిష్కరించారు. బిహార్‌లో నీతీశ్ కుమార్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రధాని ఈ సందర్భంగా కొనియాడారు. ఆటవిక రాజ్యంగా ఉన్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు కేవలం తప్పుడు వాగ్దానాలు మాత్రమే చేశాయని.. కానీ రాష్ట్రంలో నీతీశ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పరిస్థితి మెరుగుపడిందని పేర్కొన్నారు. ముందు ముందు రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మ పాలన కాదు.. రాక్షస పాలన

### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**హైదరాబాద్** : ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటున్న రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం, రాజీవ్ పరిపాలన అని చెబుతూనే రాక్షస పాలన సాగిస్తుందని విమర్శించారు. పచ్చని పొలాల్లో ఫార్మసిటీ పేరిట చిచ్చుపెట్టారు. న్యాయం కోసం ప్రజలు ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం అన్యాయమన్నారు. నడి రాత్రి రైతులను అరెస్టు చేయడమే మీ రైతు రాజ్యమా..? అని ప్రశ్నించారు. ప్రజల తరపున ప్రశ్నించే గొంతుకలపై ఎన్ని ఆంక్షలు పెట్టినా ఉద్యమాన్ని ఆపలేరని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు బీఆర్ఎస్ పార్టీ భయపడదన్నారు. జనం మిమ్మల్ని ప్రజాక్షేత్రంలోనే ఎండగట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజల తరపున బీఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని, అక్రమంగా అరెస్టు చేసిన పట్నం నరేందర్ రెడ్డి, రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## అల్లరి మూకలతో దాడులా.. తిరుపతి రెడ్డి



**వికారాబాద్:** లగుచర్ల ఘటన దురదృష్టకరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు, కొండగల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ తిరుపతి రెడ్డి అన్నారు. 50 సంవత్సరాలుగా వెనకబడిన కొండగల్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సీఎం పరితపిస్తుంటే బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు అడ్డుపడుతున్నారని తిరుపతి రెడ్డి ఆరోపించారు. నియోజకవర్గం అభివృద్ధి కాకుండా ఆ పార్టీ నేతలంతా శాయశక్తులా పని చేస్తున్నారని మండిపడ్డారు. కొంతమంది చిల్లర, మల్లర మూకలను రప్పించి అల్లర్లు సృష్టించాలని చూస్తున్నారని తిరుపతి రెడ్డి ధ్వజమెత్తారు. కొడంగల్ నియోజకవర్గాన్ని ఇప్పుడు అభివృద్ధి చేసుకోకపోతే జీవితంలో ఎప్పటికీ అభివృద్ధి చేసుకోలేమని తిరుపతి రెడ్డి చెప్పారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అధికారులపై మొన్న జరిగిన దాడిలో ఎంత మంది ఉన్నారో వారందరిపై విచారణ జరిపి కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు. ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం భూములు కోల్పోతున్న రైతులు పరిహారం కావాలంటే సీఎం రేవంత్ రెడ్డి, కలెక్టర్ ప్రతీక్ జైన్ లేదా తమకు చెప్పుకోవాలని కోరారు. అల్లరి మూకలతో అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే నష్టపోయేది కొడంగల్ ప్రజలేనని ఆయన ఉద్ఘాటించారు. ఇప్పుడు వచ్చిన అవకాశం మళ్లీమళ్లీ రాదని తెలిపారు.కేటీఆర్, హరీశ్ రావు, నరేందర్ రెడ్డిలు అమాయక యవతను మద్యానికి బానిసలుగా చేశారని, వారిని రెచ్చగొట్టి గొడవలు సృష్టిస్తున్నారని తిరుపతి రెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల మోసపూరిత మాటలు నమ్మి యువకులు మోసపోవద్దని ఆయన హెచ్చరించారు. గొడవలకు పోయి జీవితాలు నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా రైతులను ఒప్పించి, మెప్పించి, వాళ్ల అంగీకారంతో ఫార్మా కంపెనీ ఏర్పాటు చేస్తామని తిరుపతి రెడ్డి తేల్చి చెప్పారు.

## ఆర్ఓఆర్ చట్టం.. దేశానికే రోల్ మోడల్

**వారికే రూ.5లక్షలు ఇస్తాం..**

తెలంగాణ పేద ప్రజలకు 24 లక్షల ఇళ్లు కట్టిస్తామని మేము చెప్పాం. గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుంది. లబ్ధిదారులు నాలుగు వందల చదరపు అడుగుల ఇల్లు కట్టుకోవాల్సి ఉంటుంది. మొదటి విడతలో స్థలం ఉన్నవారికి నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం డబ్బు ఇస్తుంది. విడతల వారీగా రూ.5 లక్షలు ఇంటి నిర్మాణానికి ఇస్తాం. ఇంటిని మహిళా యజమాని పేరిట ఇవ్వాలనేది కాంగ్రెస్ లక్ష్యం. అసెంబ్లీ సాక్షిగా దేశానికే రోల్ మోడల్‌గా ఉండే కొత్త ఆర్ఓఆర్ చట్టం తీసుకువస్తాం. ధరణిని విదేశీ సంస్థలకు బీఆర్ఎస్ తాకట్టు పెట్టింది. దానిని నెల కిందటే విడిపించాం. త్వరలో ఉద్యోగాల నియామకాలకు ఇచ్చిన మాట ప్రకారం భర్తీ చేస్తాం.

**రుణమాఫీ పక్కా..**

రైతు రుణమాఫీ కింద రూ.2 లక్షల చొప్పున ఇంకా కొంత మంది రైతులకు అందించాల్సి ఉంది. ఇందిరమ్మ రాజ్యంలో తొండి ఆట ఆడం. మిగిలిన అర్హులైన ప్రతి రైతుకూ రుణమాఫీ చేస్తాం. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల్లో ఉన్న మాట వాస్తవం. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుగు సాగుతున్నాం. రాష్ట్రంలో పండిన చివరి ధాన్యం గింజ వరకూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. లగుచర్ల ఇష్యూలో కాస్త ఓపిక పడితే ఒక్కొక్కటిగా అన్ని విషయాలూ బయటకు వస్తాయి. దాడి వెనుక ఉన్న ప్రతి ఒక్కరినీ చట్టప్రకారం శిక్షిస్తాం. ప్రతిపక్షం మాదిరిగా తొందర పడాల్సిన అవసరం లేదు" అని చెప్పారు.

## లగచర్ల నిర్వాసితులకు భారీ గుడ్ న్యూస్.. డిప్యూటీ సీఎం



**హైదరాబాద్,** ఫార్మా కంపెనీల ఏర్పాటులో భాగంగా భూములు కోల్పోతున్న లగచర్ల వాసులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శుభవార్త చెప్పారు. ఈ మేరకు నిర్వాసితులకు భారీ ఎత్తున పరిహారం ఇస్తామని ప్రకటించారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. విపక్షాల వదంతులను ఎట్టి పరిస్థితుల్లో నమ్మొద్దని రైతులకు పిలుపునిచ్చారు. కొడంగల్ ప్రాంతం అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి కంకణం కట్టుకు న్నారని తెలిపారు. పరిశ్రమలు వస్తేనే ఆ ప్రాంత అభివృద్ధి ఊపందుకుంటుందని.. అందుకు భూసేకరణ తప్పనిసరి అన్ని భట్టి అన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ యువతకు పుష్కలంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. భూములు కోల్పోతున్న అన్నదాతల ఆక్రందన ఎలా ఉంటుందో తమకు కూడా తెలుసని పేర్కొన్నారు. నిర్వాసితులందరికీ భారీ ప్యాకేజీతో పాటు పరిశ్రమలో ఉపాధి కల్పిస్తామని తెలిపారు. అదేవిధంగా ఇళ్లను సైతం కోల్పోతున్న వారికి మంచి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కూడా ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి వెల్లడించారు.

## బీఆర్ఎస్ నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే

### కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి 14 రోజుల రిమాండ్..

**హైదరాబాద్,** బీఆర్ఎస్ నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. లగచర్ల ఘటనలో పోలీసులు ఆయనను అరెస్టు చేసి కొడంగల్ కోర్టులో హాజరుపరిచారు. కోర్టు ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఈ నెల 27 వరకు ఆయన జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉండనున్నారు. ప్రస్తుతం పోలీసులు ఆయనను చర్లపల్లి జైలుకు తరలించనున్నారు. లగచర్లలో సోమవారంపై వికారాబాద్ కలెక్టర్‌పై దాడిలో ఆయన మాజీ ఎమ్మెల్యే కుట్ర ఉందన్న ఆరోపణలతో పోలీసులు.. ఉదయం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్క్ వద్ద మార్నింగ్ వాక్ చేస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో సోమవారం కలెక్టర్ సహా పలువురు అధికారులపై దాడి జరిగిన విషయం తెలిసిందే. అయితే, అరెస్టును మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ అప్రజాస్వామిక చర్యలపై బీఆర్ఎస్ పోరాడుతుందని స్పష్టం చేశారు. కొడంగల్‌లో రైతుల తిరుగుబాటుతో రేవంత్‌రెడ్డి ఖంగుతిన్నారని.. ఆ డ్యామేజ్‌ని కంట్రోల్ కోసమే లగచర్ల ఘటనను బీఆర్ఎస్ పార్టీకి ఆపాదించే కుట్రలో భాగంగానే తనను అరెస్ట్ చేశారంటూ ఆయన ఆరోపించారు. ప్రజలు సమస్యల్లో ఉన్నప్పుడు ప్రజల గొంతుకై ప్రశ్నించడం ప్రతిపక్షాల బాధ్యత అన్న ఆయన.. సమస్యలకు పరిష్కారం ఆలోచించకుండా ప్రతిపక్ష నాయకులను వేధించడమే ప్రభుత్వ పనిగా మారిందంటూ ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం బాధ్యత మరిస్తే ప్రతిపక్షం ప్రశ్నిస్తూనే ఉంటుందని.. అందులో తప్పేముందని నిలదీశారు. ఇక ఆయన అరెస్ట్‌పై బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి.

### సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం

# ఎవ్వరినీ వదిలి పెట్టే ప్రసక్తి లేదు

### హెచ్చరించిన హోంమంత్రి అనిత.. అంబటి ఇంట్లో దొరికిన రాజశేఖర్

**అమరావతి:** సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. ఇష్టం వచ్చినట్లుగా పోస్టులు పెట్టి, మహిళన్న ఇంగితం లేకుండా వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డ వారిని ఉపేక్షించబోమని అన్నారు. ఇంతగా దిగజారుడు వ్యవహారం గతంలో ఎప్పుడూ లేదన్నారు. వైకాపా సోషల్ మీడియా కార్యకర్తల తీరును ఉపేక్షించబోమని అన్నారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. వైకాపా నేతలు ఎలాంటి వ్యక్తులకు మద్దతిస్తున్నారో ఆలోచించుకోవాలన్నారు. కొందరి పోస్టులు చూస్తే దారుణంగా ఉన్నాయని అన్నారు. జడ్జిలు, వారి కుటుంబ సభ్యులను కూడా నోటికి వచ్చినట్టు మాట్లాడారు. వాళ్లు పెట్టిన పోస్టులపై కోర్టు కూడా మొట్టికాయలు వేసింది. తిరుపతి జిల్లాలో జరిగిన ఘటనపై తప్పుడు ప్రచారం చేశారు. ఆ తర్వాత పోస్టులు డిలీట్ చేశారు. అయినా వారిని వదిలిపెట్టం.. కేసులు నమోదు చేస్తాం అని హెచ్చరించారు. మహిళలను ఏదైనా అంటే రాయలసీమ వాసులు ఊరుకోరు. సొంత తల్లిని, చెల్లిని తిట్టినవారిని జగన్ ఏంచేయలేక పోయారు. మీ తల్లిని, చెల్లిని తిట్టిన వారిని మేం అరెస్టులు చేస్తున్నాం అని హోం మంత్రి తెలిపారు. ఇదిలావుంటే మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంట్లో వైకాపా సోషల్ మీడియా సైకోను పోలీసులు అరెస్ట్ చేశారు. హోంమంత్రి అనితపై పల్నాడు జిల్లా నకరికల్లుకు చెందిన కార్యకర్త రాజశేఖర్‌రెడ్డి సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టాడు. దీనిపై నూజివీడులో కేసు నమోదు చేసిన పోలీసులు.. రాజశేఖర్ కోసం గత కొన్ని రోజులుగా గాలిస్తున్నారు. నకరికల్లులో అతడి ఇంటికి వెళ్లారు. ఈ క్రమంలో మంగళవారం అంబటి రాంబాబు స్పందిస్తూ రాజశేఖర్ తమ ఇంట్లోనే ఉన్నాడని.. సంబంధిత ఆధారాలు ఉంటే అరెస్ట్ చేసుకోవచ్చన్నారు. దీంతో బుధవారం నూజివీడు పోలీసులు.. గుంటూరులో అంబటి ఇంటికి వెళ్లారు. ఫిర్యాదుకు సంబంధించిన ఆధారాలను చూపించి రాజశేఖర్‌ను అరెస్ట్ చేసి తీసుకెళ్లారు.

# సర్వేలు సరే అక్రమదారుల చిట్టా ఏది..?

## - పేదోని పేరు చెప్పుకుంటూ భూ దోపిడి జరుగుతుందా..!!




**ధర్మారం, నవంబర్.13 (ది క్రైమ్ న్యూస్):** వందల ఎకరాల భూమి ఆక్రమణకు గురైంది నిజమే అయినప్పుడు.. ఇప్పటికీ ఒక్కరిని గుర్తించని వైనం..? అంటే పెదొని పేరు చెప్పుకుంటూ.. భూ దోపిడి జరుగుతుందా.. సర్వేలు సరే అక్రమదారుల చిట్టా ఏది..? అంగట్లో సరుకు అయిందా ప్రభుత్వ భూమి అని అనుకుంటున్నారు పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని పలు గ్రామాలలో భూ సర్వే నిర్వహించాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను కోరారగా మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటించి భూ సర్వే నిర్వహించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు గత నెల నుండి కిలవనపర్తి బొమ్మరెడ్డిపల్లి నర్సింగాపూర్ గ్రామాలలో భూముల సర్వే నిర్వహిస్తున్నప్పటికి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు సర్వే సాగుతోందని ఒకపక్క సర్వే నిర్వహిస్తున్న క్రమంలోనే మరోక పక్క భూ అక్రమాదారులు భూమి అక్రమిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి, గతంలో ఎన్నోసార్లు సర్వేల పేరుతో ప్రజలను మబ్బే పెట్టి అదికారులు చేతులు దులుపుకొని దండిగా జేబులు నింపుకున్నారని ఆరోపణలు లేకపోలేదు, అక్రమదారుల చిట్టా అధికారులు ఎందుకు విప్పటం లేదని గ్రామాలలో జోరుగా గుసగుసలు వినిపిస్తున్నాయి, గతం మాదిరి అదే తరహాలో సర్వే సాగుతుందని అంటున్నారు. ప్రభుత్వం మారిన ప్రజపాలనలో అధికారుల తీరు మారలేదు అని గ్రామాలలో చర్చించుకుంటున్నారు. ఒక్కొక్క గ్రామంలో వందల ఎకరాలు భూమి అన్యాక్రాంతం జరిగిందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ఎన్నోసార్లు ఆరోపించారు. అదికారులు ఇప్పటి వరకు భూ అక్రమాదారులను ఒక్కరిని గుర్తించలేదు ఎందుకని గ్రామాలలో ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏండ్ల తరబడి సర్వేల పేరుతో ఇంకెంతకాలం ప్రజలను మోసం చేస్తారు అని ప్రజలు అనుకుంటున్నారు. **ధర్మారం తహసిల్దార్**



**మహమ్మద్ అరిపొద్దీన్,** మండలంలోని పలు గ్రామాలలో సర్వే నిర్వహిస్తున్నాము, ఇప్పటికి ఖిలవనపర్తి బొమ్మారెడ్డిపల్లి గ్రామాలలో సర్వే పూర్తి అయినది, మిగితా చోట్ల సర్వే కొనసాగుతుంది నర్సింగాపూర్ గ్రామంలో సర్వే పూర్తి కాలేదు, అధికారులు వేరే చోటికి డ్యూటీ పై వెళ్ళటం జరిగింది, అందువలన పూర్తి సర్వే చేయలేదు తిరిగి మళ్ళీ సర్వే నిర్వహిస్తము..

# రైల్వే ట్రాక్ పునరుద్ధరణ పనుల పరిశీలన

## - రాఘవపూర్ -కన్నాల వద్ద పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

## - ఘటనాస్థలికి చేరుకొని పరిస్థితిని ప్రత్యక్షంగా పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలోని రాఘవపూర్ కన్నాల వద్ద జరుగుతున్న రైల్వే ట్రాక్ పునరుద్ధరణ పనులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలం రాఘవపూర్ కన్నాల రైల్వే ట్రాక్ వద్ద పట్టాలు తప్పిన గూడ్స్ రైలు ఘటనాస్థలానికి చేరుకొని అక్కడ జరుగుతున్న పునరుద్ధరణ పనులను పరిశీలించారు. మంగళవారం రాత్రి 8.30 గంటలకు రాఘవపూర్ కన్నాల రైల్వే ట్రాక్ వద్ద గూడ్స్ రైలు పట్టాలు తప్పి ప్రమాదం జరిగిందని, ఈ సమాచారం అందుకున్న కలెక్టర్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని బుధవారం తెల్లారుజామున వరకు ఉండి పోలీసు సిబ్బంది తో కలసి అవసరమైన చర్యలు చేపట్టారు. సింగరేణి సంస్థతో మాట్లాడి ఘటన స్థలానికి వెంటనే భారీ క్రేన్లు తీసుకుని వచ్చి పట్టాలు తప్పిన గూడ్స్ రైలును క్లియర్ చేసే పనులు ప్రారంభించారు. బుధవారం ఉదయం మళ్లీ ఘటన స్థలానికి వెళ్ళిన కలెక్టర్ అక్కడ జరుగుతున్న రైల్వే ట్రాక్ పునరుద్ధరణ పనులను ట్రాక్ పై ట్రాలి పై వెళ్లి పరిశీలించి, త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రైల్వే జీఎంను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి తహసిల్దార్ జ్యోతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి నాయకులపై జరిగిన దాడికి ప్రతిఘటన తప్పదు

## - ట్రిపుల్ ఐటి విద్యార్థినికి కుటుంబానికి న్యాయం చేయాలి

## - ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసిన ఏబివిపి..



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** బాసర ట్రిపుల్ ఐటిలో ఆత్మహత్యకు పాల్పడ్డ విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జిల్లా కన్వీనర్ రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ కాంగ్రెస్ సర్కారుకు తీరుకు నిరసనగా జిల్లాకేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడూతూ, క్యాంపసులో పీయూసీ సెకండియర్ చదువుతున్న స్వాతిప్రియ హాస్టల్ గదిలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని, పరామర్శకు వెళ్ళిన ఏబివిపి నాయకులపై అక్కడున్న యూనివర్సిటీ అధికారులు ప్రయివేటు సెక్యూరిటీ సిబ్బందినిపెట్టి విచక్షణరహితంగా దాడి చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో సైతం చనిపోయిన విద్యార్థిని పరామర్శించడానికి వచ్చిన ఏబీవీపీ విద్యార్థి నాయకులపై దాడి చేయడం జరిగిందని గుర్తు చేశారు. వారానికి ఒక విద్యార్థి మృత్యువాత పడుతున్నా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పట్టించుకోకపోవడాన్ని తప్పుబట్టారు. యూనివర్సిటీలో జరుగుతున్న ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని, విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని రాజశేఖర్ డిమాండ్ చేశారు. విద్యార్థి నాయకులపై దాడి చేసిన సెక్యూరిటీ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో తర్వాత జరిగే పరిణామాలకు ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ ఆందోళనలో విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్, జోనల్ ఇంచార్జ్ దినేష్, నాయకులు అరవింద్, గణేష్, వినయ్, విక్రాంత్, సాయి, అరవింద, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసిన ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం



**మానకొండూర్, ( ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం దేవంపల్లి గురుకుల పాఠశాలలో జరుగుతున్న పదవ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ లో అన్ని రకాల క్రీడల్లో సెమి ఫైనల్స్ పూర్తికావచ్చిన నేపథ్యంలో ఇండివిడ్యుయల్ ఆటలు, అథ్లెటిక్స్ లో ఫైనల్స్ ముగిశాయి.మూడో రోజు నిర్వహించిన అండర్ 14, 17, 19 క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు మానకొండూర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం ప్రథమ, ద్వితీయ, తృతీయ పథకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ.కొంరయ్య, అల్గునూర్ సుపరింటెండెట్ జి.శ్రీనివాస్, అధ్యాపకులు సుదాకర్ రెడ్డి, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ లు సిహెచ్ లచ్చయ్య, శ్రీకాళహస్తి,ఆటల ఇంచార్జ్ కే.వాసు, ఇనాక్ బాల సుందర, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజు,స్థానిక పిఈటిలు ప్రవీణ్, శేఖర్, శివ ప్రసాద్ , విక్రమ్, పిడిలు రమేష్, జగదీష్, పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు మెస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘన సన్మానం...



**జమ్మికుంట నవంబర్ 13 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి ను కాంగ్రెస్ నాయకులు దేశిని కోటీ తన నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్‌లతో పాటు డైరెక్టర్లుగా నియమింపబడిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేడు పెద్దపల్లి దిశ సమావేశం నిర్వహణ

## - జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆర్.రవీందర్

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** గురువారం నవంబర్ 14న మధ్యాహ్నం రెండు గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోనికి సమావేశ మందిరంలో పెద్దపల్లి జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం నిర్వహిస్తున్నామని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆర్.రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చైర్మన్‌గా జిల్లా అభివృద్ధి సమన్వయ మానిటరింగ్ కమిటీ సమావేశం నవంబర్ 14న జరుగుతుందని, ఇందులో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, శాసనమండలి సభ్యులు పాల్గొంటారని , ఇట్టి సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేయుచున్న పథకాలపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, దానికి సంబంధించిన సమాచారంతో సంబంధిత అధికారులు విధిగా ఈ సమావేశానికి హాజరుకావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ప్రకటనలో పేర్కొన్నారు.

# 20వ డివిజన్‌లో ప్రారంభమయిన మంచినీటి సంపు నిర్మాణ పనులు

## - పనులను పర్యావేక్షించిన స్థానిక కార్పోరేటర్



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** రామగుండం 20వ డివిజన్‌లో ఎట్టకేలకు ప్రారంభమయిన మంచినీటి సంపు నిర్మాణ (మట్టి తవ్వకం) పనులు. పనులను పర్యావేక్షించిన స్థానిక కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్. ఈ సందర్భంగా కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతు రైల్వేస్టేషన్ ఏరియా లోని భరత్ నగర్, తబితా ఆశ్రమం ప్రాంతం, ఎస్ టి కాలని లోని ప్రజలకు తీవ్రమైన తాగునీటి సమస్య దశాబ్దాలుగా ఉంది. ఎట్టకేలకు నేడు సంపు నిర్మాణం (మట్టి తవ్వకం) పనులు ప్రారంభం అవడం ఆనందంగా ఉందని, ఈ సంపు నిర్మాణం ద్వార దాదాపు మంచినీటి సమస్య పరిష్కారం అవుతుందని, ఈ నిర్మాణం కు సహకరిస్తున్న స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ , మేయర్ బి.అనిల్ కుమార్ కు, ఇంఛార్జ్ కమీషనర్ అరుణశ్రీ కి, మున్సిపల్ ఇంజనీర్లకు ధన్యవాదాలని, వీలైనంత త్వరగా నిర్మాణం పూర్తి చేయాలని, నాణ్యతను పాటించాలని గుత్తెదారుని కోరడమైనదని" అన్నారు.

# ప్రభుత్వం విప్‌ను కలిసిన మెట్పల్లి నూతన డిఎస్పీ రాములు



**ధర్మపురి నవంబర్ 13, (ది క్రైమ్ న్యూస్):** మెట్పల్లి డిఎస్పీ గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన రాములు, మరియు జగిత్యాల జిల్లా డిఎంహెచ్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ప్రమోద్ కుమార్ లు బుధవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ని ధర్మపురిలోని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి



**ధర్మపురి నవంబర్ 13, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీ.శే జువ్వాడి సూర్యారావు గారి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై సూర్యారావు చిత్ర పటానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లు పూల మాలవేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సంగన బట్ల దినేష్, ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, పట్టణాధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేష్, సీనియర్ నాయకులు చిల్ముల లక్ష్మణ్, సింహారాజు ప్రసాద్, జక్కు రవీందర్, రమేష్, పవన్, అశెట్టి శ్రీనివాస్, సుముఖ్, మొగిలి, సాగర్, షౌకత్, పోచన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిజాం నిరంకుశత్వానికి వ్యతీరేకంగా పోరాడిన కలం యోధుడు కాళోజీ: ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**మానకొండూర్, (ది క్రైం న్యూస్ ):** బుధవారం కాళోజీ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆ మహనీయునికి నివాళులర్పిస్తూ నిజాం అరాచక, నిరంకుశత్వానికి వ్యతీరేకంగా పోరాడిన గొప్ప కలం యోధుడు కాళోజీ నారాయణరావు అని, బతికినంత కాలం ప్రజల గొంతుకగా తన కలంతో నిజాం ఆకృత్యాలపై పోరాడి తెలంగాణ ఉద్యమంలో కాళోజీ పోషించిన పాత్ర మరువలేదని, తన రచనా సాహిత్యంతో సమాజాన్ని జాగృతపర్చిన నిత్య చైతన్యశీలి కాళోజీ అని, ప్రజల హక్కులపై పాలకులను నిగ్గదీసిన కాళోజీ పోరాట స్పూర్తి ఈతరం యువతకు ఎంతో ఆదర్శమని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

సంపాదకీయం

### గురివింద సామెత చందంగా

# కెటిఆర్ వ్యవహారం!

తప్పులెన్నువారు తమ తప్పులెరుగరయా ..అని వేమన ఏనాడో చెప్పాడు. ఇది అచ్చంగా బిఆర్ఎస్ నేతలకు వర్తిస్తుంది. మరీ ముఖ్యంగా కెటిఆర్, హరీష్ రావులకు అచ్చుగుద్దినట్లుగా ఉంటుంది. మొగుణ్ణి కొట్టి మొగుసాలకు ఎక్కిందన్నది సామెత. చేసిన తప్పులన్నీ చేసి..ఇప్పుడు కాంగ్రెస్ మీదపడి ఏడుస్తున్నారు. పదేళ్ల పాపాల గురించి మాట్లాడరు. తమ పాలనలో అవినీతి వ్యవహారాల గురించి సమాధానం చెప్పరు. తమ పాలనలో మల్లన్నసాగర్ రైతులు తిరగబడితే ఎందుకు కేసులు పెట్టారో చెప్పరు. ఖమ్మం జిల్లాలో రైతులపై ఎందుకు కాల్పులు జరిపారో..ఎందుకు బేడీలు వేశారో చెప్పరు. కాళేశ్వరం అవినీతిపైనా మాట్లాడారు. వికారబాద్ జిల్లాలో రైతులను రెచ్చగొట్టిన ఘటనకు సమాధానం చెప్పాలి. నిజానికి ఫార్మా కంపెనీల సృష్ట ప్రదాత కెటిఆర్. దానిని ఎవరూ కాదనలేరు. రైతుల భూములను అడ్డంగా లాక్కుని వ్యాపారం చేయడం ఎవరు చేసినా నిలదీయాల్సిందే. కానీ బిఆర్ఎస్ కాదు. అది ప్రజలకు వదిలేయాలి. అవినీతి నేతలు నీతులు వల్లించడం సరికాదు. ఎందుకంటే బిఆర్ఎస్ గురించి చెప్పుకుంటూ పోతే కోకొల్లలుగా అవినీతి కథలు ఉన్నాయి. కానీ ఎదురుదాడి చేయడం, గగ్గోలు పెట్టడం ద్వారా పదినెలల ప్రభుత్వంలో అవినీతి జరిగిందని అంటున్నారు. నిజంగానే అవినీతి జరిగితే బయటకు లాగుదాం. కానీ పదేళ్ల అవినీతి గురించి చర్చించకుండా..కేవలం పది నెల్లలోనే అవినీతి జరిగిందని చెప్పడం గురివింద సామెతను గుర్తు చేస్తోంది. ముందుగా పదేళ్ల అవినీతిపై ఊరూవాడా చర్చిద్దాం. ఎవరెవరి భూములు పోయాయో, ధరణితో ఎంతమందిని మోసం చేశారో చర్చిద్దాం. అవినీతిపై చర్చలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నేతలు ఎవరున్నా వదిలిపెట్టకుండా ర్చబండ ఏర్పాటు చేస్తే మంచిది. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడం, ఆ తర్వాత పార్టీలోని కొందరు కీలక నేతలు కారు దిగి కాంగ్రెస్‌లో చేరడం వంటి పరిణామాలతో సహజంగానే పార్టీలో కొంత నీరసం ఆవహించింది. ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు గెల్చుకోక పోవడం కూడా గులాబీ పార్టీకి రాజకీయంగా భారీ దెబ్బ పడింది. ఆ తర్వాత కొద్ది పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, మాజీ మంత్రులు పార్టీ మారడంతో కారు పార్టీలో నిస్తేజం నిండింది. మరోవైపు ఎమ్మెల్సీ కవిత అరెస్టు కావడం, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ రాజకీయ మౌనం పార్టీ శ్రేణులను అయోమయానికి గురిచేస్తున్నాయి. ప్రతిపక్ష నేతగా చురుకుగా ఉండాల్సిన కెసిఆర్ ఇంటికే పరిమితం కావడం దారుణం కాక మరోటి కాదు. అధికారం లేకుంటే అసెంబ్లీలో అడుగు పెట్టమన్న రీతిలో కెసిఆర్, జగన్ తీరు ఉంది. ఈ క్రమంలో తమపై అవినీతి కేసుల దాడి పెరగడంతో ఆత్మరక్షణ కోసం బిఆర్ఎస్ విన్యాసాలు చేస్తోంది. ఎదురుదాడిని ఎంచుకుంది. ఇవన్నీ ప్రజలు నమ్ముతారని అనుకుంటే అవివేకం తప్ప మరోటి కాదు. ఇవన్నీ ఎక్కడ మెడకు చుట్టుకుంటాయో అన్న భయంతోనే కెటిఆర్ గత కొద్ది రోజులుగా దూకుడుగా వ్యవహరి స్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావులు ఇద్దరూ అధికార కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలు చేస్తున్నారు. అంశాలవారీగా కాంగ్రెస్ ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేల చేరిక విషయంలో న్యాయస్థానంలో సవాల్ విసిరారు. గతంలో ఎమ్మెల్యేలను మరి గొర్రెల్లాగానే కొనుగోలు చేశారా అన్నది చెప్పాలి. నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో వరదలు, రైతుల రుణ మాఫీ, హైడ్రా కూల్చివేతలు, మూసీ ప్రక్షాళన,ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వర్సెస్ ఎమ్మెల్యే అరికలపూడి గాంధీ సవాళ్ల వంటి అంశాలపై గగ్గోలు చేస్తున్నారు. ఇంత ప్రజాస్వామ్యయుతంగా మాట్లాడుతున్నారంటే అది రేవంత్ రెడ్డి సర్కార్ కల్పించిన స్వేచ్ఛ అని చెప్పక తప్పదు. గతంలో జర్నలిస్టులను మాట్లాడనీయలేదు. సోషల్ మీడియా వారిపైనా కేసులు పెట్టారు. వేధింపులు చేశారు. సిఎంను కలవకుండా చేశారు. మంత్రుల దగ్గరకు రాకుండా కట్టడి చేశారు.

ఇన్ని మాట్లాడుతున్న కెటిఆర్ తన హయాంలో జరిగిన అవినతి కేసుల గురించి ముందుగా సమాధానం చెప్పాలి. ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో విదేశీ కంపెనీకి అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ రూ.55 కోట్లు నిబంధనలకు విరుద్దంగా ఇచ్చారని, ఈ కేసులో ఏసీబీ విచారణ చేస్తోంది. ఈ క్రమంలో కెటిఆర్‌ను ఎసిబి అరెస్టు చేస్తోందని కాంగ్రెస్ మంత్రులు గత కొద్ది రోజులుగా చెబుతున్నారు. అరెస్టుపై గవర్నర్ అనుమతి తీసుకున్నారని త్వరలోనే కేటీఆర్ అరెస్టు అవడం ఖాయమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బహిరంగ ప్రకటనలు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మంత్రి కేటీఆర్ ఢిల్లీ యాత్ర అందరినీ ఆకర్షించింది. అరెస్టు నుండి తప్పించుకోవడానికి మోదీ ప్రభుత్వ సాయం కోసమే ఢిల్లీ వెళ్లారని, ఇందుకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటన చేశారు.

గతంలో ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవితకు బెయిల్ ఎలా వచ్చిందో కూడా తమ వద్ద ఆధారాలున్నాయని చెప్పడం గమనార్హం. ఇలా తెలంగాణలో రాజకీయ వాతావరణం వేడెక్కిన సమయంలో కేటీఆర్ ఢిల్లీలో కాలుపెట్టడం మరింత సంచలనానికి దారి తీసింది. బిజెపితో బిఆర్ఎస్‌కు లోపాయకారి ఒప్పందం ఉందని అందరికీ తెలిసిదే. బీజేపీ నేతలతో మంతనాలు జరిపేందుకేనా అన్న ఊహాగానాలు చెలరేగాయి. ఈ క్రమంలో తెలంగాణలో తనపై వస్తున్న ఆరోపణల దృష్ట్యా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే విధంగా మంత్రి కేటీఆర్ అమృత్ టెండర్ల వ్యవహారన్ని తెరపైకి తెచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి అమృత్ పథకంలో స్కాంకు తెరలేపారని ఆరోపించారు. అమృత్ పథకంలో పనులకు గాను 8888 కోట్ల టెండర్లను పిలిచిన రేవంత్ రెడ్డి తన బావమరిది సృజన్ రెడ్డి కంపెనీ కట్టబెట్టారని కేంద్ర పురపాలక శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఆయనకు అందజేశారు. పార్లమెంట్ సమావేశాల్లోగా రేవంత్ సర్కార్ పై చర్యలు తీసుకోవాలని ఢిల్లీ వేదికగా కేటీఆర్ డిమాండ్ చేశారు. అంతే కాకుండా రెవెన్యూ మంత్రి పొంగులేటికి సంబంధించిన స్కాంలను బయటపెడతానని హెచ్చరించారు. తప్పులేదు. రేవంత్, పొంగులేటిలు తప్పు చేసివుంటే కోర్టుకీడ్చాల్సిందే. అందుకే అందిరి అవినీతిపైనా చర్చ జరగాలి. విచారణ జరగాలి. కేసులు వేయాలి. అందుకు ప్రత్యేక కోర్టుల ఏర్పాటు మాత్రమే పరిష్కారం చేయగలవు.

# మధుర జ్ఞాపకాల చిహ్నం 'బాల్యం'

**నా బాల్యం నాకు తిరిగిచ్చేస్తానంటే నా సర్వ సంపదలు ధారాదత్తం చేస్తానంటాడో మహానుభావుడు... .చెరిగిపోని గుర్తులు, మధురమైన జ్ఞాపకాల సమ్మేళనమే బాల్యం.. అలాంటి బాల్యం విలువను గుర్తించిన వాళ్లు సైతం నవీన కాలంలో తమ పిల్లల్ని ఆనందానికి దూరం చేస్తున్నారు. గనుల్లో, పనుల్లో, కారానాల్లో వివిధ రకాల పనులలో బాల్యం మునిగిపోతోంది. పట్టణాల్లో, నగరాల్లో, కాన్వెంట్ స్కూల్లో చదివే బాలల పరిస్థితి మరీ దారుణంగా ఉంటోంది. కార్పోరేట్ చదువులు చదువుతున్నా భారం మాత్రం తప్పడం లేదు. ప్రీ స్కూల్ పేరుతో మూడేళ్ల వయస్సు నుంచే పిల్లల్ని కాన్వెంట్‌లో చేరుస్తున్నారు. నర్సరీ నుంచి కంప్యూటర్ శిక్షణ మొదలు పెడుతూ చిన్ని మెదడు పై భారం వేస్తున్నారు. ఉదయం లేచింది మొదలు సాయంత్రం ఎక్స్‌ట్రా క్లాసులు, ట్యూషన్‌లంటూ సుమారు 12 గంటల పాటు స్కూళ్లలోనే కాలం వెళ్లదీస్తున్నారు. కాలక్షేపం అంటే తెలియని కాస్మోపాలిటన్ కల్చర్ కి అలవాటు చేస్తూ బాల్యంలోని తీపి స్మృతులను పిల్లలకు దూరం చేస్తూ.. తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నారు. నవంబర్ 14న జవహర్‌లాల్ చాచా నెహ్రూ బర్త్‌డేనే 'చిల్డ్రన్స్ డే' సందర్భంగా ఈ కథనం...**

– జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం)



- నేటి సమాజంలో బాల్యానికి చేదు అనుభవాలే
- పిల్లల గురించి తల్లిదండ్రులు ఆలోచించాలే
- బాలల హక్కులను పరిరక్షించాలే
- నెహ్రూ జన్మదినమే బాలల దినోత్సవం
- నేడు చిల్డ్రన్స్ డే

**జవహర్‌లాల్ జన్మదినమే..**

ఎదపై ఎర్రగులాబీ..,, తలపై రూమీ టోపీతో ఎప్పుడూ నవ్వుతూ కనిపించే బాల బంధు చాచా జవహర్?లాల్ నెహ్రూ అంటే తెలియని వారు ఉండరు. అలాంటి చాచాకు పిల్లలు.. పిల్లల నవ్వులన్నా చాలా ఇష్టం. ప్రతిరోజు ఆయన పిల్లలతో గడిపేవారు. స్వతంత్ర భారత దేశానికి ప్రథమ ప్రధానమంత్రిగా ఆధునిక భావాలు కలిగిన నవభారత నిర్మాత. ఆయన మరణానంతరం పిల్లలకు నెహ్రూ అనుబంధానికి గుర్తుగా ఆయన జన్మించిన నవంబర్ 14 రోజున 'చిల్డ్రన్స్ డే' గా ప్రకటించారు. బాలల్లారా ఈరోజు మీదే. ఆడి పాడి గెంతేయ్యండి అంటూ దేశ మొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ పుట్టిన రోజునే జాతీయ బాలల దినోత్సవంగా నిర్వహిస్తారు. ఆయనకు పిల్లలంటే ఎంతో ఇష్టం. అందుకే ఆయనను పిల్లలు చాచాజీ అని పిలుస్తారు.

**నెహ్రూ బాల్యం.. విద్యాభ్యాసం..**

నెహ్రూ అసలు పేరు పండిత్ జవహర్ లాల్ నెహ్రు ( చాచా) మోతిలాల్ నెహ్రూ, స్వరూపరాణి దంపతులకు 14 నవంబర్ 1889 అలహాబాదులో జన్మించాడు. సంపన్న కుటుంబం కావడంతో బాల్యంలో చదువు ఇంట్లోనే కొనసాగింది. నెహ్రుకు బ్రూక్స్? అనే ఐరిష్? యువకుడు ట్యూటర్గా పనిచేశాడు. ఇంట్లో ఇంగ్లీషులో మాట్లాడాలని కచ్చితంగా యూరోపియన్ పద్ధతులను పాటించాలని ఆదేశించారు. 1905లో పై చదువుల కోసం ఇంగ్లాండ్ లోని హారో విశ్వవిద్యాలయానికి వెళ్లారు. పుస్తకాలపై మక్కువతో లైబ్రరీలో గంటల తరబడి చదివేవారు. చదువుకునే రోజుల్లో ప్రముఖ వ్యక్తి గారిబాల్డి జీవితం పట్ల ఆకర్షితుడయ్యాడు. ఆయన ముందుకు సాగేందుకు గారిబాల్డి రచించిన పుస్తకం బీజం వేసింది. అనంతరం కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో మూడేళ్లు, ఆ తర్వాత రెండేళ్లు బారిస్టర్ (లా) చదివి 1912లో భారత్?కు వచ్చారు. అనంతరం 1917లో వివాహం చేసుకున్నారు. ఈ పరంపరలో









స్వాతంత్రోద్యమం, గాంధీజీ ఉద్యమంపై ఆకర్షితుడై ఆయనకు అనుచర ుడిగా స్వాతంత్ర్యం సిద్ధించే వరకు పనిచేశారు.

**తొలి భారత ప్రధానిగా..**

చాచా నెహ్రూ భారత తొలి ప్రధానిగా, అందరి కంటే అధిక కాలం పనిచేసిన ఘనత ఆయనకే దక్కింది. 1947 నుంచి 1964 వరకు పదవిలో కొనసాగారు. 1952 భారతదేశ తొలి సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించి ప్రధాని అయ్యారు. బ్రిటీష్ సామ్రాజ్యం నుంచి సంపూర్ణ స్వతంత్ర సమపాలనకు అనుకూలుడైన నెహ్రు మహాత్ముని సలహాలతో ప్రజా ఆకర్షణ కలిగిన నాయకుడిగా ఎదిగి భారత స్వతంత్ర సంగ్రామంలో ముఖ్య పాత్ర పోషించాడు. ఆయన సుధీర్ఘ పదవీకాలం భారత దేశ సంప్రదాయాలు, విధానాలు రూపొందించటంలో సాధనంగా ఉండేవి.

**బాలలకూ.. హక్కులున్నాయ్?..**

నేటి బాలలే రేపటి పౌరులని బాల రక్షణకు ప్రభుత్వం కొన్ని హక్కులను కల్పించింది. ప్రపంచ వ్యాప్తంగా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు వివిధ చట్టాలను రూపొందించారు. 19వ శతాబ్దంలో బాలకార్మిక పరిస్థితిపై ప్రభుత్వాలు కట్టుదిట్టమైన చర్యలు మొదలు పెట్టాయి. 1872లో ఇతర దేశాల్లో నిర్బంధ విద్య మొదలైంది. అయితే రాజ్యాంగంలో బాలలకోసం హక్కులను పొందుపరిచారు. ఐక్యరాజ్యసమితి రూపొందించిన బాలల హక్కులతో పాటు రాజ్యాంగంలో మనుషులను అమ్మడం, కొనడం, భిక్షాటన, నిర్బంధ చాకిరీ నిషేధం. లేత వయసులో పిల్లలను దుర్మార్గానికి గురి కాకుండా చూడాలి. ఆర్థిక అవసరంతో వయస్సుకు, శక్తికి మించిన పనుల్లో నిమగ్నం కాకుండా చూడాలి. 14 ఏళ్ల లోపు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య అమలయ్యేలా చూడాలి. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారు వారి విద్య ఆర్థిక ప్రయోజనాలను అభివృద్ధి చేయాలి.

**బాలల హక్కులు...చట్టాల్లో కొన్ని మచ్చుకు...**

1882లో దేశంలో నిర్బంధ విద్యా చట్టం ప్రారంభించాలని సూచన రాగా 1945లో మొదలైంది.

1933లో నిర్బంధ చాకిరీని రద్దు చేశారు. 1938లో బాలల ఉద్యోగ చట్టం వచ్చింది.

1987లో కుటీర పరిశ్రమల్లో కుటుంబం నిర్వహించే వృత్తుల్లో బాలబాలికలను పని చేసే వీలు కల్పించింది.

1951 తేయాకు చట్టం వచ్చింది. వయస్సు 12 సంవత్సరాలుగా నిర్ధారించారు.

1954 చట్టం ప్రకారం17 ఏళ్ల లోపు బాలలను రాత్రి పనికి నిషేధించారు.

1966లో బీడీ చుట్టల చట్టం ప్రకారం 14 సంవత్సరాలలోపు పిల్లలను పనుల్లో వినియోగించరాదని నిషేధం విధించింది. బాల కార్మిక నిషేధ చట్టాన్ని ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది.

ప్రపంచ వ్యాప్తంగా బాలల దినోత్సవాన్ని 1953 అక్టోబర్ లో నిర్వహించారు.

ఇంటర్నేషనల్ చిల్డ్రన్స్ డేను తొలిసారి 1925 జూన్ 1న నిర్వహించారు.

యూనివర్సల్ చిల్డ్రన్స్ డే నవంబర్ 20న నిర్వహిస్తారు.

**పిల్లల గురించి కాస్త ఆలోచన చేయాలే..**

పసి పిల్లల ముఖాల్లో కల్మషం లేని చిరునవ్వు చూసి ఎన్నాళ్లయిందోనని తల్లి దండ్రులు ఓ సారి ఆలోచన చేయాలి...పదేళ్ల వయస్సుకే పిల్లలు సాఫ్ట్?వేర్ ఇంజనీర్ అయిపోతే బాగుండనే సొంత ఆలోచనల్ని పేరెంట్స్ బలవంతంగా రుద్దే ముందు వారు ప్రదర్శించే సృజనాత్మకతను పరిశీలించాలి. ప్రతి రోజు కనీసం గంట సమయం పిల్లలతో గడిపే అవకాశం గురించి పునరాలోచన చేసి వారికి కొంత సమయం కేటాయించాలి. తల్లిదండ్రుల సన్నిహిత్యం, ఆప్యాయత, అనురాగాల మధ్య ఎదిగే పిల్లల్లో వికాసం ఎక్కువ అనే విషయాన్ని గుర్తించాల్సినబాధ్యత ప్రతి తల్లిదండ్రుల్లో ఉండాలి. మన ఆశలు, ఆశయాలను వారిపై రుద్ది మరింత భారం వేయవద్దు.

### భారత క్రికెట్ జట్టు

# తొలి కెప్టెన్ సికె

### సి కె నాయుడు వర్ధంతి



ఆయన భారత జట్టు క్రికెట్ కు ఆడిన వారిలో "విజ్డెన్" పత్రిక "క్రికెటర్ ఆఫ్ ది యియర్"గా ఎంపికైన మొదటి వ్యక్తి. ఫస్ట్ క్లాసు క్రికెట్లో యాభై ఏళ్ళ వయసు దాటాక కూడా డబుల్ సెంచరీ చేసిన అతి కొద్ది మంది ఆటగాళ్ళలో ఒకరు. క్రికెట్ చరిత్రలో 48 సంవత్సరాల సుదీర్ఘమైన కెరీర్ ఉన్న వారు మరొకరు లేరు. 1916లో మొదటి ఫస్ట్ క్లాస్ మ్యాచ్ ప్రారంభించి, అరవై రెండేళ్ళ వయసులో ఆఖరు మ్యాచ్ ఆడిన అరుదైన క్రికెటర్ ఆయన. ఆయనే భారత టెస్ట్ క్రికెట్ జట్టు తొలి కెప్టెన్ సి. కె.నాయుడు.

సి. కె. నాయుడుగా పేరు గాంచిన కొట్టారి కనకయ్య నాయుడు 1933లో విస్‌డెన్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అందుకున్నాడు. పద్మ భూషణ పురస్కారం అందుకొన్న తొలి క్రికెట్ ఆటగాడు, 1955లో భారత ప్రభుత్వం నుండి పద్మభూషణ్ అందుకున్నాడు. భారత క్రికెట్ చరిత్రలో రెండు దశాబ్దాలు (1916–1936) నాయుడు యుగంగా ప్రసిద్ధి గాంచాయి.

నాయుడు 1895, అక్టోబర్ 31న నాగపూర్లో ఒక తెలుగు కుటుంబములో పుట్టి పెరిగిన ఆయన పాఠశాల రోజులనుండే క్రికెట్ ఆటలో ఎంతో ప్రతిభ కనపరిచాడు. ఆయన ప్రథమ శ్రేణి క్రికెట్ ఆటలో ప్రవేశము 1916లో హిందూ జట్టులో, యూరోపియన్ జట్టుకు వ్యతిరేకముగా జరిగింది. ఆయన ఆ ఆటలో తమ జట్టు 79 పరుగులకు 7 వికెట్లు పడిన పరిస్థితిలో 9వ ఆటగాడిగా బ్యాటింగుకు దిగాడు. మొదటి మూడు బంతులు అడ్డుకొని, నాలుగో బంతిని సిక్సర్ కొట్టాడు. ఇలా మొదలైన ఈయన ప్రాబల్యం తన క్రీడాజీ వితపు చివరినాళ్ల వరకు చెక్కు చెదరలేదు.

సి.కె.నాయుడు పూర్వీకులు కృష్ణాజిల్లా మచిలీపట్నానికి చెందిన నాయుడు వర్గంవారు. రెండు తరాలకి ముందే వాళ్ళ కుటుంబం హైదరాబాదుకి తరలిపోయింది. నారాయణస్వామి నాయుడు తాత నిజాం నవాబు వద్ద దుబాసీగా పనిచేసారు. తరువాత వారి మకాం ఔరంగాబాద్ కు మారింది. చివరికి సి.కె.నాయుడి తండ్రి సూర్యప్రకాశరావు నాయుడు హెూల్కర్ సంస్థానంలో న్యాయ మూర్తిగా ఉంటూ, నాగపూరులో స్థిరపడ్డారు. సి.కె.నాయుడు అక్కడే పుట్టి పెరిగాడు. సి.కె.ప్రతిభను గౌరవిస్తూ, హెూల్కర్ సంస్థానా ధీశుడు 1923లో ఆయనకి తన సైన్యంలో అత్యున్నత పదవినిచ్చి, ఇండోర్ రావలసిందిగా ఆహ్వానించాడు. తన ఆఖరు రోజుల వరకూ సి.కె. అక్కడే స్థిరనివాసం ఏర్పర్చుకున్నాడు. సి.కె. ఇంట్లో తెలుగు వాతావరణమే ఉండేదని ఆయన పిల్లలు ఆయన గురించి రాసిన పుస్తకాలలో రాసారు. తెలుగు సంప్రదాయాలను పాటిస్తూ, తెలుగు పత్రికలు చదవడం, తెలుగు వస్త్రధారణలో ఉండటం నాయుడి కుటుంబంలో కొనసాగాయి.

నలభై ఎనిమిదేళ్ళ సుదీర్ఘ ఫస్ట్ క్లాసు కెరీర్ లో సి.కె. మొత్తం 344 మ్యాచ్ లు ఆడి 11825 పరుగులు చేశాడు, 411 వికెట్లు తీసుకున్నాడు. సి.కె. కెరీర్ లో ఆడిన మ్యాచ్ లలో సగానికి పైగా ఆయనకి నలభై ఏళ్ళు దాటాక ఆడినవే. ఏడు అంతర్జాతీయ టెస్ట్ మ్యాచ్ లు ఆడిన సి.కె. 350 పరుగులు చేశాడు, తొమ్మిది వికెట్లు తీసుకున్నాడు. ఆరు దశాబ్దాలపాటు ఫస్ట్ క్లాస్ క్రికెట్ ఆడిన కొద్దిమంది క్రీడాకారులలో సి. కె. నాయుడు ఒకరు. 1956–57 రంజీ ట్రోఫీలో తన 62 వ యేట ఆయన చివరిసారి ఆడాడు. ఆ మాచ్‌లో 52 పరుగులు చేశాడు. రిటైర్ అయ్యాక కొన్నాళ్ళు జట్టు సెలెక్టర్ గా, రేడియో వ్యాఖ్యాతగా ఆటతో తన అనుబంధం కొనసాగించాడు. ఆయన 1967, నవంబర్ 14న ఇండోర్‌లో మరణించాడు.

-రామ కిష్టయ్య సంగన భట్ల...

9440595494

### దేశాలు సహకరించుకుంటేనే

# అక్రమ రవాణాకు అడ్డుకట్ట



**ఆందోళనకరంగా వన్యప్రాణుల అక్రమ రవాణా**

**మెతకవైఖరితో స్మగ్లర్లలో మార్పు తీసుకురాలేం**

**వాయుమార్గాల్లోనే వన్యప్రాణుల అక్రమ రవాణా అధికం**

హైదరాబాద్ కేంద్రంగా అంతర్జాతీయ స్థాయిలో వన్యప్రాణుల వ్యాపారం చేస్తున్న ముఠా గుట్టును ఇటీవల రాష్ట్ర పోలీసులు రట్టు చేశారు. నల్లమల నుంచి అలుగును తీసుకువచ్చి తరలిస్తుండగా అచ్చంపేట మండలం హాజీపూర్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. ఇలా వన్యప్రాణులను అక్రమ రవాణా చేస్తున్న ఘటనలు రాష్ట్రంలో, దేశంలో ప్రతి రోజు ఏదో ఒక చోట వెలుగుచూస్తూనే ఉన్నాయి. వీటిని పూర్తిస్థాయిలో అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. వన్యప్రాణులను యథేచ్ఛగా అక్రమ రవాణా చేస్తుండడంతో అనేక పక్షిజాతులు, వన్యప్రాణులు అంతరించిపోతున్న జాబితాలో చేరిపోతున్నాయి. ఫలితంగా జీవవైవిధ్యం ప్రమాదంలో పడుతున్నది. ఇది మానవాళికీ ముప్పులా పరిణమించే ప్రమాదమున్నది.

అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఉండడంతో..

వన్యప్రాణులకు అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఉండడంతో అక్రమార్కులు ముఠాలుగా ఏర్పడి.. వివిధ మార్గాల్లో వాటిని సరిహద్దులు దాటిస్తున్నారు. ఒక్కో అలుగుకు రూ. 80 లక్షల నుంచి రూ. కోటి వరకు విదేశాల్లో ధర పలుకుతున్నట్లు ప్రచారం జరుగుతున్నది. అలుగును చైనా, ఇతర దేశాల్లో ఔషధ ప్రయోజనాల కోసం, ఆభరణాలు, బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు, వాలెట్ల తయారీకి ఉపయోగిస్తారని తెలుస్తున్నది. ప్రధానంగా వివిధ వన్యప్రాణులను ఆఫ్రికా నుంచి ఆగ్నేయాసియాకు, ఆ పై భారత్, చైనాలకు రవాణా చేయడానికి ముఠాలు ఎయిర్ కార్గో మార్గాన్ని ఎంచుకుంటున్నారు. ఆఫ్రికా నుంచి ఆగ్నేయాసియా వయా బంగ్లాదేశ్ మీదుగా వాయు మార్గం, థాయ్ లాండ్, మయన్మార్ భూ సరిహద్దుల ద్వారా మలేషియా, ఇండోనేషియా నుంచి చైనాలకు పాములు, తాబేళ్లు, ఇగువానా వంటి సరీసృపాలను అక్రమంగా తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ముఖ్యంగా హులాక్ గిబ్బన్, అరుదైన తాబేళ్లు, బల్లులు, బీవర్లు, మూర్ మక్వాక్స్, డ్వార్ఫ్ ముంగిసలు, పిగ్మీ మార్మోసెట్ లు, డస్కీ లీఫ్ మంకీస్, బాల్ కొండచిలువలతో సహా 50 పైగా జాతులను వాయు, భూ మార్గాల ద్వారా మలేషియా నుంచి థాయ్ లాండ్, అక్కడి నుంచి భారత్ కు తీసుకొస్తున్నట్లు గుర్తించారు. ప్రపంచ కస్టమ్స్ ఆర్గనైజేషన్ ప్రకారం 2022లో కస్టమ్స్ తనిఖీల్లో 3,428 వన్యప్రాణులను స్వాధీనం చేసుకోగా, 2021లో ఈ సంఖ్య 3,316గా ఉంది. అంతేకాకుండా వేలాదిగా ఏనుగుదంతాలను సైతం పట్టుకున్నారు. వన్యప్రాణుల అక్రమ రవాణా చేసే ఘటనలు ప్రతియేటా పెరుగుతున్నాయని ప్రపంచ కస్టమ్స్ ఆర్గనైజేషన్ అక్రమ వాణిజ్య నివేదిక–2022 పేర్కొన్నది. 2020 గణాంకాలతో పోలిస్తే 2022లో ఇలా పట్టుబడిన కేసులు 10% అధికం కాగా, 2021తో పోలిస్తే 56% అధికమని వెల్లడించింది.

ఆన్ లైన్ లో విక్రయాలు.. కోరియర్ ద్వారా రవాణా

సముద్రగర్భంలో ఉంటే సీ ఫ్యాన్స్, వన్యప్రాణుల శరీర భాగాలను తయారు చేస్తూ కొందరు ఆన్ లైన్ లో వ్యాపారం నిర్వహిస్తుండగా గతంలో వచ్చిన ఫిర్యాదు మేరకు ఆంధ్రప్రదేశ్ లో అధికారులు వారిని అరెస్ట్ చేశారు. మరోవైపు ఏనుగు దంతాలను పొడిగా, ఖడ్గ మృగాల కొమ్ములనూ పేస్ట్ మార్చి, పాములను ఆలూ చిప్స్ డబ్బాల్లో కొరియర్ల ద్వారా కూడా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. 2023–24లో వివిధ జాతుల బల్లులు, సరీ సృపాలను సాక్స్ లో ఉంచి, ప్లాస్టిక్ బొమ్మల్లో కప్పేసి పోస్టాఫీసుల ద్వారా రవాణా చేసే ప్రయత్నం చేయగా, ఆస్ట్రేలియాలో అధికారులు గుర్తించి అడ్డుకున్నారు. పోస్టు, కొరియర్ ద్వారా వన్యప్రాణుల అక్రమ రవాణా 2021–2022 మధ్య 17% పెరిగినట్లు గుర్తించారు.

ఐదు దేశాల సంయుక్త ప్రణాళిక

వన్యప్రాణుల అక్రమ రవాణాను అరికట్టడానికి భారత్, బంగ్లాదేశ్, థాయ్ లాండ్, మలేషియా, ఇండోనేషియా సంయుక్త ప్రణాళికను సిద్ధం చేసుకున్నాయి. తమ అధికార పరిధిలోని స్మగ్లింగ్ ముఠాలకు సంబంధించిన సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడంతోపాటు వారి ఆర్థిక మూలాలను విచ్ఛిన్నం చేసే చర్యలు చేపట్టాలని నిర్ణయించాయి. ఇందులో భాగంగా సీబీఐతోపాటు వైల్డ్ లైఫ్ క్రైం కంట్రోల్ బ్యూరో, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులతో కూడిన ప్రతినిధుల బృందం విమానాశ్రయాల్లో నిరంతరం నిఘా పెట్టాలని డిసిషన్ తీసుకున్నారు. ఈ బృందంతోపాటు ఇంటర్ పోల్ ద్వారా వన్యప్రాణుల అక్రమ రవాణాను అరికట్టవచ్చని భావిస్తున్నారు.

అంతరించిపోతున్న జాబితాలో..

గత మూడు దశాబ్దాల్లో ఆఫ్రికాలో ఏనుగుల జనాభా దాదాపు 90% తగ్గడంతో, ఆఫ్రికా ఏనుగులను అంతర్జాతీయ ప్రకృతి పరిరక్షణ సంస్థ (ఐయూసీఎన్) వాటిని అంతరించిపోతున్న జాతుల్లో చేర్చింది. వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫౌండేషన్ విడుదల చేసిన లివింగ్ ప్లానెట్ ఇండెక్స్%-%2024లో అర్ధ శతాబ్దంలో భారీ సంఖ్యలో వన్యప్రాణుల జాతులు కనుమరుగైనట్లు పేర్కొంది. అడవుల నరికివేత, జంతువుల అక్రమ రవాణా, మానవ కార్యకలాపాలతో వన్యప్రాణులు అంతరించిపోతున్నాయని వెల్లడించింది. 1970 నుంచి 2020 మధ్య కాలంలో సగటు జాతుల్లో 73శాతం తగ్గుదలను గుర్తించింది. జూలాజికల్ సొసైటీ ఆఫ్ లండన్ లివింగ్ ప్లానెట్ ఇండెక్స్ ప్రకారం.. 1970%-%2020 మధ్య 35 వేలకుపైగా వన్యప్రాణుల జాతులు, 5,495 జాతుల ఉభయ చరాలు, పక్షులు, చేపలు, క్షీరదాలు, సరీసృపాలు అంతరించిపోయాయి. భారత్ లో మూడు రకాల రాబందుల జాతులు క్రమంగా అంతరించిపోతున్నట్లు గుర్తించారు. ముఖ్యంగా వన్యప్రాణి సంరక్షణలో ప్రభుత్వాలు అవలంభిస్తున్న మెతక వైఖరి వల్ల అనేక జంతువులు అంతరించిపోతున్న జాబితాలో చేరిపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు ఒకరికొకరు సహకరించుకుంటూ.. స్మగ్లర్లు, వేటగాళ్ల పట్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తేనే వన్యప్రాణులను రక్షించుకొని జీవవైవిధ్యాన్ని కాపాడుకోగలుగుతాం.



-ఫిరోజ్ ఖాన్,
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్,
9640466464

# ఇండియాకు వస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి ముస్తఫ్ అలీ



**కరీంనగర్ టౌన్, నవంబర్13(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, లక్ష్ విద్యాసంస్థల బహుముఖ రంగ నిపుణుడు డాక్టర్ ముస్తాఖ్ అలీ వారం రోజుల దుబాయ్ పర్యటనలో పాల్గొన్నారు. జి.ఈ.ఎస్.ఎస్ గ్లోబల్ ఎడ్యుకేషన్ స్కూల్స్ సిస్టం ఆహ్వానాన్ని అందుకున్న ముస్తాఖ్ అలీ భవిష్యత్తులో విద్యా వ్యవస్థ నిర్వహణ ఎలా ఉండబోతుంది" అన్న అంశంపై నిర్వహించిన సదస్సులో పాల్గొన్నారు. ప్రస్తుతం వైద్య, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మాత్రమే ఉపయోగించే రోబోటిక్స్ విధానాన్ని రాబోయే రోజుల్లో విద్యావ్యవస్థకు సైతం అనుసంధానించి ఫలితాలు రాబట్టే దిశగా ఈ సదస్సులో చర్చలు జరిగాయి. ప్రస్తుతం ప్రపంచం దృష్టిని ఆకర్షించేది రాబోయే రోజుల్లో ప్రపంచాన్ని ఏలేది ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్. ఈ కోణంలో చూస్తే రాబోయే దశకంలో విద్యా వ్యవస్థ రూపురేఖలు మారబోతున్నాయి. విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించే మూల్యాంకన పద్ధతులు కూడా మారతాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ని ఆధారంగా చేసుకొని బోధనా పద్ధతులను కూడా రూపొందించాల్సి ఉంటుంది. దీనికి అనుగుణంగా ఉపాధ్యాయులే గాని, విద్యార్థులే గాని, తల్లిదండ్రులే గాని విద్యా వ్యవస్థలోని నూతన పంథాను ఆహ్వానించాలి. ప్రస్తుతం ఉన్న విద్యా వ్యవస్థ ఎలా ఉందంటే ఎక్కడో జరిగిన, ఎవరో కనిపెట్టిన, చూడని, పరిచయం కాని విషయాల గురించిన బోధన పాఠశాలల్లో కొనసాగుతోంది. ఇది ఎప్పటి నుంచో ఉన్న సాంప్రదాయ బోధన విధానం. పాఠ్య ప్రణాళికలు కూడా అలాగే రూపొందించబడ్డాయి. దీనికి అదనంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ని సరైన రీతిలో పాఠశాల స్థాయిలో పరిచయం చేసినట్లయితే ప్రతి ఒక్క పాఠశాల నూతన సాంకేతికతను సృష్టించే కర్మాగారంగా మారుతుంది. దీని ప్రకారం రేపటి ఆలోచన పరులైన విద్యార్థి తరాన్ని నిర్మించడం నేటి నుండే మొదలు కావాలి. ఇందులో స్థిరత్వాన్ని, అభివృద్ధిని, సృజనాత్మకతను సాధించే దిశగా ఈ సదస్సులో చర్చలు జరిగాయి. దుబాయ్ ప్రముఖ పాఠశాలల యాజమాన్యాల మధ్య జరిగిన ఈసదస్సులో విద్యా వ్యవస్థలో వారు అనుసరించే పద్ధతులు, విద్యార్థుల నుండి రాబడుతున్న ఫలితాలను గురించి పరస్పర చర్చలు జరగడంతో పాటుగా చైనా, యూ.కే. వంటి దేశాలలో అనుసరిస్తున్న విద్యావిధానాల పట్ల కూలంకుషంగా పరిశోధనలు జరిగాయి. ఇక్కడి ప్రముఖ పాఠశాలల యాజమాన్యాలు అనుసరిస్తున్న బోధన పద్ధతులు ప్రశంసనీయం. ఈ సదస్సులో ప్రదర్శించిన హ్యూమన్ రోబోస్ , క్వాడ్రుపెడ్ బయోనిక్ స్పైడర్ రోబో, డాగ్ రోబోలు మరియు అడ్వెంచర్స్ ఫర్ ది నెక్స్ట్ జనరేషన్ అన్న అంశాలు ఆద్యంతం ఆసక్తికరంగా ఉన్నాయి. 2050 సంవత్సరంలో ఉండబోయే సాంకేతిక విద్యా ప్రపంచాన్ని నేడే దర్శించిన అనుభూతి కలిగింది. ఏ ఉన్నత విద్య కోసమో ఉద్యోగం కోసమో విదేశాలకు విద్యార్థులు వెళ్లడం ప్రస్తుతం చూస్తున్నాం. కానీ "విజన్ 2050" ప్రకారం విద్యను అభ్యసించడంలో దేశాల మధ్య ఎల్లలు చెరిగిపోయి పాఠశాల స్థాయి నుండే విదేశాటన మొదలయ్యే రోజులు వస్తాయి. కార్యాచరణతో మా లక్ష్ విద్యా సంస్థ సిద్ధంగా ఉంది. అదీ కాక ఎడారి దేశమైన దుబాయ్ ఉపాధి విషయంలో యువతను ఆకర్షిస్తోంది. సోలార్ ఎనర్జీ, గ్రీన్ సిటీస్ వంటి నిర్మాణాల ద్వారా ఉత్తమ నగరాలను దుబాయ్ నిర్మిస్తోంది. యువతకు దారి చూపెట్టి సమాజానికి నా వంతు సహకారం అందించాలనుకుంటున్నాను. ఏ వ్యక్తి అయినా సరే వర్తమానంలోని అవకాశాలను అందిపుచ్చుకున్నట్లయితే వారు కచ్చితంగా విజేతలుగా నిలుస్తారు. కానీ వర్తమానంలోని పరిస్థితుల దృష్ట్యా భవిష్యత్తులోని పరిస్థితులను అంచనా వేసినట్లయితే తాను విజేతగా నిలవడంతో పాటుగా నలుగురికి ఉపయోగపడే బంగారు బాటను నిర్మించవచ్చు" అని డాక్టర్ ముస్తాక్ అలీ తన వారం రోజుల పర్యటన అనుభవాలను పంచుకున్నారు.

# బొగ్గు ఉత్పత్తి సాధనపై టార్గెట్ కమిటీ సమీక్ష



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ ఏరియాలో బుధవారం ఉత్పత్తి టార్గెట్ కమిటీ సభ్యులు పర్యటించారు. ఇక ఇక్కడికి వచ్చిన జీఎం సీ.పీ%డ%పి, కార్పొరేట్ టార్గెట్ కమిటీ కన్వీనర్ ఏ.మనోహర్, సభ్యులు ఏరియా కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొని, కంపనీ యాజమాన్యం ఏప్రిల్ 2025- నుండి మార్చి 2026 ఆర్థిక సంవత్సరానికి ఏరియాలోని ఓసీపీ.3 ప్రాజెక్టు, వకీల్ పల్లి గనులతో పాటు, సింగరేణిలోని వివిధ గనులకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు, వాటి నాణ్యత, వెలికి తీయాల్సిన ఓవర్ బర్డెన్ (మట్టి) లక్ష్యాలను సాధించేందుకు కావాల్సిన భూసేకరణ, దానికొరకు ఎదుర్కుంటున్న సమస్యలు, వాటి పరిష్కారం మొదలగు అంశాలపై క్షుణ్ణంగా చర్చించారు. పనిస్థలాలు, యంత్రాలు, పరికరాలు, స్పేర్ పార్ట్స్ లాపై చర్చించారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ ఏ.మనోహర్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం లాగానే వచ్చే ఏడాది కూడా ఆర్జీ-2 ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు జిఎం ఓసిపి లు డివిఎస్ సూర్యనారాయణ రాజు, జిఎం పిపి సాయిబాబా, ఏజీఎం ఐఇ సిహెచ్.వెంకయ్య, డీజీఎం మధార్, ఎస్ఓఎం దిలీప్, ఏరియా అఫిషియెటింగ్ జీఎం ఎస్.మధుసూదన్, అఫిషియెటింగ్ వకీల్ పల్లి ప్రాజెక్ట్ అధికారి/ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, డీజిఎం ఐఇ మురళీకృష్ణ, డిజిఎం వర్క్ షాప్ ఎర్రన్న, ఓసిపి3 సర్వే అధికారి నర్సింగారావ్, వకీల్ పల్లి గ్రూప్ ఇంజినీర్ చంద్ర శేఖర్, వకీల్ పల్లి మేనేజర్ రవి కిరణ్, సర్వే అధికారి రహమత్ అలీ, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ సుభాష్, వకీల్ పల్లి, ఓసిపి.3 ప్రాజెక్టు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో పర్యటించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు

## పొనుగోటి శ్రీనివాస రావు





**ఎండపల్లి, నవంబర్ 13( ది క్రైమ్ న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గౌరవ పొనుగోటి శ్రీనివాసరావు ధర్మపురి నియోజకవర్గంలో మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. ఎండపల్లి మండలం అంబరిపేట్ గ్రామానికి చెందిన తనుల సత్యనారాయణ కవిత గౌడ్ (కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త) కూతురు అల్లున్ని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం గుల్లకోట గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బిసగోని సత్యం ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటికి రాగా వారి స్వగృహంలో పరామర్శించారు. పాతగూడూర్ గ్రామానికి చెందిన నులిగొండ కోదండరాములు ఇటీవల మృతి చెందాగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెల్గటూర్ గ్రామానికి చెందిన రేణిగుంట ప్రసాద్ తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ,ధర్మపురి దేవస్థానం మాజీ చైర్మన్ జువ్వాడి సూర్యరావు ఇటీవల మృతి చెందగా ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని నివాళులు అర్పించారు. చేగ్యం గ్రామానికి చెందిన ఓల్లాజీ లక్ష్మి-కీర్తిశేషులు నారాయణ కూతురు రుచిత వివాహానికి హాజరై రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర యువజన కార్యదర్శి ఎల్క రాజు యాదవ్, రాజరాంపల్లి మాజీ సర్పంచ్ గెల్లుశేఖర్ యాదవ్, అంబరిపేట్ మాజీ ఎంపీటీసీ సుజాత రాజేశం, చెగ్యం మాజీ ఎంపిటిసి రంగు తిరుపతి గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ముస్కు కవిత దేవేందర్ రెడ్డి , వెల్గటూర్ మాజీ జెడ్పిటిసి బొడ్డు సుధారాణి రామస్వామి, పడకల్ మాజీ సర్పంచ్ కంది విష్ణు, గుడిశాలపేట మాజీ సర్పంచ్ గోపు పోషయ్య యాదవ్, ముంజంపల్లి మాజీ ఎంపిటిసి రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అపోలో రిచ్, ఎన్ఎస్ఆర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం...



**జమ్మికుంట నవంబర్ 13 (ది క్రైమ్ న్యూస్):** అపోలో ఎన్ ఎస్ ఆర్ హాస్పిటల్ వరంగల్ వారి ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని శివాలయం బొమ్మలగుడి దగ్గర అనుభవజ్ఞులైన వైద్యులచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు, సొసైటీ చైర్మన్ సంపత్‌లు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్, ఈసీజీ, గుండెకి, మోకాళ్ళ నొప్పులకు, నరాలకు, జ్వరాలకు సంబంధించిన పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు .జమ్మికుంట పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు పరీక్షలు చేయించుకోవాలి మందులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రజలుఅనునిత్యంవివిధ పనులలోనిమగ్నమై ఉన్నందున ఆరోగ్యపరంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలి కోరారు. ఈ వైద్య శిబిరం నిర్వహించిన అపోలో ఆస్పత్రి యాజమాన్యానికి, వైద్యులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఆసుపత్రి సిబ్బంది మాట్లాడుతూ అపోలో ఆస్పత్రి ఆధ్వర్యంలో మండలాలలో వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. అదేవిదంగా అపోలో ఆస్పత్రిలో ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటుందని తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు, సొసైటీ చైర్మన్ సంపత్, కౌన్సిలర్లు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీ వినోద్ కుమార్



**మానకొండూర్(ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం లక్ష్మీపూర్ కు చెందిన మాజీ జెడ్పిటిసి ఎడ్ల సుగుణాకర్ తల్లి ఎడ్ల రాధ , అన్నారం గ్రామ బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పడకంటి వీరేశం ఇటీవల మృతిచెందగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు వారి కుటుంబాలను పరామర్శించి ప్రఘాడ సానుభూతి తెలిపారు.బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ ముద్దసాని ప్రదీప్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామంచ గోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు అడప శ్రీనివాస్ నాయకులు ఎడ్ల భాస్కర్, అశోక్, సతీష్, రాచర్ల రామస్వామి, పురం అనీల్, రవికంటి కిరణ్, అట్ల గట్టయ్య పరామర్శలో పాల్గొన్నారు.

# అన్ని దానాల్లోకెల్లా రక్తదానం మిన్న...

- రక్తదాతలకు సర్టిఫికెట్లను ప్రధానం చేసిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్ టౌన్,నవంబర్13(ది క్రైమ్ న్యూస్):** ఈనెల 8వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా రక్తదానం చేసినటువంటి యువకులకు నగర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జన్మదిన పురస్కరించుకొని యువకులు అభిమానులు తన పిలుపుమేరకు రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పదన్నారు. రక్తం అవసరం ఉన్నవారికి ఆపత్కాలంలో రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవడం జీవితంలో గొప్ప సంకల్పం అన్నారు. రాబోయే రోజుల్లో ఎక్కువ శాతం రక్తదానం చేసి పేదల ప్రాణాలకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు.

# జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీగా కొత్త ప్రకాశ్



**కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 13 (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ గా కొత్త ప్రకాశ్ ను 2024-2026 సంవత్సరాల పదవి కాలానికి గాను ఆర్గనైజింగ్ సెక్రటరీ గా కొత్త ప్రకాశ్ ను జిల్లా అధ్యక్షులు కన్న కృష్ణ నియమిస్తూ నియామక పత్రం తొడుపునూరి తిరుపతి ద్వార బుదవారం అందచేసారు. తన నియామకానికి సహకరించిన అద్యక్షులు కన్న కృష్ణ, ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి వేంకటేశం, కోశాధికారి పడమటింటి శ్రీనివాస్, అవోప రాష్ట్ర సలహా దారుడు గంజి స్వరాజ్ బాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రకాశ్ తెలిపారు. కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శి లు పీవి రాజ్ కుమార్, బెతి మహేందర్ రెడ్డి, జిల్లా అవొప అధ్యక్ష, కార్యదర్శులు పివి రామకృష్ణ, కొండూరి శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు ఎస్ జనార్ధన్ గౌడ్, యన్ నరేందర్, జి శ్రీనివాస్ గౌడ్, కె శ్రవణ్ కుమార్, డివిరమణ, జి విలాస్‌రావ్, కె నర్సింహ రెడ్డి, వేణు గోపాల్, కె పర్శరాములు, శ్రీనివాస్ తదితరలు కొత్త ప్రకాశ్ నియామకంపట్ల అభినందనలు తెలిపారు.

# పలు వివాహా వేడుకలకు హాజరైన ప్రణవ్..



**జమ్మికుంట నవంబర్ 13 (ది క్రైమ్ న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గంలో జరిగిన పలు ఆత్మీయ కుటుంబ సభ్యుల వివాహ శుభకార్యాలకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.

# సోషల్ మీడియాలో తప్పడు ప్రచారం

**అమరావతి,నవంబర్13,(ది క్రైమ్ న్యూస్):** సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. ఇష్టం వచ్చినట్లుగా పోస్టులు పెట్టి, మహిళన్న ఇంగితం లేకుండా వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డ వారిని ఉపేక్షించబోమని అన్నారు. ఇంతగా దిగజారుడు వ్యవహారం గతంలో ఎప్పుడూ లేదన్నారు. వైకాపా సోషల్ మీడియా కార్యకర్తల తీరును ఉపేక్షించబోమని అన్నారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. వైకాపా నేతలు ఎలాంటి వ్యక్తులకు మద్దతిస్తున్నారో ఆలోచించుకోవాలన్నారు. కొందరి పోస్టులు చూస్తే దారుణంగా ఉన్నాయని అన్నారు. జడ్జిలు, వారి కుటుంబ సభ్యులను కూడా నోటికి వచ్చినట్టు మాట్లాడారు. వాళ్లు పెట్టిన పోస్టులపై కోర్టు కూడా మొట్టికాయలు వేసింది. తిరుపతి జిల్లాలో జరిగిన ఘటనపై తప్పుడు ప్రచారం చేశారు. ఆ తర్వాత పోస్టులు డిలీట్ చేశారు. అయినా వారిని వదిలిపెట్టం.. కేసులు నమోదు చేస్తాం అని హెచ్చరించారు. మహిళలను ఏదైనా అంటే రాయలసీమ వాసులు ఊరుకోరు. సొంత తల్లిని, చెల్లిని తిట్టినవారిని జగన్ ఏంచేయలేక పోయారు. మీ తల్లిని, చెల్లిని తిట్టిన వారిని మేం అరెస్టులు చేస్తున్నాం అని హోం మంత్రి తెలిపారు. ఇదిలావుంటే మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంట్లో వైకాపా సోషల్ మీడియా సైకోను పోలీసులు అరెస్ట్ చేశారు. హోంమంత్రి అనితపై పల్నాడు జిల్లా నకరికల్లుకు చెందిన కార్యకర్త రాజశేఖర్‌రెడ్డి సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టాడు. దీనిపై నూజివీడులో కేసు నమోదు చేసిన పోలీసులు.. రాజశేఖర్ కోసం గత కొన్ని రోజులుగా గాలిస్తున్నారు. నకరికల్లులో అతడి ఇంటికి వెళ్లారు. ఈ క్రమంలో మంగళవారం అంబటి రాంబాబు స్పందిస్తూ రాజశేఖర్ తమ ఇంట్లోనే ఉన్నాడని.. సంబంధిత ఆధారాలు ఉంటే అరెస్ట్ చేసుకోవచ్చన్నారు. దీంతో బుధవారం నూజివీడు పోలీసులు.. గుంటూరులో అంబటి ఇంటికి వెళ్లారు. ఫిర్యాదుకు సంబంధించిన ఆధారాలను చూపించి రాజశేఖర్‌ను అరెస్ట్ చేసి తీసుకెళ్లారు.

# రైతుల శ్రేయస్సు కంపెనీ ధ్యేయం...

## - కమల పత్తి రకం అధిక లాభదయకం - ఎకరాకు 18 నుండి 20 కింటల్లో దిగుబడి.. - కంపెనీ ఎండి. రత్నం రావు, సందీప్ - ఆధ్య సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో పత్తి క్షేత్రస్థాయి ప్రదర్శనలో రైతులకు అవగాహన




**ఇల్లందకుంట నవంబర్ 13 (ది క్రైమ్ న్యూస్):** ఇల్లందకుంట మండలంలోని పాతర్ల పెల్లి గ్రామంలో బుధవారం పత్తి రైతు బైరెడ్డి రాజిరెడ్డి వ్యవసాయ క్షేత్రం లో ఆధ్య సీడ్స్ కమల అనే రకం పత్తి విత్తనాల పత్తి పంట దిగుబడిపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆద్య సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ ,మేనేజింగ్ డైరెక్టర్స్ రత్నం రావు సందీప్ లు ముఖ్య అతిథులుగా హాజరైనారు.ఆధ్య సీడ్స్ వారు అందించిన కమల రకం పత్తి పంట క్షేత్రాన్ని చూడటానికి జమ్మికుంట వీణవంక మండలాల పరిసర ప్రాంత రైతులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఎండి రత్నం రావు మాట్లాడుతూ రైతులకు అధిక దిగుబడిని అందించడానికి ఆధ్యా సీడ్స్ కంపెనీ ఎప్పుడు ముందుంటుందని వారి లాభదాయకమే మా యొక్క లక్ష్యమని పేర్కొన్నారు కమల రకం పత్తి 99 శాతం మొలకెత్తుతుందని అధిక వర్షానికి సాధారణ వర్షానికి కూడా ఎలాంటి వాతావరణనికైనా తట్టుకొని ఎకరాకు 18 నుండి 20 క్వింటాళ్ల వరకు దిగుబడిని అందిస్తుందని తెలిపారు పత్తి కాయలు పై పొర పలుచగా ఉండి పంట దశలో పత్తి నీ తీసుకోవడానికి సులువుగా ఉండి అధికంగా దిగుబడిని ఇస్తుందని పేర్కొన్నారు ఇల్లందకుంట మండల కేంద్రంలో కిరణ్ రెడ్డి అగ్రి ట్రేడ్ డీలర్ కిరణ్ రెడ్డి మా యొక్క ఆధ్యసీడ్స్ కంపెనీ నుండి అందించిన కమల రకం పత్తి నీ బైరెడ్డి రాజిరెడ్డి అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో కమల రకం పత్తి పంట అద్భుతమైన ఫలితాన్ని అందిస్తుందని నేడు రైతుల సమక్షంలో క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో అధిక దిగుబడిని ఇచ్చేది కమల రకం పత్తి నే అని ప్రాంతాలవారీగా రైతులు కమల రకం పత్తిని ఎంచు కుంటున్నారని కొనియాడారు నాణ్యమైన విత్తనాలు అందించడమే ఆధ్య సీడ్స్ కంపెనీ లక్ష్యం అన్నారు. కంపెనీ రీజనల్ మేనేజర్ ప్రదీప్ మాట్లాడుతూ.... ఆధ్య పత్తిరకం విత్తనాలు వర్షపాతాన్ని తట్టుకొని రసం పీల్చు పురుగులను తట్టుకునే శక్తి ఉంటుందన్నారు, పంటకు అధికం కాయలు కాయడమే కాకుండా, బలంగా ఉంటుందని, పేర్కొన్నారు అందుకే ప్రతి రైతు ఆధ్య విత్తనాలను వాడి అధిక దిగుబడి పొందాలని సూచించారు. కిరణ్ రెడ్డి అగ్రి ట్రేడ్ లో ఆధ్యసీడ్స్ అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉంటాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ సందర్భంగా కంపెనీ ఎండి లు రత్నం రావు సందీప్ లు కమల రకం పత్తిని పండించిన బైరెడ్డి రాజిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. రైతులకు ఆధ్య సీడ్స్ అందించి ప్రోత్సాహాన్ని అందిస్తున్న డీలరు కిరణ్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఎం భరత్ రెడ్డి కంపెనీ ప్రతినిధులు మరియు వీణవంక మండలం శ్రీరాముల పేట రైతులు గ్రామ రైతులు తదితర మండలాల 500 మంది రైతులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు

# అల్ఫోర్స్ టైనీటాట్స్లో ఘనంగా ఖేల్ ఉత్సవ్



**కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 13(క్రైమ్ న్యూస్):** క్రీడలతో విద్యార్థులకు చాలా లాభాలు జరుగుతాయని ప్రత్యేకంగా ధృడ సంకల్పంతో పాటు పోటీ తత్వాన్ని పెంపొందించవచ్చునని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.. స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీటాట్స్ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఖేల్ ఉత్సవ్ ప్రారంభోత్సవానికి వారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ భారతదేశానికి ఎనలేని సేవలందించారని... రూపొందించిన ప్రణాళికల ద్వారా భారతదేశం అభివృద్ధిపథంలో పయనిస్తుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని తెలిపారు. వారి వ్యవహార శైలి చాలా స్ఫూర్తిదాయకమని అందుకు నిదర్శనం భారతదేశం వివిధ దేశాలతో చేసుకున్న ద్వైపాక్షిక సంభందాల ఒప్పందాలని చెప్పారు. విద్యార్థులకు తప్పనిసరిగా వివిధ క్రీడాంశాల పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలో పాల్గొనేలా ప్రోత్సాహకం అందించి నాణ్యమైన శిక్షణ అందించాలని తద్వారా పాల్గొనే ప్రతి పోటీలలో విజయాన్ని చాలా సునాయాసంగా సాధించవచ్చునని చెప్పారు. విద్యార్థులు కూడా క్రీడల్లో ఆసక్తిని ప్రదర్శించి వారికి నచ్చిన క్రీడను ఎంపిక చేసుకొని నైపుణ్యాన్ని సాధించి ఘనవిజయం సాధించాలని సూచించారు.క్రీడల నుండి ప్రతి ఒక్కరు స్ఫూర్తిని తీసుకోవాలని అదే స్ఫూర్తితో ముందుకు కొనసాగి విజయాలను నమోదు చేసి క్రీడా రంగానికి వన్నె తేవాలని సూచించారు. ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా ప్రతి క్రీడలో పాల్గొని విజయం వైపు అడుగులు వేయాలని వారు చెప్పారు. అతి చిన్న వయస్సులోనే అద్భుతాలు సృష్టిస్తున్న పలు క్రీడాకారుల నుండి ఉత్సాహాన్ని పొంది వివిధ దశల్లో పాల్గొనాలని తెలుపుతూ విద్యార్థులకు ఒత్తిడి నుండి ఉ పశమనం కల్పించడానికై మరియు ఉత్సాహాన్ని నింపడానికై నేడు పాఠశాలలో వివిధ క్రీడ పోటీలను నిర్వహించడం జరిగినదని చెప్పారు. విద్యార్థులకు ఫుట్బాల్, టేబుల్ టెన్నిస్, ఖో-ఖో, వాలీబాల్, త్రోబాల్, కబడ్డి, టెన్నికాయిట్ పోటీలను నిర్వహించడం జరిగినదని చెప్పారు. అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు త్వరలో నిర్వహించబోయే ప్రత్యేక కార్యక్రమంలో బహుమతులను ప్రదానం చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లితండ్రులు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మాదిగల ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయండి

## - ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ



**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిళ్ల రాజు మాదిగ అధ్యక్షతన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరై అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం ఆగస్టు ఒకటో తేదీన ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని, వర్గీకరణకు సంబంధించి సానుకూలమైన తీర్పును ప్రకటించిందని, అట్టి న్యాయస్థానం తీర్పును గౌరవించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిండు అసెంబ్లీ సభలో ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ఏబిసిడి వర్గీకరణ దానికి చట్టబద్ధత కల్పించే విషయమై ఈ ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని, దానిని అమలు చేస్తుందని, అవసరమైతే ప్రత్యేకమైన ఆర్డినెన్స్ తీసుకొచ్చి వర్గీకరణ చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారని, కానీ ఇప్పటివరకు నాలుగు నెలలు గడిచిపోయిందని అయినా కూడా ఇంతవరకు ఎస్సీ వర్గీకరణ విషయమై నోరు మెదవడం లేదని, దీనిని బట్టి చూస్తే మాదిగ జాతిపై రేవంత్ రెడ్డి సర్కార్ కు చిత్తశుద్ధి లేదని తెలుస్తుందని, మాదిగలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నారని, మాదిగల ఓట్ల కోసమే ఎస్సీ వర్గీకరణ విషయం బయటకు తీస్తున్నారని, ఓట్లు వేయించుకున్న తర్వాత అసలు వర్గీకరణ విషయమే పట్టించుకోవడంలేదని, మాదిగల పై ఈ ప్రభుత్వం కపట ప్రేమ ప్రదర్శిస్తుందని విమర్శించారు. రాబోయే రోజులలో ఎమ్మార్పీఎస్ నీ గ్రామ గ్రామాన పునర్నిర్మాణం చేసి బలోపేతం చేస్తామని, మాదిగల అందరిని ఏకతాటిపైకి తెచ్చి వారిలో చైతన్యం నింపి వారి హక్కుల కోసం బలంగా పోరాడేలా తయారు చేస్తామని తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ విషయమై రేవంత్ రెడ్డి సర్కారు పై యుద్ధం ప్రకటించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, లక్షలాది మంది మాదిగల తో హైదరాబాద్ లో ధర్మ యుద్ధ మహాసభను నిర్వహిస్తామని, తెలంగాణ ప్రభుత్వం దిగివచ్చి ఎస్సీ వర్గీకరణ చేపట్టి, దానిని అమలు చేసే వరకు ఉద్యమాలను తీవ్రతరం చేస్తానే ఉంటామని ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశ అనంతరం ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి కమలాపూర్ మండల నూతన కమిటీలను నియమించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా ముత్యాల రమేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా ఇనుముల చంద్రమౌళి మాదిగ, ఉపాధ్యక్షులుగా చెరిపెల్లి ఉపేందర్ మాదిగ, ఇనుపెల్లి రమేష్ మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులుగా కమ్మరి రమేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి అంకిళ్ల రాజమల్లు మాదిగ, అధికార ప్రతినిధి అంబటి భూమయ్య మాదిగలను నియమించారు.

# సీ.ఎస్.ఆర్ నిధుల వినియోగంపై వీడియో కాన్ఫరెన్స్.



**కాలనీ. (క్రైమ్ న్యూస్):** సి.ఎస్.ఆర్ నిధుల వినియోగం, పురోగతిపై బుధవారం సింగరేణి కార్పొరేట్ యాజమాన్యం వీడియో కన్ఫెరెన్స్ నిర్వహించింది. సింగరేణి కంపనీ సామాజిక భాధ్యత (సి.ఎస్.ఆర్) నిధుల వినియోగం మరియు చేపట్టిన పనుల పురోగతిపై సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ప్లానింగ్ (పా) జి.వెంకటేశ్వర్ రెడ్డి, జనరల్ మేనేజర్ (పర్సనల్) ఇఇ %డ% సి.ఎస్.ఆర్ బెర్నేడేట్ నికోలస్, అన్నీ ఏరియాల అధికారులతో వీడియో కన్ఫెరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో అన్నీ ఏరియాల జనరల్ మేనేజర్లు, డీజీఎం పర్సనల్, డీజీఎం సివిల్, డీజీఎం ఫైనాన్స్ అధికారులు పాల్గొన్నారు. ఇక సింగరేణి సంస్థ కార్పొరేట్ సామాజిక భాధ్యత (సిఎస్ఆర్) క్రింద ప్రభావిత పరిసర గ్రామాలకు 2014-2015 నుండి 2018-2019 వరకు మంజూరు చేయబడిన నిధులు, ప్రాజెక్ట్ ల స్థితి గతులపై సమీక్షించారు. 2019-20 ఆండ్ 2020-21కి సంబంధించి సవరించిన / కొనసాగుతున్న ప్రాజెక్ట్స్ ల స్థితి. 2021-22కి సంబంధించి కొనసాగుతున్న ప్రాజెక్ట్ లపై, ప్రాజెక్ట్ ల వారీ సమీక్ష, ప్రతి ప్రాజెక్ట్ యొక్క ఖచ్చితమైన స్థితి, దానిని పూర్తి చేయడానికి టైమ్‌లైన్, ప్రాజెక్ట్ లను పూర్తి చేసిన తర్వాత ఏవైనా పొదుపులు, ఏవైనా సవరణ ప్రతిపాదనలపై సమీక్షించారు. అలాగే 2022-23 నుండి 2024-25 వరకు మంజూరు చేయబడిన సీ.ఎస్.ఆర్ నిధులు, ప్రాజెక్ట్ ల ప్రస్తుత స్థితి, తదితర వివరాలను అన్నీ ఏరియాల అధికారులను అడిగి తెలుసుకున్నారు. సి.ఎస్.ఆర్ నిధుల క్రింద కేటాయించిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని పూర్తి అయిన ప్రాజెక్ట్ ల ఫోటోలు ఇతర వివరాలు అప్ లోడ్ చేయాలని అధికారులకు డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ప్లానింగ్ ఆండ్ (పా) వెంకటేశ్వర్ రెడ్డి సూచించారు. ఇక ఈ కాన్ఫరెన్స్ లో రామగుండం రెండవ ఏరియా నుండి ఎస్ఓ టు జీఎం ఏం.రాముడు, డిజిఎం (పర్సనెల్) అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం సివిల్ ధనుంజయ, ఫైనాన్స్ అధికారి నితిన్ కుమార్ పాల్గొన్నారు.

# సిపిఐ డివిజన్ కార్యదర్శిగా కల్లూరి



**చర్ల,(ది క్రైమ్ న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భద్రాచలం డివిజన్ కార్యదర్శిగా కల్లూరు వెంకటేశ్వరరావు నియమి తులయ్యారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన డివిజన్ స్థాయి సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది.గతంలో రెండుసార్లు డివిజన్ కార్యదర్శిగా ఎన్నికైన కల్లూరి పార్టీకి అనేక సేవలు చేశారు. ప్రస్తుతం ఆయన రాష్ట్ర సమితి సభ్యులుగా,గిరిజన సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నిర్మాణ బాధ్యులుగా కొనసాగుతున్నారు.ఈ తరుణంలో మరోసారి డివిజన్ పార్టీ బాధ్యతలను పార్టీ కల్లూరికి అప్పగించింది.ఈ సందర్భంగా కల్లూరి మాట్లాడుతూ రాష్ట్ర జిల్లా పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సిపిఐ పార్టీని గ్రామ గ్రామాన విస్తరింప చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. డివిజన్ వ్యాప్తంగా సిపిఐ వందేళ్ళ జయంతి వేడుకలు నిర్వహించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య,ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగికి నగదు బహుమతి అందజేత



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** విధుల నిర్వాహణలో అత్యుత్తమ పనితీరు కనబర్చిన పర్సనల్ విభాగం ఉద్యోగి జి.దేవేందర్ ను బుధవారం పర్సనల్ డిజిఎం ఆండ్ అధికార ప్రతినిధి ఎస్.అనీల్ కుమార్ అభినందించారు. ఏరియా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిజిఎం పర్సనల్ అనీల్ కుమార్, ఏటిఏ సెల్ లో జనరల్ మజ్దూర్ గా పనిచేస్తున్న దేవేందర్ కు నగదు బహుమతిని తోటి ఉద్యోగుల అందరి సమక్షంలో అందజేసి అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టించి పని చేసేవారికి ఎప్పటికైనా గుర్తింపు ఉంటుందని అన్నారు. తనకు కేటాయించిన విధులనే కాకుండా, ఏరియా ఉద్యోగుల వేతనాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు లేకుండా, ఉద్యోగుల నుండి ఒక్క ఫిర్యాదు కూడా రాకుండా అనంతం పని చేయడం అభినందించ దగిన విషయమని ప్రశంసించారు. ఈకార్యక్రమంలో డివైపిఎం వేణుగోపాల్, ఉద్యోగులు శివశంకర్, సత్యనారాయణ,రాజగోపాల్‌రెడ్డి, మౌనిక,దేవారెడ్డి, సురేష్, సమత తదితరులు పాల్గొన్నారు.

# కుంచించుకుపోయిన బతుకమ్మకుంట

## వ్యర్థాలతో నింపి ఆక్రమించినట్లు గుర్తింపు- కూల్చివేతలు ఉండవన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** నగరంలోని బతుకమ్మకుంట కుంచించుకుపోయింది. వ్యర్థాలతో నింపి ఆక్రమించినట్లు గుర్తించారు. అయితే ఇక్కడి నిర్మాణాల జోలికి వెళ్లరాదని హైడ్రా నిర్ణయించింది. అంబర్‌పేటలోని బతుకమ్మ కుంటను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. దాని పునరుద్ధరణపై స్థానికులతో మాట్లాడారు. నిర్మాణ వ్యర్థాలు పోసి ఆక్రమించడంతో 16 ఎకరాలు ఉన్న బతుకమ్మ కుంట 5.15 ఎకరాలకు కుచించు కుపోయిందని, స్థానికుల విజ్ఞప్తితో చెరువు పునరుద్ధరణ పనులు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. నివాసాలు, నిర్మాణాల జోలికి హైడ్రా వెళ్లదంటూ స్థానికులకు రంగనాథ్ భరోసానిచ్చారు. హైడ్రా కమిషనర్ రాకతో బతుకమ్మ కుంట పరిసరాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసు భద్రత మధ్య రంగనాథ్ బతుకమ్మ కుంటను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'బతుకమ్మ కుంటలో కూల్చివేతలు ఉండవు. కుంటను పునరుద్ధరిస్తాం. కూల్చివేతలు చేపడతామనే అపోహ స్థానికుల్లో ఉంది. దాన్ని తొలగించేందుకే బతుకమ్మకుంటకు వచ్చాను. ప్రస్తుతమున్న ఐదు ఎకరాల విస్తీర్ణంలోనే పునరుద్ధరణ చేస్తాం. చెరువులోకి వరద నీరు వచ్చే మార్గాలపై అధికారులతో చర్చిస్తాం. హైడ్రాకు నోటీసులు ఇచ్చే అధికారం ఉంది. ఆక్రమణదారులకు హైడ్రా నోటీసులు వెళ్తాయి' అని రంగనాథ్ తెలిపారు.

# గ్రూప్- 3 పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

## - 18 పరీక్షా కేంద్రాలలో 8 వేల 947 మంది అభ్యర్థులకు ఏర్పాట్లు
## - గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన
## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో గ్రూప్ 3 పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ టిజిపిఎస్సి గ్రూప్ -3 పరీక్షా ఏర్పాట్లు, సన్నద్ధతపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం నవంబర్ 17 ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 వరకు రెండు సెషన్లు, నవంబర్ 18న ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు గ్రూప్ 3 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పక్కాగా జరగాలని అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు.గ్రూప్ 3 పరీక్షను పెద్దపల్లి జిల్లాలో మొత్తం 8 వేల 946మంది అభ్యర్థులు పాల్గొంటున్నారని వీరి కోసం 18 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి 3 పరీక్ష కేంద్రాలకు తహసిల్దార్ ఆధ్వర్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసామని, పారదర్శకంగా పరీక్షలు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రూప్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ అవసరమైన మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రశ్న పత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించేందుకు వీలుగా జాయింట్ రూట్ అధికారులను నియమించాలని అన్నారు. ప్రతి 150 మంది అభ్యర్థులకు ఒక జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ సిబ్బందిని ఐడెంటిఫికేషన్ అధికారులు గానీ నియమించామని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా పరిశీలించి పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్ష రాస విద్యార్థులకు అవసరమైన త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, పరీక్ష కేంద్రాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని, బెల్ ఏర్పాట్లు చేయాలని, పరీక్ష కేంద్రాలకు చీఫ్ సూపరింటెండెంట్ మినహా ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదని, ఎవరు ఫోన్ తీసుకొని రావద్దని అన్నారు. పరీక్షా కేంద్రం పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ షాపులు మూసివేయాలని సూచించారు. పరీక్ష



కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8.30 నుంచి, మధ్యాహ్నం సెషన్‌లో 1.30 నుంచి అనుమతించడం జరుగు తుందని, పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్ష కేంద్రాలకు ఎవరిని అనుమతించడం జరగదని, ఈ అంశాన్ని అభ్యర్థులకు చేరేలా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటితో ముగియనున్న జోనల్ గేమ్స్

## - ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రానున్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు
## - విశిష్ట అతిథిగా హాజరైన వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్





**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులం వైరాలో గత మూడు రోజులుగా నిర్విఘ్నంగా కొనసాగుతున్న సంక్షేమ గురుకులాల జోనల్ స్పోర్ట్స్ మీట్ నేటితో గురువారంతో ముగియనున్నాయి.. మూడవరోజు పోటాపోటీగా జరిగిన పలు గేమ్స్, స్పోర్ట్స్ ఈవెంట్స్ లో పలువురు విద్యార్థులు గెలుపును అందుకున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ డి సమత తెలిపారు. లాంగ్ జంప్, హై జంప్, 400 రిలే రన్నింగ్, క్యారమ్స్, చదరంగం తదితర క్రీడాంశాలలో విద్యార్థులు నువ్వా నేనా అన్నట్లు తలపడి ఫైనల్స్ కు చేరుకున్నట్లు స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఓవరాల్ ఇన్చార్జ్ కె శ్రీదేవి వెల్లడించారు. సాయంత్రం జరిగిన ప్రత్యేక సమావేశంలో వైరా తహసీల్దార్ కె.వి శ్రీనివాసరావు చేతుల మీదుగా మూడవరోజు పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా వైరా కళాశాల విద్యార్థిని నాగసుష్మ ఇంటర్మీడియట్ బైపిసి,ద్వితీయ సంవత్సరం నృత్యం అలరించింది. స్పందించిన తహసీల్దార్ నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ ప్రిన్సిపల్స్ జ్యోతి పివి పద్మావతి ఎం పద్మావతి, లిల్లీ, మైథిలి, గంటేల సుజాత,ఐనాల సైదులు తదితరులు పాల్గొన్నారు. 3వరోజు విజేతలవివరాలు... అండర్ 14 విభాగంలో డిస్కస్ త్రో పోటీలో.... ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా పి. కీర్తి (నేలకొండపల్లి)పి.సుప్రియ (ఇల్లందు) ఆర్ ప్రశాంతి ( పాల్వంచ) హై జంప్ పోటీల్లో... ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా జి. శ్రీ హర్షిని( ఇల్లందు) బి వైష్ణవి (ఇల్లందు) రేష్మ (వైరా) 400 మీటర్స్ పరుగు పందెం..... ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు వరుసగా ఎస్. భార్గవి (వైరా) జి. మంజని (కల్లూరు), మహాలక్ష్మి (ఇల్లందు) 600 మీటర్ల పరుగు పందెం.. ప్రథమ,ద్వితీయ స్థానాలు వరుసగా టి.రెసోనా (వైరా) పి. స్రవంతి (కల్లూరు) జి మంజుని (కల్లూరు) టెన్నికాయిట్ పోటీల్లో.... ప్రథమ స్థానం దానవాయిగూడెం ద్వితీయ స్థానం వైరా చదరంగ పోటీలో.... ప్రథమ ద్వితీయ బహుమతులు వరుసగా జి హర్షిత( అదవి



మల్లెల) ఎన్ షణ్ముఖ (ఎర్రుపాలెం) జె. శ్రీకళ (నేలకొండపల్లి) క్యారమ్స్ డబుల్స్‌ల్లో.. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా టి. దైవన్య- విద్య శ్రీ (నేలకొండపల్లి), ఆర్. స్వర్ణ - మనస్వి శ్రీ జోష్ణ (కూసుమంచి) జి. వెన్నెల - బి ఉదయశ్రీ (టేకులపల్లి) ఓవరాల్ ఇన్చార్జ్ కె శ్రీదేవి ఆధ్వర్యంలో అండర్ 14 17 19 విభాగాల్లో ఫైనల్ మ్యాచ్ లు జరుగునున్నాయి బుధవారం జరిగిన ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో బోస్, శ్రీలత రంగారావు రామ్మోహన్ టి సాయి కిరణ్ సంజీవరెడ్డి రాజేశ్వరరావు వైస్ ప్రిన్సిపల్ శివకుమారి కె.ప్రమీల,బాలరాజు,షాహబాన,తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం పలు క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ముఖ్యఅతిదులుగా మహబూబాబాద్ జిల్లా దాట్ల స్పెషల్ ఆఫీస్ కొమ్మవరపు కృష్ణయ్య, ఖమ్మం డిగ్రీకాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇనపనూరి కిరణ్ కుమార్ విద్యార్థులకు మెడల్స్,సర్టిఫికెట్స్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ బి.సమత ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# సీనియర్ ఎన్టీఆర్ కంటే చంద్రబాబే గొప్ప నటుడు

## - పదవి కోసం ఎంతటికైనా తెగిస్తాడు - గతంలో ప్రభుత్వాన్ని కూల్చటానికి ఎన్నో కుట్రలు చేశాడు



**అమరావతి, నవంబర్ 13 (ది క్రైమ్ న్యూస్):** సీనియర్ ఎన్టీఆర్ కంటే చంద్రబాబే గొప్ప నటుడని, పదవి కోసం ఎంతటికైనా దిగజారుతాడని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. జగన్ ప్రభుత్వం ఫెయిల్ కావాలని ఎన్నికలకు రెండు సంవత్సరాల ముందు నుంచే అంతర్జాతీయ అంశంగా వైసీపీ పాలనపై చంద్రబాబు తప్పుడు ప్రచారం చేశారని వైఎస్ జగన్ ఆరోపించారు. ఈ విషయంలో ఎన్టీఆర్ నటన కంటే చంద్రబాబు నటన మాములుగా లేదని విమర్శించారు. తాడేపల్లి నివాసం నుంచి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ డ్రామా బడ్జెట్ అని వ్యాఖ్యనించారు. కూటమి ప్రభుత్వం మోసాలు, అబద్ధాలు బయటకు వస్తాయనే ఇంతకాలం బడ్జెట్ పెట్టలేదని విమర్శించారు. అంతేకాకుండా ఇచ్చిన హామీలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని పేర్కొన్నారు. ప్రజలను మభ్యపెట్టే విధంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని, గవర్నర్ ప్రసంగంలోనూ అబద్ధాలు చెప్పించారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ పాలనపై చంద్రబాబు ఆర్గనైజ్డ్ క్రిమినల్స్‌లా దుష్ప్రచారం చేశారని విమర్శించారు. రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్లని, రూ. 12 లక్షల కోట్లని, రూ. 14 లక్షల కోట్లు అప్పులంటూ తప్పుడు ప్రచారం చేశారని దుయ్యబట్టారు. చివరకు రూ. 6 లక్షల 46 వేల కోట్లు చేసిందని బడ్జెట్‌లో పొందుపరచారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం కేవలం రూ. 3.13 లక్షల కోట్లు మాత్రమే అప్పు చేసిందని తెలిపారు. ఆర్థిక వ్యవస్థనూ వైసీపీ హయాంలో సక్రమంగా నిర్వహించామని వెల్లడించారు. చంద్రబాబు హయాంలో అప్పులు 19శాతం పెరిగితే మా హయాంలో 15శాతం అప్పులు పెరిగాయని వివరించారు. ఆర్థిక క్రమశిక్షణ పాటించినందుకు మాకు అవార్డు ఇవ్వాలని, రెండు సంవత్సరాలు కోవిడ్ ఉన్నప్పటికీ చంద్రబాబు కన్న బెటర్ పాలన అందించామని పేర్కొన్నారు. 2014-19 వరకు చంద్రబాబు పాలనలో 42,183 కోట్లు బకాయి పెట్టిపోగా వైసీపీ వాటిని చెల్లించిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం దోచుకోవడమే పనిగా పెట్టుకుందని వైఎస్ జగన్ ఆరోపించారు.

# సిరిసేడులో ప్రతి ఆదివారం వారసంత

## - ఈ నెల 17న ప్రారంభం కానున్న అంగడి
## - గ్రామపంచాయతీకి ఎలాంటి డబ్బులు చెల్లించవలసిన అవసరం లేదు.... - కార్యదర్శి శ్రీనివాస్



**ఇల్లందకుంట నవంబర్13 (ది క్రైమ్ న్యూస్):** ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలోని బస్టాండ్ కూడలిలో ప్రతి ఆదివారం సాయంత్రం వారసంత నిర్వహించబడునని గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ ప్రజల వినతి మేరకు గ్రామంలో ప్రతి ఆదివారం వారసంత నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ వారసంతలో షాపులను ఏర్పాటు చేసే వ్యాపారస్తులు గ్రామపంచాయతీకి ఎలాంటి డబ్బులు చెల్లించవలసిన అవసరం లేదని, ప్రస్తుతం పాలకమండలి లేని కారణంగా కేవలం వారసంత నిర్వహించుకోవడానికి గ్రామపంచాయతీ నుంచి అనుమతి ఇస్తున్నట్లు తెలిపారు..దీనితో సిరిసేడుకి చుట్టుపక్కల ఉన్న 10 గ్రామాల ప్రజలకు వారసంత అందుబాటులోకి వస్తుందన్నారు.వారసంతను అందుబాటులోకి తేవడంతో ఈ ప్రాంత ప్రజలకు అన్నిరకాల సేవలు అందుబాటులోకి వస్తాయని వారు అన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వారసంతకు వచ్చే వ్యాపారులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని,వ్యాపారస్తులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని ప్రజలకు అవసరమైన అన్ని రకాల నిత్యవసర సరుకులు కూరగాయలు ఏర్పాటు చేయాలని సూచించారు.

# బొమ్మ తుపాకీతో బెదిరించిన దుండగులపై కేసు నమోదు



**లక్షెట్టిపేట, (ది క్రైమ్ న్యూస్):** పట్టణంలోని ఉత్కూర్ సమీపంలో మెరుగు లక్ష్మీరాజం అనే వ్యక్తిని ఈనెల 10వ తారీకు రాత్రి ఇద్దరు గుర్తు తెలివని దుండగులు బొమ్మ తుపాకీ తో బెదిరించారు. ఎస్సై సతీష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మెరుగు లక్ష్మీరాజం అనే వ్యక్తి కరీంనగర్ చౌరస్తాలోని మారుతి వైన్స్ లో క్యాషియర్ గా పనిచేసేవాడు. ఆదివారం రాత్రి 10.30నిమిషాలకు పని ముగించుకొని ఉత్కూర్ చౌరస్తాలో ఉండే తన యజమానికి డబ్బులు అప్పజెప్పడం కోసం బైక్ పై వచ్చి ఇంటి ముందు బండి అపగానే ముసుగు ధరించిన ఇద్దరు వక్తులు వచ్చి వెనకాల బొమ్మ తుపాకీ పెట్టి బెదిరించగా బాధితుడు అరిస్తూ ఓనర్ ఇంట్లోకి పరిగెత్తడంతో దుండగులు పారిపోయారని తెలిపారు. బాధితుడు పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

# బాలికపై సర్పంచ్ అత్యాచారం

**అమరావతి, నవంబర్ 13 (ది క్రైమ్ న్యూస్):** ఏపీలోని కర్నూలు జిల్లాలో దారుణం జరిగింది. 8వ తరగతి చదువుతున్న బాలికపై గ్రామ ప్రథమ పౌరుడు సర్పంచ్‌తోపాటు మరో ఇద్దరు అత్యాచారానికి ఒడిగట్టారు. జిల్లాలోని కోసిగి మండలం కడదొడ్డిలో ఇంట్లో నిద్రిస్తున్న బాలికపై సర్పంచ్ హుసేనితో పాటు మరో ఇద్దరు అత్యాచార యత్నం చేశారు. బాలిక, ఆమె తాత కేకలు వేయడంతో ఆ ముగ్గురు అక్కడి నుంచి పారిపోయారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు సర్పంచ్, మరో ఇద్దరు నిందితులపై పోక్సో కేసు నమోదు చేశారు. నిందితులు పరారీలో ఉన్నారని పోలీసులు వెల్లడించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని గ్రామస్థులు ఆందోళన నిర్వహించారు.

# అనుచిత పోస్టులు పెట్టిస్తున్న లోకేశ్‌పై చర్యలు తీసుకోరా..?

## వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు



**అమరావతి, నవంబర్ 13 (ది క్రైమ్ న్యూస్):** వైసీపీ నాయకులపై అనుచిత పోస్టులు పెట్టిస్తున్న మంత్రి లోకేష్‌పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ప్రశ్నించారు. గుంటూరు జిల్లాలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏడాది క్రితం టీడీపీ చేసిన ఫిర్యాదుపై ఇప్పుడు అరెస్టులు చేయడం దారుణమని అన్నారు. వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ కుటుంబ సభ్యులపై, నాయకులపై అసభ్యకరంగా పోస్టులు పెట్టారని ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. మీకో న్యాయం. మాకో న్యాయమా అంటూ నిలదీశారు. తప్పుడు కేసులతో భయపెట్టాలని చూస్తున్నాయని, ఎప్పటికైనా తప్పుడుకేసులు కోర్టులో రుజువు కావని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తప్పులు మీద తప్పుడు చేస్తున్నారని విమర్శించారు. నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాల్సిన పోలీసులు నలిగిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులపై మీద కేసులు నమోదు చేయకపోతే ప్రభుత్వం నుంచి ఒత్తిళ్లకు గురవుతున్నారని, మరోవైపు వైసీపీ రానున్న సమయంలో అధికారంలో వస్తే తమ పరిస్థితి ఏమిటని భయపడుతున్నారని అంబటి వెల్లడించారు. వైసీపీ సోషల్ మీడియాను అణిచివేసి టీడీపీకి ఉన్న సోషల్ మీడియాను రైజ్ చేయడానికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.

# మంథని ఎమ్మెల్యే దగాకోరు మోసగాడు

## - నేషనల్ హైవే నిర్వాసితులకు అన్యాయం చేస్తుండ్లు - నాడు రూ.25లక్షల పరిహారం ఇవ్వాలని పీఎం లేఖ రాసిన ఎమ్మెల్యే - అధికారంలోకి వచ్చినంక ఆ ఊసే ఎత్తడం లేదు - భూనిర్వాసితులకు రూ.50లక్షల పరిహారం ఇప్పించాలి - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అబద్దాలు మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చిన మంథని ఎమ్మెల్యే దగాకోరు మోసగాడు అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. బుధవారం పెద్దపల్లి జిల్లా భీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేషనల్ హైవేలో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు రూ.25లక్షల పరిహారం ఇవ్వాలని 2023లో ప్రధాన మంత్రికి, ముఖ్యమంత్రికి లేఖ రాశారని ఆయన గుర్తు చేశారు. నేషనల్ హైవే నిర్మాణంలో నియోజకవర్గంలో వందల ఎకరాల్లో భూములు పోతున్నాయని, అందులో మంథని మండలం పుట్టపాక ప్రధాన రహదారి పక్కనే ఉన్న భూములకు ప్రస్తుతం కోటి రూపాయల విలువ ఉందన్నారు.ఈ క్రమంలో మంథని ఎమ్మెల్యే రూ.25లక్షలు పరిహారం ఇవ్వాలని లేఖ రాసి పత్రికల్లో వేయించుకున్నాడని అన్నారు.అయితే ప్రధాన మంత్రికి రాసిన లేఖ తెలుగులో రాయడం విడ్డూరంగా ఉందని, కేంద్రానికి ఎవరైనా లేఖ రాస్తే తెలుగులో రాస్తారా అని ఆయన విమర్శించారు. ప్రజలను మభ్యపెట్టి మోసం చేయడానికి ఇలా చేశాడని, అయినా ఆయన ఉన్నత విద్యావంతుడని, మేధావి అంటూ గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనే ఉందని, మంథని ఎమ్మెల్యే మంత్రి హొదాలో ఉండి కూడా ఇప్పటి వరకు నేషనల్ హైవే నిర్వాసితులకు న్యాయం చేయాలనే ఆలోచన చేయలేదన్నారు. కనీసం కలెక్టర్‌తో చర్చించి నిర్వాసితులకు ఎలా చేస్తే న్యాయం జరుగుతుందని సమీక్ష చేయలేదన్నారు. తమకు ఎదో మేలు చేస్తారని ఓట్లు వేసి ఉన్నతపదవి అప్పగించిన ప్రజలకు ఏం చేశాడని ఆలోచన చేయాలన్నారు. భూసేకరణ విషయంలోనే నిర్వాసితులకు న్యాయం జరుగకపోవడంతో కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో జిల్లా కలెక్టర్, అధికారులపై ప్రజలు ఎదురుతిరిగారని అన్నారు. లగచర్ల సంఘటనలో కుట్ర జరిగిందని, ఎవరిని వదిలిపెట్టమని ప్రకటనలు చేయడం కాదని, నిర్వాసితులకు న్యాయం చేయాలనే ఆలోచన చేయాలని ఆయన హితవు పలికారు. లగచర్ల ఘటనలో అందరిపై కేసులు పెడుతామని అంటున్నారని, అసలు కేసులు పెట్టాల్సి వస్తే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులపై పెట్టలన్నారు. నాటినుంచి నేటి వరకుప్రజలను మోసం చేసి దగా చేసిన కాంగ్రెస్ నాయకులపై చీటింగ్ 420 కేసు పెట్టాలని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ సైతం నేషనల్ హైవే నిర్మాణ విషయంలో నిర్వాసితులకు న్యాయం చేసేలా చూడాలని, ఎమ్మెల్యే చెప్పినట్లు చేస్తామని ఆయన మాటలు వింటే ప్రజల తిరుగుబాటు తప్పదన్నారు. ఆనాడు నిర్వాసితులకు రూ.25లక్షల పరిహారం ఇవ్వాలని లేఖ రాస్తే ప్రజల నమ్మారని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈనాడు అది మన పరిధిలో లేదు కేంద్రం పరిధిలో ఉందంటూ దాటవేస్తున్నాడని, పరిహారంలో కూడా ఎంతో మంది కాంగ్రెస్ వాళ్లు ఉన్నారని ఆయన



వివరించారు. ఇప్పటికైనా అధికారులు నేషనల్ హైవే నిర్వాసితులకు ముందుగా మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించి ఫీల్డ్‌లోకి రావాలన్నారు. అలాగే మంథని ఎమ్మెల్యేకు చిత్తశుద్ది ఉంటే నిర్వాసితులకు ఎకరాకు రూ.50లక్షలు ఇప్పించాలని, అలాగే ఇండ్లకు సైతం సరైన కొలతలు తీసి నష్టపరిహారం ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గుజ్జుల రాజిరెడ్డి, అత్తె చంద్రమౌళి, ప్రకాష్ రెడ్డి, నూనె కుమార్, సుదాటి రవీందర్ రావు, కాపుర బోయిన భాస్కర్, పెగడ శ్రీనివాస్, రొడ్డ శ్రీనివాస్, మధు తదితరులు ఉన్నారు

# కోచింగ్ సెంటర్ల అతిప్రచారానికి అడ్డుకట్ట

- వందకువందశాతం ఫలితాల ప్రకటనలకు చెక్
- ఎవరివో ఫోటోలు పెట్టి తమ ర్యాంకర్లు అంటే కుదరదు
- ఇష్టం వచ్చినట్లు ప్రకటనలు ఇస్తే అంతే సంగతలు
- తాజాగా మార్గదర్శకాలు జారీ చేసిన కేంద్రం

**న్యూఢిల్లీ, నవంబర్13,(ది క్రైమ్ న్యూస్):** వివిధ పోటీ పరీక్షలకు విద్యార్థులకు శిక్షణనిచ్చే కోచింగ్ సెంటర్లు తప్పుడు ప్రకటనలు చేయకుంటా కేంద్రం ఆంక్షలు విధించింది. గతంలో ర్యాంకులు సాధించిన వారి ఫోటోలను కూడా పెట్టి ప్రకటనలు ఇవ్వరాదని హెచ్చరించింది. కోచింగ్ కేంద్రాలు చేసే 100 శాతం జాబ్ గ్యారెంటీ, 100 శాతం సెలెక్షన్ వంటి తప్పుడు ప్రకటనలను నియంత్రించేందుకు కేంద్రం నూతన మార్గదర్శకాలు జారీ చేసింది. కోచింగ్ సెంటర్ల అతి ప్రచారాలకు అడ్డుకట్ట వేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. 'మా కోచింగ్ సెంటర్లో కోచింగ్ తీసుకుంటే వందశాతం జాబ్ సెక్యూరిటీ ఇస్తాం.. నూటికి నూరు శాతం జాబ్ గ్యారంటీ' ఇలాంటి ప్రకటనలు ఇకపై కనిపించకూడదని కోచింగ్ సెంటర్లను కేంద్రం హెచ్చరించింది. ఇలాంటి మోసపూరిత, అవాస్తవ ప్రకటనలతో కోచింగ్ సెంటర్లు అభ్యర్థులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న కోచింగ్ సెంటర్లకు కేంద్రం బుధవారం కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ విషయంలో కేంద్ర వినియోగదారుల భద్రత సంస్థకు అనేక ఫిర్యాదులు వస్తుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. 'తమ సక్సెస్ రేటు, సివిల్స్‌లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు తీసుకున్న కోర్సులు మొదలైన విషయాల గురించి కోచింగ్ సెంటర్లు ఉద్దేశపూర్వకంగా విద్యార్థుల నుంచి కొంత సమాచారాన్ని దాస్తుండడం గమనించినట్లు కేంద్రం వెల్లడించంది. ఇలా విద్యార్థులను తప్పుదోవ పట్టించే విషాయలను అంగీకరించబోమని అన్నారు. అందువల్ల వాటి నిర్వాహకుల కోసం పలు మార్గదర్శకాలు రూపొందించామని వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే వెల్లడించారు. కోచింగ్ సెంటర్లకు ప్రభుత్వం వ్యతిరేకం కాదని, అయితే ప్రకటనలనేవి వినియోగదారుల హక్కులను దెబ్బతీయకూడదని ఆమె అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటికి ఇప్పటికే జరిమానాలు విధించామని తెలిపారు. ప్రస్తుతం కేంద్రం రూపొందించిన మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారికి వినియోగదారుల రక్షణ చట్టం కింద పెద్ద మొత్తంలో జరిమానా విధిస్తామని అధికారులు పేర్కొన్నారు. కోచింగ్ సెంటర్లు అందించే కోర్సులు, వాటి వ్యవధికి సంబంధించి తప్పుడు ప్రకటనలు చేయకూడదన్నారు. అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికైన తర్వాత వారి రాతపూర్వక అనుమతి లేకుండా కోచింగ్ సెంటర్‌లు అభ్యర్థుల పేర్లు, ఫొటోలు ఉపయోగించకూడదని తెలపింది. కోర్సుల గురించి ముఖ్యమైన సమాచారాన్ని బహిర్గతం చేయాలని పేర్కొంది. అయితే చాలా మంది యూపీఎస్సీ అభ్యర్థులు సొంతంగా చదువుకొని ప్రిలిమ్స్, మెయిన్స్ క్లియర్ చేసి, కేవలం ఇంటర్వ్యూలకు మాత్రమే కోచింగ్ తీసుకుంటారు. అటువంటి విషయాలను కోచింగ్ సెంటర్లు బహిరంగంగా తెలియ జేయాలని సూచించింది. ఉద్యోగాలకు ఎన్నికైన అభ్యర్థులు తమ వద్ద ఏ కోర్సులో శిక్షణ తీసుకున్నారో తెలియజే యాలన్నారు. చట్టబద్ధంగా అనుమతి తీసుకున్న భవనాల్లో మాత్రమే కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలి. అభ్యర్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, భద్రత కల్పించాల్సి ఉంటుంది.

# గ్రామ వార్డు మహిళా కార్యదర్శులపై అసెంబ్లీలో చర్చ

## గతంలో నిబంధనలకు విరుద్దంగా పోలీసు డ్యూటీ ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన హోంమంత్రి అనిత



**అమరావతి,నవంబర్13(ది క్రైమ్ న్యూస్):** రెండో రోజు ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో సభ మొదలైన వెంటనే స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ వార్డు మహిళా కార్యదర్శులపై అసెంబ్లీలో చర్చ జరిగింది. మహిళా కార్యదర్శులు విధి నిర్వహణలో స్పష్టత ఇవ్వాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ కోరారు. వారికి జాబ్ చార్ట్‌పై స్పష్టత ఇవ్వాలని ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, మాధవి రెడ్డి కోరారు. ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు హోంమంత్రి వంగలపూడి అనిత సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వం చేసిన అనాలోచిత చర్య వల్ల ఈ పరిస్థితి వచ్చిందన్నారు. గ్రామ మహిళా కార్యదర్శులకు పోలీస్ డ్రెస్ ఇవ్వాలని వైసీపీ వాళ్ళు చూశారని తెలిపారు. ఎన్‌బీడబ్ల్యూలను ఇంప్లిమెంట్ చేయాలని మహిళా కార్యదర్శులను పంపారన్నారు. వీళ్ళకు నిబంధనలకు విరుద్ధంగా అన్ని రకాల పోలీస్ డ్యూటీలు ఇచ్చారని.. దీనిపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని హోంమంత్రి అనిత సమాధానం ఇచ్చారు.అంతకు ముందుకు ప్రశ్నత్తరాల్లో భాగంగా చింతలపూడి ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్ట్ పురోగతిపై ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ప్రశ్నించారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పక్కన పెట్టిందన్నారు. చింతలపూడి ఎత్తిపోతల ఆరు సంవత్సరాలకు ముందు పెట్టిన మొటార్లు నిరుపయోగంగా ఉన్నాయన్నారు. వీటిని వినియోగానికి తేవడానికి రూ.2000 కోట్లు ఖర్చు చేస్తే సాధ్యమవుతోందని వెల్లడించారు. దీనిపై మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానమిస్తూ.. నాలుగు జిల్లాలకు సాగు తాగు నీరు అందించేందుకు చింతలపూడి ఎత్తిపోతలను ప్రారంభించారని తెలిపారు. తెలుగుదేశం హయాంలో రూ.3038 కోట్లు ఖర్చు చేసి 40 శాతం పనులు పూర్తిచేశారన్నారు. అయితే 2019-24లో కేవలం రూ.760 కోట్లు ఖర్చు చేసి కేవలం 5 శాతం పనులను మాత్రమే పూర్తయ్యాయన్నారు. చింతలపూడి ఎత్తిపోతల ఆలస్యానికి గత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ప్రస్తుతం సభలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి.

# జమ్ముకశ్మీర్ పెరుగుతున్న ఉగ్ర కార్యకలాపాలు

## స్థానికుల నుంచి సహకారం అందుతుందని సైనికుల అంచనా

## భద్రత కట్టుదిట్టం చేసిన అధికారులు

**జమ్ముకశ్మీర్, నవంబర్ 13 :** జమ్మూ కశ్మీర్‌లో విదేశీ ఉగ్రవాదులు పెద్ద ఎత్తున కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఉగ్రవాదుల కార్యకలాపాలతో పాటు రిక్రూట్‌మెంట్‌లు నిర్వహించే పద్ధతుల్లో సైతం మార్పులు కనిపిస్తున్నది. సరిహద్దుల్లోకి చొరబడడం మాని అంతర్గత ప్రాంతాల్లో దాక్కొని దాడులకు తెగబడుతున్నారు. ఉగ్రవాదులకు స్థానికంగా తక్కువ మంది మాత్రమే సహకారం అందిస్తున్నట్లుగా సైన్యం వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రస్తుతం జమ్మూ కశ్మీర్‌లో 119 మంది ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నారని నిఘా వర్గాలు పేర్కొంటున్నాయి. ఇందులో 79 మంది పీర్ పంజాల్‌లో ఉన్నారు. 18 మంది స్థానికులు, 61 మంది పాకిస్థానీ ఉగ్రవాదులు ఉన్నట్లు అంచనా. పీర్ పంజాల్‌కు దక్షిణాన 40 మంది ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నారు. ఇందులో 34 మంది పాకిస్థానీలు కాగా.. ఆరుగురు స్థానిక ఉగ్రవాదులు ఉన్నారు. సమాచారం మేరకు.. ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటివరకు 25 ఉగ్రవాద ఘటనలు రికార్డయ్యాయి. ఈ ఘటనల్లో 24 మంది జవాన్లు అమరులయ్యారు. గతేడాది ఈ సంఖ్య 27గా ఉన్నది. ఈ ఏడాది 61 మంది ఉగ్రవాదులు హతమవగా.. ఇందులో ఇంటీరియర్‌లో 45 మంది.. నియంత్రణ రేఖ వద్ద 16 మంది మరణించారు. ఇందులో 21 మంది పాక్ ఉగ్రవాదులు ఉన్నారు. ఇక నార్తర్న్ కమాండ్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఎంవీ సుచీంద్ర కుమార్ వైట్ నైట్ కార్ప్స్‌ని సందర్శించారు. సైనిక సన్నద్ధతపై సమీక్షించారు. అప్రమత్తంగా ఉంటూ ఉగ్రవాదుల కోసం ఆపరేషన్ ముమ్మరం చేయాలని భద్రతా బలగాలను ఆదేశించారు. ఉగ్రవాదుల ఆచూకీ కోసం సైన్యంద ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహిస్తూ వస్తోన్నది. ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల్లో వృత్తి నైపుణ్యం, అప్రమత్తత పాటించాలని నార్తర్న్ కమాండ్ చీఫ్ ఆర్మీని కోరినట్లు ఆర్మీ సోషల్ మీడియా ద్వారా పేర్కొంది. ఈ ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడేందుకు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా.. ఆదివారం కిష్త్వార్‌లోని కేష్వాన్ అడవుల్లో ఉగ్రవాదులతో ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో ఆర్మీ స్పెషల్ ఫోర్సెస్‌కు చెందిన జేసీఓ రాకేశ్‌కుమార్ వీరమరణం పొందిన విషయం తెలిసిందే. అలాగే, మరో ముగ్గురు సైనికులు గాయపడ్డారు.

# అమరావతిలోనే హెచ్ఆర్‌సీ, లోకాయుక్త

## హైకోర్టుకు తెలిపిన ఎపి ప్రభుత్వం

**అమరావతి,నవంబర్13(ది క్రైమ్ న్యూస్):** హెచ్ఆర్‌సీ, లోకాయుక్త కమిషన్‌ను అమరావతిలోనే ఉంచుతామని ఎపి ప్రభుత్వం స్పష్టం చేసింది. హెచ్ఆర్‌సీ, లోకాయుక్త కమిషన్ తరలింపుపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. అందుకు వీలుగా చట్టసవరణ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. తదుపరి విచారణను హైకోర్టు మూడు నెలలకు వాయిదా వేసింది. హెచ్ఆర్‌సీ, లోకాయుక్త కమిషన్ తరలింపుపై మద్దిపాటి శైలజ, ఏపీ సివిల్ లిబర్టీస్ అసోసియేషన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ తరఫున న్యాయవాది నర్రా శ్రీనివాసరావు వాదనలు వినిపించారు.

# కోల్‌కతాలో భారీ అగ్ని ప్రమాదం



**కోల్‌కతా, నవంబర్ 13:** పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని సంధ్యా బజార్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఉన్నట్టుండి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దాంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు, ఫైర్ ఫైటర్స్ ఫైరింజన్‌ల సాయంతో మంటలను అర్పుతున్నారు. మంటలను ఆర్పేందుకు మొత్తం ఆరు ఫైరింజన్‌లను వినియోగిస్తున్నారు. సంధ్యాబజార్‌లో వరుసగా దుకాణ సముదాయాలు ఉంటాయని, ఒక దుకాణంలో చెలరేగిన మంటలు క్రమంగా పక్కనున్న దుకాణాలకు విస్తరించాయని స్థానిక అధికారులు తెలిపారు. ప్రమాదానికి విద్యుత్ షార్ట్ సర్క్యూటే కారణమై ఉంటుందని చెప్పారు. ప్రమాదానికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందన్నారు. పోలీసులు,అగ్నిమాపకసిబ్బందిమంటలనుఆర్పుతున్నదృశ్యాలను చూడవచ్చు.

# బుల్డోజర్ ఇప్పుడు గ్యారేజ్‌లో ఉంటుంది

## సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్



**లక్నో, నవంబర్ 13 :** బుల్డోజర్ ఇప్పుడు గ్యారేజ్‌లో ఉంటుందని ఉత్తరప్రదేశ్‌కు చెందిన సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ అన్నారు. 'బుల్డోజర్ న్యాయం'పై సుప్రీంకోర్టు తీర్పును ఆయన స్వాగతించారు. ఇకపై పేదల ఇళ్లను కూల్చివేయలేరంటూ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వంపై మండిపడ్డారు. నవంబర్ 20న ఉప ఎన్నికలు జరుగనున్న కాన్పూర్‌లోని సిసామావు అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన ర్యాలీలో అఖిలేష్ యాదవ్ మాట్లాడారు. 'సుప్రీంకోర్టు ఏం చెప్పిందో మీకు తెలిసి ఉండాలి. ఈ ప్రభుత్వానికి ప్రతీకగా మారిన బుల్డోజర్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యానించింది. ఈ తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టుకు ధన్యవాదాలు' అని అన్నారు. కాగా, ఇళ్లు కూలగొట్టే వారి నుంచి ఏమి ఆశించాలి? అని అఖిలేష్ యాదవ్ ప్రశ్నించారు. 'ఇప్పుడు వారి బుల్డోజర్ గ్యారేజ్‌లో ఉంటుంది. పేదల ఇల్లు ధ్వంసం చేయలేరు' అని అన్నారు. సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొన్న కవి ప్రదీప్ పంక్తులను కూడా అఖిలేష్ యాదవ్ ప్రస్తావించారు. 'ప్రతి ఒక్కరూ ఇంటి కోసం కలలు కంటారు. ఆ ఇంటి కల నెరవేర్చుకోవాలని ప్రతి వ్యక్తి కోరుకుంటాడు' అని అన్నారు. సీఎం యోగి ప్రభుత్వంపై ఇంతకంటే బలమైన విమర్శలు ఉండబోవని మండిపడ్డారు.

# రాజకీయం కోసం దాడులు సరికాదు

## మమ్ములను బలిపశువులు చేయకండి

## ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ మారం

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** రాజకీయాలు చేసుకోండి.. కానీ ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేయకండని రాజకీయ నాయకులకు ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ విజ్ఞప్తి చేశారు. వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్, అధికారులపై జరిగిన దాడి ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. విధి నిర్వహణలో భాగంగా వెళ్లిన అధికారులపై దాడి చేయడం బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బండలు.. కర్రలతో దాడి చేశారని.. తెలంగాణ ఉద్యమం సమయంలో కూడా ఇలాంటి దాడులు జరగలేదని అన్నారు.కులగణన చేసే సమయంలో కూడా అధికారులు, సిబ్బందిపై మాటలతో దాడి చేస్తున్నారని.. ఇది మంచి పద్దతి కాదన్నారు. లగచర్లలో కలెక్టర్‌పై దాడి జరిగితే ఐఏఎస్ సంఘాలు ఖండించలేదని.. ఉద్యోగ సంఘాల నేతలుగా మేం ఆ దాడిని ఖండిస్తున్నామన్నారు. కలెక్టర్, అధికారులపై దాడిచేసిన వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. భౌతిక దాడులతో విధి నిర్వహణ సమయంలో మా స్వేచ్ఛను హరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లగచర్ల దాడి తర్వాత తెలంగాణాలో ఉద్యోగులు భయంతో పని చేస్తున్నారని అన్నారు. ఇప్పటివరకు భూసేకరణ జరగకుండా ఎక్కడైనా అభివృద్ధి జరిగిందా అని ఆయన ప్రశ్నించారు. లగచర్లలో మొన్నటి దాడి చూస్తే సిగ్గుగా ఉందని.. ఈ ఘటనతో తర్వాత ఒంటరిగా మహిళా వెళ్లి ఉద్యోగం చేస్తదా అని ప్రశ్నించారు. రాజకీయ నాయకులు జనాలను రెచ్చగొట్టకుండా.. చైతన్యపర్చాలని సూచించారు. లగచర్ల దాడికి నిరసనగా 2024, నవంబర్ 14వ తేదీన లంచ్ అవర్లో నిరసన వ్యక్తం చేస్తామని తెలిపారు.

# హోటళ్లలో మేయర్ ఆకస్మిక తనిఖీలు

## కుళ్లిన మాంసం వాడుతున్న మొఘల్ రెస్టారెంట్

## మేయర్ ఆదేశాలతో రెస్టారెంట్‌ను క్లోజ్ చేసిన అధికారులు

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** హైదరాబాద్‌లో పలు హోటళ్లను మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆకస్మిక తనిఖీలు చేశారు. కుళ్లిన మాంసాన్ని గుర్తించి హోటల్ యజమానులకు చీవాట్లు పెట్టారు.ఖైరతాబాద్, లక్డీకపూల్ ఏరియాలోని హోటల్స్, రెస్టారెంట్లు, కిచెన్లలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీ బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి ఖైరతాబాద్‌లోని మొఘల్ రెస్టారెంట్లో ఆహార పదార్థాల తయారినీ తనిఖీ చేసిన మేయర్.. కిచెన్ పూర్తిగా అపరిశుభ్రంగా ఉండటంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైనేజీ పక్కనే వంటచేస్తుండటంగమనించినమేయర్..రెస్టారెంట్ ఓనర్‌పై సీరియస్ అయ్యారు. కుళ్లిపోయిన నాన్ వెజ్ వాడుతున్నట్లు గుర్తించిన అధికారులు.. మేయర్ ఆదేశాల మేరకు మొఘల్ రెస్టారెంట్‌ను క్లోజ్ చేశారు. రెస్టారెంట్‌ను సీజ్ చేసిన అధికారులు కిచెన్‌లో ఫుడ్ శాంపిల్స్‌సేకరించిల్యాబ్‌కుపంపారు.కల్తీఆహారపదార్థాలతోప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా మేయర్, ఫుడ్ సేఫ్టీ అధికారులు హెచ్చరించారు.

# వ్యాపారం

# ఆ రంగాల్లో పెట్టుబడితో లాభాల పంట..

## దీర్ఘకాలిక పెట్టుబడితో రాబడికి హామీ

ప్రపంచంలో టెక్నాలజీ రంగం కొత్త పుంతలు తొక్కుతుంది. ముఖ్యంగా పెరిగిన టెక్నాలజీ కారణంగా కొత్త అవకాశాలు కూడా అందుబాటులోకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారుల ఆలోచనా విధానలు కూడా మారుతున్నాయి. ముఖ్యంగా కొత్త, అభివృద్ధి చెందుతున్న రంగాలలో పెట్టుబడి పెట్టడం లాభదాయకంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో భవిష్యత్‌లో మంచి రాబడినిచ్చే రంగాలపై పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతున్నారు. కాబట్టి పెరుగుతున్న టెక్నాలజీ నేపథ్యంలో ఏయే రంగాల్లో పెట్టుబడితో అధిక రాబడి ఆర్జించవచ్చో? ఓ సారి తెలుసుకుందాం. ఆర్టిఫిషియల్ టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్నందున ఈ రంగం అభివృద్ధికి పెట్టే పెట్టుబడి రాబోయే సంవత్సరాల్లో గణనీయమైన రాబడిని అందిస్తుంది. 2024 ప్రైవేట్ పెన్షన్ బేరోమీటర్ నివేదికలో క్యాపిటల్ గ్రూప్ విశ్లేషకులు పేర్కొన్న అనేక ప్రాంతాలలో ఏఐ ఒకటిగా. కొలంబియా థ్రెడ్‌నీడిల్, క్యాపిటల్ గ్రూప్‌ల సహకారంతో రూపొందించిన నివేదికలో కృత్రిమ మేధస్సు, ఆరోగ్య సంరక్షణ సేవలు, ప్రపంచ వాణిజ్య మార్పులు, వ్యవసాయంలో భవిష్యత్తు పెట్టుబడి ఎంపికలు ఉన్నాయి. రాబోయే సంవత్సరాల్లో ఏఐ అన్ని రంగాల్లో విస్తరిస్తుందని నిపుణులు భావిస్తున్నారు.



తయారీ లేదా ఆరోగ్య సంరక్షణలో అయినా ఏఐ ప్రతిచోటా ప్రత్యేక ముద్రను వేస్తుందని వివరిస్తున్నారు. అమెజాన్ వంటి పెద్ద కంపెనీలు ఏఐ పవర్డ్ రోబోట్‌లను తయారు చేస్తున్నాయి. ఇవి పనిని చాలా వేగంగా, సులభంగా చేస్తాయి. ఏఐ వల్ల ఉద్యోగాల్లోనూ పెద్ద సంక్షోభం ఏర్పడుతుందనేది వేరే విషయం. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, టాటా ఎల్క్సీ వంటి భారతదేశంలో ఏఐపై పని చేస్తున్నాయి.

ఆరోగ్య సంరక్షణ సేవల రంగం కూడా వేగంగా మారుతోంది. ఒక కొత్త సాంకేతికత సెల్ థెరపీ, దీనిలో కణాలు శరీరం వెలుపల మారుస్తారు. ముఖ్యంగా వ్యాధిని నయం చేయడానికి సెల్ థెరపీ కీలక పాత్ర పోషిస్తుంది. క్యాన్సర్, మధుమేహం వంటి వ్యాధుల చికిత్సను సులభతరం చేసే జీన్ సైలెన్సింగ్ వంటి సాంకేతికతలపై పరిశోధనలు జరుగుతున్నాయి. పెద్ద పెద్ద ఫార్మాస్యూటికల్ కంపెనీలు ఈ దిశగా పెద్దఎత్తున పెట్టుబడి పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ కంపెనీలలో పెట్టుబడి పెట్టడం దీర్ఘకాలికంగా మెరుగ్గా ఉంటుంది. కరోనా కాలం నుండి ప్రపంచవ్యాప్తంగా వస్తువుల సరఫరా పెద్ద మార్పులు వచ్చాయి. ప్రస్తుతం కంపెనీలు చైనాకు దూరంగా ఇతర దేశాలలో వస్తువులను తయారు చేయడం ప్రారంభించాయి. ఆగ్నేయాసియా, లాటిన్ అమెరికా దేశాలు దీని వల్ల లబ్ధి పొందుతున్నాయి. ఈ విషయంలో మెక్సికో ముందంజలో ఉంది. ముఖ్యంగా మంచి మౌలిక సదుపాయాల కారణంగా చైనాకు చెందిన కొన్ని కంపెనీలు భారతదేశంలో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించాయి. అలాగే వ్యవసాయ రంగంలో కొత్త టెక్నాలజీల సాయంతో రైతులు మరింత దిగుబడి సాధిస్తున్నారు. ప్రెసిషన్ అగ్రికల్చర్ అనే సాంకేతికతలో పంటల ప్రతి అవసరాన్ని పొలాల్లో సెన్సార్‌లను అమర్చడం ద్వారా గుర్తించడం ద్వారా పంట దిగుబడిని 30 శాతం వరకు పెంచడానికి సహాయపడుతుంది. దీంతోపాటు కొత్తరకం విత్తనాలను అభివృద్ధి చేసే పనులు కూడా కొనసాగుతున్నాయి. బేయర్ లాంటి కంపెనీలు ఈ రంగంలో ముందుకు సాగుతున్నాయి. ఇలాంటి కంపెనీల్లో పెట్టుబడితో పెట్టుబడిదారులు అధిక లాభాలను పొందవచ్చు.

# ఈ ఫండ్‌లో ఇన్వెస్ట్ చేస్తే కనకవర్షమే.. పెట్టుబడిదారులూ ఓ లుక్కేయండి..

దీర్ఘకాలంలో అధిక రాబడి పొందటానికి సమర్థవంతమైన, నమ్మకమైన పెట్టుబడి మార్గాలను ఎంపిక చేసుకోవడం చాలా ముఖ్యం. చాలామంది బ్యాంకుల్లోని ఫిక్స్ డ్ డిపాజిట్ పథకాలలో డబ్బులను పెట్టుబడి పెడతారు. నిర్ణీత కాలానికి వడ్డీతో పాటు అసలు తీసుకునే అవకాశం ఉంటుంది. వీటితో పాటు ఇటీవల మ్యూచువల్ ఫండ్స్ పై ప్రజలకు అవగాహన పెరిగింది. దీర్ఘకాలంలో అధిక రాబడి వచ్చే అవకాశం ఉండడమే దీనికి కారణం. అయితే వీటిలో పెట్టుబడి పెట్టే ముందు అనేక అంశాలను జాగ్రత్తగా పరిశీలించాలి. మెరుగైన రాబడి ఇస్తున్న ఫండ్ ను ఎంపిక చేసుకోవాలి. అప్పుడు మీ పెట్టుబడికి తగిన రాబడిని అందు కోగలుగుతారు. అలాంటి వాటిలో ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ అసెట్ అలోకేటర్ ఫండ్ ఒకటి. దీని ద్వారా మీరు ఎలా సంపదను పెంచుకోవచ్చో తెలుసుకుందాం. స్థిరమైన పెరుగుదల.. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ అసెట్ అలోకేటర్ ఫండ్ కొంతకాలంగా స్థిరమైన మెరుగుదలను కనబరుస్తోంది. దీర్ఘకాలంలో సంపద సృష్టించాలనుకునే వారికి చాలా మంచి ఎంపికగా మారింది. ఉదాహరణకు ఈ ఫండ్ లో 2003లో రూ. 1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే, ఈ రోజు ఆ డబ్బు రూ.11.13 లక్షలు అవుతుంది. దీని ద్వారా దాదాపు 12.39 శాతం వార్షిక రాబడి అందుతోంది. ఈ ఫండ్ గతేడాది కూడా లాభాలలో నడిచింది. రూ. 10 వేల పెట్టుబడిని రూ.14,819 చేసింది. ఐదేళ్లలో అదే మొత్తం రూ.19,971కి పెరుగుతుంది. అంటే మీ పెట్టుబడిని దాదాపు రెట్టింపు చేస్తుంది. ఫండ్ కేటాయింపులు.. ఈ ఫండ్ ప్రధానంగా స్టాక్ మార్కెట్, బంగారం, ఆస్తిలో మీ డబ్బును పెట్టుబడి పెడుతుంది. ఈ మూడు మార్గాల ద్వారా మీ రాబడి గణనీయంగా పెరుగుతుంది. తద్వారా దీర్ఘకాలంలో రాబడికి దోహదపడుతుంది. ఈ ఫండ్ తన పెట్టుబడులలో 35 నుంచి వంద శాతం వరకూ రుణ రహిత ఎంపికలకు కేటాయిస్తుంది. పెట్టుబడిదారులు లాభాలను పెంచుకుంటూ పన్నులపై ఆదా చేయడానికి వీలు కల్పిస్తుంది. 2024 బడ్జెట్లో ప్రవేశపెట్టిన మార్పుల కారణంగా దీర్ఘకాలిక మూలధన లాభాలపై 12.5 శాతం ఫ్లాట్ రేటుతో పన్ను విధిస్తున్నారు. దీని నుంచి పెట్టుబడిదారులు కనీసం 24 నెలల పాటు ఫండ్‌లో పెట్టుబడి పెట్టాలి. వడ్డీపై కూడా రాబడి.. మరో విషయం ఏమిటంటే కొనుగోలు చేసిన, మరొక పథకం నుంచి మారిన యూనిట్లను రీడీమ్ చేసినా, అలాట్‌మెంట్ చేసిన ఒక సంవత్సరంలోపు స్విచ్ చేసినా ఎటువంటి రుసుము లేకుండా 30 శాతం యూనిట్లను



విత్‌డ్రా చేసుకోవచ్చు. ఈ ఫీచర్ కారణంగా చాలా ఫ్లెక్సిబిలిటీ లభిస్తుంది. పెట్టుబడిదారులు అత్యవసర పరిస్థితుల్లో ఛార్జీలు లేకుండా తమ పెట్టుబడిలో కొంత భాగాన్ని యాక్సెస్ చేయడానికి వీలు కలుగుతుంది. ప్రధానంగా సమ్మేళనం వడ్డీ అనేది మునుపటి కాలాల నుంచి ప్రధాన, సేకరించిన వడ్డీ రెండింటిపై లెక్కిస్తారు. అంటే వడ్డీ అదనపు వడ్డీని సృష్టించడం మొదలు పెడుతుంది దీని వల్ల మీ పెట్టుబడి విపరీతంగా పెరిగే అవకాశం కలుగుతుంది. ఎంపికే కీలకం.. మార్కెట్లో వివిధ రకాల పెట్టుబడి మార్గాలు, అవకాశాలు ఉంటాయి. వాటిలో మీ ఆర్థిక లక్ష్యాలు, రిస్క్ టాలరెన్స్ కు అనుగుణంగా ఉండే వాటిని ఎంపిక చేసుకోవడం చాలా అవసరం. అదే మీ విజయానికి పునాది అని చెప్పవచ్చు. బలమైన రాబడిని అందించే ట్రాక్ రికార్డ్ ఉన్న మ్యూచువల్ ఫండ్‌లను అన్వేషించడం చాలా కీలకం.

## ఎరుపు రంగు కారు నంబర్ ప్లేట్ ఎవరు వినియోగిస్తారో తెలుసా? మీకు తెలియని ఎన్నో ఆసక్తికర విషయాలు




కారు ఉంటే దానికి నంబర్ ప్లేట్ తప్పక ఉంటుంది. 'మోటార్ వెహికల్ యాక్ట్ 1988' ప్రకారం ప్రతి వాహనం నంబర్ ప్లేట్‌పై స్థానిక కార్యాలయం జారీ చేసిన వాహనం రిజిస్ట్రేషన్ నంబర్ ఉంటుంది. కానీ ఈ నంబర్ ప్లేట్లన్నీ ఒకే రంగులో కాకుండా విభిన్న రంగులతో ఉంటాయి. ఒకటి నలుపు, మరొకటి పసుపు. అధికంగా కారులకు తెలుపు లేదా పసుపు రంగు ప్లేట్లు వాడతారని చాలా మందికి తెలుసు. అయితే మిగిలిన రంగుల అర్థం ఏమిటో తెలుసా? బ్లాక్ కలర్ నంబర్ ప్లేట్.. ఈ రకమైన బ్లాక్ కలర్ బోర్డ్‌లో వాహనం రిజిస్ట్రేషన్ నంబర్ పసుపు రంగులో ఉంటుంది. నలుపురంగు నంబర్ ప్లేట్లు ఉన్న కార్లను వ్యాపారం కోసం ఉపయోగిస్తారు. వీరు అద్దె కారును కొనుగోలు చేస్తే, అది నల్ల నంబర్ ప్లేట్‌తో వస్తుంది. ఈ ప్లేట్ సాధారణంగా లగ్జరీ హోటళ్లలో ఉపయోగిస్తుంటారు. అయితే బ్లాక్ నంబర్ ప్లేట్ ఉన్న వాహనాన్ని నడపడానికి డ్రైవర్ కమర్షియల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాల్సిన అవసరం లేదు. బ్లూ నంబర్ ప్లేట్లు.. విదేశీ దౌత్యవేత్తలను రవాణా చేయడానికి నీలం నంబర్ ప్లేట్‌లతో కూడిన వాహనాలు ఉపయోగిస్తారు. వాటిపై వివిధ రకాల కోడ్‌లు ఉంటాయి. ఈ కోడ్‌లు.. ఐక్యరాజ్యసమితి కోసం కాన్సులర్ కార్ప్స్ కోసం డిప్లొమాటిక్ కార్ప్స్ కోసం అని ఉంటాయి.రెడ్ నంబర్ ప్లేట్.. కార్యాలయం నుంచి శాశ్వత రిజిస్ట్రేషన్ నంబర్ వచ్చేంత వరకు మన దేశంలో జారీ చేసే తాత్కాలిక నంబర్ ప్లేటు ఇది. ఆ సంఖ్య సాధారణంగా రెడ్ కలర్ నంబర్ ప్లేట్ బోర్డుపై ఇస్తారు. కానీ ఇలాంటి తాత్కాలిక నంబర్లకు ఒక నెల మాత్రమే చెల్లుబాటు ఉంటుంది. అయితే ప్రతి రాష్ట్రానికి తాత్కాలిక నమోదుకు సంబంధించి దాని స్వంత నియమాలు ఉన్నాయి. చాలా రాష్ట్రాల్లో ఎరుపు నంబర్ ప్లేట్లు ఉన్న కార్లను రోడ్డుపైకి అనుమతించరు. గ్రీన్ నంబర్ ప్లేట్.. ఈ నంబర్ ప్లేట్ పూర్తిగా ఎలక్ట్రిక్ వాహనాలకు ఉపయోగిస్తారు. ఎలక్ట్రిక్ కార్లు, బైక్‌లు, ఈ-రిక్షాలు, బస్సులకు ఈ రంగు నంబర్ ప్లేట్‌లతో ఉంటాయి. దానిపై తెల్ల అక్షరాలతో కారు నంబర్ రాసి ఉంటుంది. పసుపు నంబర్ ప్లేట్.. ఈ నంబర్ ప్లేట్ అందరికీ సుపరిచితమే. ఈ రంగు నంబర్ ప్లేట్లు వాణిజ్య అవసరాల కోసం ఉపయోగించే వాహనాలపై ఉంటాయి. టాక్సీలు, ప్రైవేట్ క్యాబ్‌లు, ట్రక్కులు, బస్సులలో పసుపు రంగు నంబర్ ప్లేట్లు ఉంటాయి. కమర్షియల్ పర్మిట్ కలిగిన వాహనాలకు పసుపు రంగులో నంబర్ ప్లేట్ ఉంటుంది. వైట్ కలర్ నంబర్ ప్లేట్.. ఈ నంబర్ ప్లేట్ మనదేశంలో సర్వసాధారణం. వీటిపై నల్ల అక్షరాలతో వాహనం నంబర్ రాసి ఉంది. ఇటువంటి వాహనాలను వ్యక్తిగత అవసరాలకు మాత్రమే ఉపయోగిస్తారు. సాధారణంగా కారు కొనుగోలు చేసిన వారందరికీ ఈ బోర్డు వస్తుంది. పైకి బాణం ఉన్న నంబర్ ప్లేట్లు.. పైకి బాణం ఉన్న నంబర్ ప్లేట్లు రక్షణ సిబ్బంది, రక్షణ మంత్రిత్వ శాఖకు చెందినవి. వీటితో సంబంధం ఉన్న వ్యక్తులు మాత్రమే ఈ ప్రత్యేక నంబర్ ప్లేట్‌ని ఉపయోగించడానికి అనుమతిస్తారు. అశోక స్థంభం ఉన్న రెడ్ నంబర్ ప్లేట్లు.. ఈ రకమైన నంబర్ ప్లేట్‌లను సామాన్య ప్రజలు, మంత్రులు, అధికారులు ఉపయోగించడానికి వీలులేదు. భారత రాష్ట్రపతి,ప్రతి రాష్ట్ర గవర్నర్ కార్లకు మాత్రమే ఎరుపు రంగు నంబర్ ప్లేట్లు ఉంటాయి. తమ వాహనాలపై భారతీయ చిహ్నం అశోక స్తంభాన్ని ప్రదర్శించడం దీని ప్రత్యేకత.

## బైక్ ధరతో కారు కొనేయొచ్చు.. అది కూడా ఎలక్ట్రిక్, ఎంతంటే



కారు కొనుక్కోవాలని ప్రతీ ఒక్కరి కోరిక. మధ్య తరగతి ప్రజలు కూడా ఇటీవల కార్లను వినియోగిస్తున్నారు. బ్యాంకులు రుణాలు ఇస్తుండడం, సెకండ్ హ్యాండ్ కార్ల మార్కెట్ కూడా పెరగడంతో చాలా మంది కార్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అయితే ఇప్పటికీ చాలా మంది ధర, మెయింటెనెన్స్‌కు భయపడి కారు కొనుగోలు చేయడానికి వెనుకడుగు వేస్తుంటారు. అయితే ఒక హై ఎండ్ బైక్ ధరలో కారు వస్తే ఎలా ఉంటుంది. అది కూడా ఒక ఎలక్ట్రిక్. దీనిని నిజం చూసి చూపించింది ఇండోర్ రాష్ట్రానికి చెందిన వింగ్స్ ఈవీ అనే భారీ ఆటోమొబైల్ కంపెనీ. కేవలం రూ. 2 లక్షలకే ఒక బుల్లి ఎలక్ట్రిక్ కారును పరిచయం చేసింది. రాబిన్ ఈవీ పేరుతో తీసుకొస్తున్న ఈ కారును జీరో పొల్యూషన్‌తో పాటు తక్కువ ధరలో తీసుకురావడం విశేషం. ఒక పెద్ద సైజ్ బైక్‌ను పోలి ఉన్న ఈ కారు ప్రీ బుకింగ్స్ మొదలయ్యాయి. రూ. 5 వేలు ముందస్తుగా చెల్లించి కారును బుక్ చేసుకోవచ్చు. తొలి ఏడాదిలో 3 వేల యూనిట్స్ ని విక్రయించాలన్న లక్ష్యంతో కంపెనీ ఉంది. బెంగళూరులో ఇప్పటికే 300కిపైగా టెస్ట్ డ్రైవ్‌లను నిర్వహించారు. తొలికారును 2025లో లాంచ్ చేయనున్నారు. చెన్నై, హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లో తొలుత వీటిని అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇక ధర తక్కువ అని ఫీచర్ల విషయంలో ఎలాంటి రాజీ పడాల్సిన పనిలేదు. ఈ కారు బేస్ వేరియంట్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 65 కి.మీ రేంజ్ ఇస్తుంది. టాప్ వేరియంట్ విషయానికొస్తే సింగిల్ ఛార్జ్‌తో ఏకంగా 90 కి.మీలు దూసుకెళ్లొచ్చు. రోజూ ఆఫీసుతో పాటు ఇతర పనులకు వెళ్లే వారికి ఈ కార్ బెస్ట్ ఆప్షన్‌గా చెప్పొచ్చు. పార్కింగ్ విషయంలో కూడా టెన్షన్ ఉండదు. ఈ కారు పొడవు.. ఒక రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ అంత ఉంటుంది. కారు ఇద్దరూ కంఫర్ట్‌గా కూర్చోవచ్చు. వెనకాల అయితే మరో చిన్న పిల్లాడు కూర్చునే అవకాశం ఉంటుంది. ఈ కారు ఆటోమెటిక్ ట్రాన్స్‌మిషన్‌తో వస్తుంది ఎలాంటి గేర్లు ఉండవు. భద్రత విషయంలో కూడా ఈ కారు ప్రాధాన్యత ఇచ్చింది. సీట్ బెల్ట్, ఆడియో అలర్ట్స్, సేఫ్టీ వాయిలేషన్ అలర్ట్ వంటి అధునాతన ఫీచర్లను అందించారు. ఇక ఈ కారును మొత్తం మూడు వేరియంట్స్‌లో తీసుకొస్తున్నారు. ఈ కారు బేస్ వేరియంట్ రాబిన్ ఈవీ 'ఈ' వేరియంట్ ధర రూ. 1,99,000గా ఉండనుంది. ఇందులో ఏసీ ఉండదు. ఇక మరో వేరియంట్ 'ఎస్' ధర రూ. 2,49,000గా ఉండనుంది. ఇందులో కేవలం బ్లోయర్ మాత్రమే ఉంటుంది. ఇక టాప్ వేరియంట్ 'ఎక్స్' ధరను రూ. 2,99,000గా నిర్ణయించారు. ఇందులో ఏసీతో పాటు మరికొన్ని ఫీచర్స్ అందించనున్నారు.

## వాళ్ల జీతాల్లో కోత.. గుడ్ గవర్నెన్స్‌లో భాగంగా పేటీఎం కీలక నిర్ణయం..




ఫిన్‌టెక్ కంపెనీ ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తోంది. ఇందుకోసం ఇటీవల పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలో ఇటీవల వార్షిక సర్వసభ్య సమావేశం కి ముందు కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. ఇందులో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల వార్షిక చెల్లింపులు (గౌరవ వేతనం లేదా జీతం) తగ్గించాలని కంపెనీ ప్రతిపాదించింది. స్టాక్ మార్కెట్‌కు అందించిన సమాచారంలో, మాతృ సంస్థ 97 కమ్యూనికేషన్స్, దాని బోర్డు డైరెక్టర్ల జీతాన్ని సవరించే పనిలో ఉన్నట్లు తెలిపింది. కంపెనీ12 సెప్టెంబర్ 2024న జరగనుంది. దీనికి ముందు కంపెనీ బోర్డు ఈ ప్రతిపాదనపై చర్చించాలని నిర్ణయించింది. సుపరిపాలనకు కట్టుబడిన పేటీఎం.. ఆర్థిక క్రమశిక్షణ, సుపరిపాలనకు కట్టుబడి ఉందని తెలిపారు. అందువల్ల, బోర్డు సభ్యుల జీతం కోసం కొత్త ఫ్రేమ్‌వర్క్‌ను సిద్ధం చేస్తోంది. దీనిపై సమయంలో వాటాదారుల అనుమతి కూడా తీసుకుంటుంది. సవరించిన జీతాన్ని, ప్రతి నాన్-ఎగ్జిక్యూటివ్ ఇండిపెండెంట్ డైరెక్టర్ల వార్షిక చెల్లింపులు గరిష్టంగా రూ. 48 లక్షలుగా ఉంటుందని కంపెనీ ప్రతిపాదించింది. ఇందులో రూ.20 లక్షల ఫిక్స్‌డ్ కాంపోనెంట్ ఉంటుంది. కొత్తగా సవరించిన జీతం ఏప్రిల్ 1, 2024 నుంచి అమలులోకి వస్తుంది. మార్కెట్‌లోని ఇతర కంపెనీలను పరిశీలించిన తర్వాతే కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ తెలిపింది. మార్కెట్‌లోని ఇతర సారూప్య రంగాలకు చెందిన కంపెనీల వేతన నిర్మాణాన్ని దృష్టిలో ఉంచుకుని కొత్త జీతాల నిర్మాణం తయారు చేసినట్లు కంపెనీ తెలిపింది. ప్రస్తుతం కంపెనీ నాన్ ఎగ్జిక్యూటివ్ ఇండిపెండెంట్ డైరెక్టర్ అశిత్ రంజిత్ లీలానీ వార్షిక వేతనం రూ.1.65 కోట్లు, గోపాల్ సముద్రం శ్రీనివాసరాఘవన్ సుందరరాజన్ వార్షిక వేతనం రూ.2.07 కోట్లుగా ఉంది.

## ఇలా చేస్తే మీ క్రెడిట్ స్కోర్‌ను పరుగులు పెడుతుంది.. చిన్న చిట్కాలే కానీ రిజల్ట్ పక్కా..




జీవితంతో ఉన్నత స్థానానికి చేరుకోవాలని, ఆర్థికంగా విజయం సాధించాలని ప్రతి ఒక్కరూ కోరుకొంటారు. అందుకోసం చాలా రకాలుగా శ్రమిస్తారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి అనేక ప్రణాళికలు వేసుకుంటారు. వాటిలో బలమైన క్రెడిట్ స్కోర్‌ను నిర్మించుకోవడం కూడా ఒకటి. ఆర్థిక స్థిరత్వం, భవిష్యత్తులో మెరుగైన ఆర్థిక అవకాశాలను పొందేందుకు అది చాలా అవసరం. మెరుగైన క్రెడిట్ స్కోర్ కారణంగా అనుకూలమైన రుణ నిబంధనలు, తక్కువ వడ్డీ రేట్లు తదితర ప్రయోజనాలు కలుగుతాయి. అయితే క్రెడిట్ స్కోర్‌ను ఎలా పెంచుకోవాలో చాలామందికి తెలియదు. ముఖ్యంగా యువతకు ఈ విషయంపై అవగాహన ఉండదు. ఈ ఐదు చిట్కాలను పాటించి క్రెడిట్ స్కోర్ ను మెరుగుపర్చుకోవచ్చు. చిన్న రుణాలు.. క్రెడిట్ స్కోర్ పెంచుకోవడానికి చిన్న టికెట్ రుణాలు చాలా ఉపయోగపడతాయి. వాటిని తీసుకోవడాన్ని ప్రారంభించాలి. చిన్న టికెట్ రుణాలు అంటే చెల్లించడానికి చాలా సులభంగా ఉండే చిన్న రుణాలు. వీటిని తీసుకున్న తర్వాత ప్రతినెలా వాయిదాలు సక్రమంగా చెల్లించాలి. చిన్న రుణాలే కాబట్టి ఆర్థిక భారం ఉండదు. వీటి వాయిదాలను విజయవంతంగా చెల్లిస్తున్నప్పుడు మీ క్రెడిట్ స్కోర్ పెరుగుతూ ఉంటుంది. సకాలంలో క్రెడిట్ చెల్లింపులు.. సకాలంలో క్రెడిట్ చెల్లింపులు చేయడ వల్ల క్రెడిట్ స్కోర్ పెరుగుతుంది. కాబట్టి ఈ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. మీరు చెల్లింపు కోసం సముచితంగా లేరని భావిస్తే, రుణంగా పరిగణించండి. దీనికి తక్కువ వడ్డీతో పాటు సులభ వాయిదాలు ఉంటాయి. మీరు సక్రమంగా క్రెడిట్ చెల్లింపులు చేయకపోతే ఆ ప్రభావం క్రెడిట్ స్కోర్ పై పడుతుంది. అది తగ్గిపోయే ప్రమాదం కూడా ఉంది. క్రెడిట్ కార్డులు.. చాలా మంది ఎక్కువ కార్డులను తీసుకుంటారు. దీనివల్ల నెలవారీ చెల్లింపులను ట్రాక్ చేయడం కష్టంగా మారుతుంది. ఒక్కోసారి మర్చిపోయే అవకాశం కూడా ఉంటుంది. ఆర్థికంగా భారంగా కూడా మారవచ్చు. మీరు ఇలాంటి పరిస్థితిలో ఉంటే అన్ని చెల్లింపులను మూసివేయడానికి వ్యక్తిగత రుణంగా మార్చుకోవచ్చు. ఈ విధంగా మీరు బిల్డింగ్ క్రెడిట్‌ను మరింత సులభతరం చేసే ఒక చెల్లింపును ఎంపిక చేసుకోవచ్చు. క్రెడిట్ నివేదిక. మీ క్రెడిట్ నివేదికను క్రమం తప్పకుండా అర్థం చేసుకోవాలి. ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి. మీరు ఆర్థికంగా ఎంత బాధ్యతగా ఉంటున్నారో క్రెడిట్ స్కోర్ తెలియజేస్తుంది. దాన్ని మరింతపెంచుకోవడానికి మీ క్రెడిట్ నివేదికను క్రమం తప్పకుండా సమీక్షించాలి. పెట్టుబడులు.. జీవితంతో ముందుకు వెళ్లడానికి రుణాలు తీసుకోవడం కూడా చాలా అవసరం. అయితే వాటిని ఎందుకు ఉపయోగిస్తున్నారో తెలుసుకోవాలి. వ్యాపారం తదితర వాటిలో పెట్టుబడి పెట్టడం వల్ల మీ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవచ్చు. క్రెడిట్ స్కోర్ ఎక్కువగా ఉంటే మీకు తక్కువ వడ్డీకే రుణాలు లభిస్తాయి. మీ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవడానికి, మీ జీవనశైలిని పెంచుకోవడానికి రుణాలను ఉపయోగించండి.

# నానబెట్టిన ఎండుద్రాక్ష నీరే కదా అని పారేస్తున్నారా? మీరు పొరపాటు చేస్తున్నట్లే..



నానబెట్టిన బాదం, వాల్ నట్స్ ను ఉదయాన్నే తినే అలవాటు చాలా మందికి ఉంటుంది. ఇందులో ఎండు ద్రాక్ష కూడా ఉంటుంది. నానబెట్టిన ఎండుద్రాక్ష ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. కానీ చాలా సందర్భాలలో నానబెట్టిన ఎండుద్రాక్షను తింటారు. కానీ నీటిని పారేస్తుంటారు. కానీ అసలు పొరపాటు ఇక్కడే చేస్తుంటారు. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం, నానబెట్టిన ఎండు ద్రాక్ష ఎంత పోషకమైనదో.. నీరు కూడా అంతే. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు డిటాక్స్ వాటర్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్ ను బయటకు పంపుతుంది. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ నీరు జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది. ఎండుద్రాక్షను నీటిలో నానబెట్టి తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను చూడండి. నానబెట్టిన



ఎండుద్రాక్షను ఎప్పుడూ పారేయకండి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది ఫ్రీ రాడికల్స్ నుండి శరీరాన్ని రక్షిస్తుంది. ఈ నీటిలో ఉండే విటమిన్లు, మినరల్స్ రోగనిరోధక శక్తిని కూడా మెరుగుపరుస్తాయి. ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని డిటాక్స్ వాటర్‌గా తాగడం వల్ల శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. శారీరక మంట తగ్గుతుంది. కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే బరువును తగ్గిస్తుంది. మీరు అధిక రక్తపోటుతో బాధపడుతున్నట్లయితే, మీరు తప్పనిసరిగా నీటిలో నానబెట్టిన ఎండుద్రాక్షను తీసుకోవాలి. ఈ నీటిలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అంతేకాకుండా, ఈ పానీయంలో ఐరన్ ఉంటుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచడంలో సహాయపడుతుంది. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, నీటిలో నానబెట్టిన ఎండుద్రాక్షను తాగండి. ఈ పానీయంలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థ, ప్రేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు శరీరంలో పేరుకుపోయిన అన్ని కాలుష్య కారకాలను బయటకు పంపడానికి సహాయపడుతుంది. 10-15 ఎండుద్రాక్షలను ఒక కప్పు నీటిలో రాత్రంతా నానబెట్టండి. మరుసటి రోజు ఉదయం నానబెట్టిన ఎండుద్రాక్షను తినండి. దానితో ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని తాగండి.

## ఈ ఫుడ్ కాంబినేషన్ల జోలికి అస్సలు పోకండి.. లేదంటే డేంజరే!

కొన్ని కొన్ని ఫుడ్ కాంబినేషన్లు ఎంతో రుచిగా ఉంటాయి. అలాగే ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. హెల్త్‌కి చాలా మేలు చేస్తాయి. కానీ కొన్ని రకాల ఫుడ్ కాంబినేషన్లకు మాత్రం చాలా దూరంగా ఉండాలని ఆయుర్వేదం చెబుతోంది. ఈ ఫుడ్ కాంబినేషన్ల వల్ల మీ ఆరోగ్యంపై సైడ్ ఎఫెక్ట్స్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని, పలు రకాల సమస్యలు రావొచ్చని ఆయుర్వేదం చెబుతుంది. అయితే కొంత మంది తెలియక ఈ ఫుడ్ కాంబినేషన్స్ కలిపి తింటారు. ఆ తర్వాత అనేక సమస్యల్ని ఎదుర్కొనాల్సి వస్తుంది. వీటి వల్ల శరీరంలో జీర్ణ వ్యవస్థలో వ్యర్థాలు, ట్యాక్సిన్స్ పేరుకుపోతాయి. ఈ బ్యాడ్ ఫుడ్ కాంబినేషన్స్ వల్ల మీకు పోషకాహారాలు సరిగా అందవు. పైగా సమస్యలు కూడా తలెత్తుతాయి. కాబట్టి ఇలాంటి ఫుడ్ కాంబినేషన్లకు దూరంగా ఉండటం మంచిది. మరి ఆ బ్యాడ్ ఫుడ్ కాంబినేషన్లు ఏంటో ఇప్పుడు చూద్దాం. పండ్లు పాలు: ఆయుర్వేదం ప్రకారం పండ్లు, పాలు కలిపి అస్సలు తీసుకోకూడదు. వీటి వల్ల జీర్ణ



సమస్యలు తలెత్తవచ్చు. అంతే కాకుండా ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు రావచ్చు. కేవలం మామిడి పండ్లను మాత్రమే పాలతో కలిపి తీసుకోవచ్చు. అది కూడా తీపి మామిడి పండ్లను మాత్రమే ఎంచుకోవాలి. ఇతర పండ్లతో పాలను కలిపి తీసుకోకూడదు.

పాలకూర పనీర్: చాలా మందికి పాలక్ పనీర్ అనేది మంచి ఫుడ్ కాంబినేషన్. చపాతీ, రోటీ, అన్నం, పులావ్ వేటిల్లో అయినా ఇది చాలా రుచిగా ఉంటుంది. ఎంతో ఇష్ట పడి మరీ తింటారు. కానీ వీటిని తినడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తవచ్చు. ఇవి రెండు కూడా పోషకాహారాలైన పదార్థాలు. కానీ తినకూడదు. పనీర్ లో ఉండే క్యాల్షియంను.. పాలకూరలో ఉండే ఇనుము.. శరీర శోషించుకోకుండా అడ్డు పడుతుంది. హనీ హాట్ వాటర్: చాలా మంది వెయిట్ లాస్ అయ్యేందుకు వేడి నీళ్లలో తేనె కలుపుకుని తాగుతారు. కానీ ఆయుర్వేదం ప్రకారం మాత్రం ఇలా అస్సలు తీసుకోకూడదు. ఇలా తాగడం వల్ల హెల్ప్ చేసే.. ఎంజైమ్‌లు, యాంటీ ఆక్సిడెంట్లు నాశనం అవుతాయి. హానికర సమ్మేళనాలు ఏర్పడతాయి. వీటి వల్ల సమస్యలు తలెత్తవచ్చు. ఐస్ క్రీమ్ గులాబ్ జామూన్: పెళ్లిల్లు, ఫంక్షన్‌లలో ఐస్ క్రీమ్ విత్ గులాబ్ జామూన్ తింటూ ఉంటారు. ఇది సూపర్ కాంబినేషన్. కానీ ఇలా తినడం అస్సలు మంచిది కాదని ఆయుర్వేదం చెబుతుంది. వీటిని తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. అదే విధంగా పాలు-చేపలు, ఖర్జూరం-పాలు కాంబినేషన్లు కూడా తీసుకోకూడదు.

## రాత్రుళ్లు చపాతీలు తినవచ్చా.? ఆరోగ్య ప్రయోజనాలెన్నో తెలిస్తే.!



ఉరుకుల పరుగుల జీవితంలో భాగంగా ప్రజల లైఫ్ స్టైల్ రోజురోజుకూ మారుతూ వస్తోంది. ఇలా మారడం మూలంగా పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం చాలా మందిని పట్టి పీడిస్తున్న సమస్య అధిక బరువు. రెగ్యులర్ డైట్‌లో క్యాలరీలు ఎక్కువ కావడం, శారీరిక శ్రమ లేకపోవడం.. అలాగే టైంకి సరిగ్గా తినకపోవడం.. ఇవి జరుగుతున్నాయ్. ఇక ఇలా ఉంటే మీ ఆరోగ్యానికే ప్రమాదమని అంటున్నారు వైద్య నిపుణులు. ఇదిలా ఉండగా.. చాలామంది రాత్రుళ్లు అన్నం బదులుగా జొన్న రొట్టెలు, రోటీ లేదా చపాతీలు లాంటివి తింటుంటారు. రాత్రిపూట ఎక్కువగా వైట్ రైస్ బదులే.. ఈ చపాతీలు తినడానికే ప్రాధాన్యత ఇస్తారు. ఎందుకంటే.! చపాతీలను తయారు చేసే గోధుమపిండిలో విటమిన్ బీ, ఇ, కాల్షియం, ఐరన్, జింక్, సోడియం, పోటాషియం, మెగ్నిషియం వంటివి పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి కావాల్సినంత శక్తిని ఇస్తాయి. పైగా వైట్ రైస్ కంటే త్వరగా చపాతీలు జీర్ణం అవుతాయి. ఇక చపాతీలను కాల్చేటప్పుడు తక్కువ నూనె వేసి కాల్చితే.. అన్నంతో పోలిస్తే క్యాలరీలు కూడా తక్కువ ఉంటాయి. రెండు లేదా మూడు చపాతీలు తింటేనే మనకు కడుపు నిండిన ఫీలింగ్ ఉంటుంది. దీని వల్ల మన బరువు కూడా కంట్రోల్‌లో ఉంటుంది. అయితే రాత్రిపూట అప్పుడే చేసుకుని చపాతీలు తినడం కంటే.. నిల్వ ఉన్న చపాతీలు తినడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. మిగిలిపోయిన చపాతీలు తినడం వల్ల బ్లడ్ ప్రెషర్ లెవెల్స్ సమతుల్యంగా ఉండటమే కాకుండా కడుపునొప్పి సమస్య కూడా ఉండదని అంటున్నారు. గ్యాస్, కాన్స్టిపేషన్, ఎసిడిటీ వంటి సమస్యలు దూరం అవుతాయట. డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుందట. పాలల్లో నానబెట్టుకుని తీసుకునే చపాతీలతో కూడా ఇన్నే ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయన్నారు. కాగా, మీరు ఏదైనా డైట్ ఫాలో అయ్యే ముందు కచ్చితంగా మీ డాక్టర్‌ను సంప్రదించండి.. పై వార్త కేవలం పలు అధ్యయనాలు ఆధారంగా ప్రచురితం చేసింది మాత్రమే.

## వీటిని మీ డైట్‌లో చేర్చుకుంటే.. ఖచ్చితంగా బరువు తగ్గుతారు..

భారతీయ వంటకాల్లో ఉపయోగించే మసాలాలు చాలా ఫేమస్. వీటిని కేవలం వంటలకు మాత్రమే కాకుండా..ఇతరఆరోగ్యప్రయోజనాలుకూడాఉన్నాయి. పూర్వం మందులు సరిగ్గా లేనప్పుడు..వీటినే చికిత్సకు ఉపయోగించేవారు. ఈమసాలాల్లో లవంగాలు కూడా ఒకటి. లవంగాలను పలు రకాల ఆహార పదార్థాల్లో ఉపయోగిస్తూ ఉంటారు. లవంగాల్లో ఎన్నో ఆరోగ్య కరమైన పోషకాలు ఉన్నాయి. వీటితో అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. లవంగాల్లో పలు రకాల యాంటీ ఆక్సిడెంట్లు కూడా లభ్యమవుతాయి. లవంగాలు తీసుకోవడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది పెరుగుతుంది. దీని వల్ల పలు రకాల సీజనల్ వ్యాధులతో పోరాడే శక్తి లభిస్తుంది. లవంగాలతో నోటి ఆరోగ్యాన్ని కూడా మెరుగు పరచుకోవచ్చు. దంతాలు, చిగుళ్ల సమస్యలు, నోటి దుర్వాసన తగ్గించుకోవచ్చు.లవంగాల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలతో... శరీరంలోని ఫ్రీ రాడికల్స్ సమస్యను తగ్గించుకోవచ్చు. వీటితో క్యాన్సర్, గుండె జబ్బులు, డయాబెటీస్ వంటి వాటిని కంట్రోల్ చేయవచ్చు.లవంగాలతో ముఖ్యంగా బరువు కూడా తగ్గొచ్చు. వెయిట్ లాస్ అయ్యేందుకు చాలా రకాలుగా లవంగాలను యూజ్ చేయవచ్చు. రాత్రి పడుకునే ముందు గ్లాస్ నీటిలో రెండే లేదా మూడు లవంగాలను వేసి.. ఉదయం తాగాలి. అదే విధంగా లవంగాలను పొడిలా చేసుకుని.. గోరు వెచ్చని నీటిలో కలిపి అయినా తీసుకోవచ్చు. లవంగాలతోటీకూడా తయారు చేసుకుని తాగవచ్చు. ఇలా ఎలా తీసుకున్నా వెయిట్ లాస్ అవుతారు.





# చందన

## రక్తంలో కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచే యోగాసనాలు.. క్రమంతప్పకుండా చేస్తే గుండె జబ్బులు పరార్

నేటికాలంలో చాలామంది మధుమేహం, కొలెస్ట్రాల్ సమస్యలతో బాధపడుతున్నారు. దీనికి గతితప్పిన జీవనశైలి, తప్పుడు ఆహారం ప్రధాన కారణం. కొలెస్ట్రాల్‌ను మొదటి నుండి నియంత్రించకపోతే, గుండెపోటు వచ్చే ప్రమాదం మరింత పెరుగుతుంది. రక్తంలో కొలెస్ట్రాల్ ప్రధానంగా రెండు రకాలు. మంచి కొలెస్ట్రాల్, చెడు కొలెస్ట్రాల్. మంచి కొలెస్ట్రాల్ స్థాయి తగ్గడం, చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరగడం వల్ల సిరలు - ధమనులలో రక్త ప్రసరణను దెబ్బతీస్తుంది. పలితంగా రక్త నాళాలలో రక్తం గడ్డకట్టడానికి కారణమవుతుంది. ఫలితంగా గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి మరీ పెరిగితే వైద్యుల సలహాతో మందులు వాడాల్సి ఉంటుంది. కానీ తినడం ద్వారా మాత్రమే కాకుండా కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో యోగా కూడా కీలక పాత్ర పోషిస్తుంది. యోగా వంటి వ్యాయామాలు అజీర్ణం, మధుమేహం, ఎముకల సమస్యల నుంచి కాపాడుకోవచ్చు. ధనురాసనం, భుజంగాసనం, పశ్చిమోత్తాసనం వంటి కొన్ని యోగాసనాలు రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడంలో, గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తాయి. భుజంగాసనం.. వెనుకభాగంలో పడుకుని, అరచేతులతో కడుపు నుంచి పైభాగాన్ని ఎత్తాలి. శరీరం భుజంగ ఆకారంలో ఉన్నందున దీనిని భుజంగాసనం అంటారు. ఈ ఆసనాన్ని క్రమం తప్పకుండా చేయడం వల్ల కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. జీర్ణవ్యవస్థను కూడా చక్కగా ఉంచుకోవచ్చు. ఈ విధంగా రక్తంలో కొలెస్ట్రాల్‌ను నియంత్రించవచ్చు. పశ్చిమోత్తాసనం.. కాళ్లను ముందుకి చాచి కూర్చోవాలి. పై నుండి చేతులను నిఠారుగా ఉంచి, నెమ్మదిగా ముందుకు తీసుకొచ్చి కాలి బొటనవేళ్లను పట్టుకోవాలి. తర్వాత మోకాళ్లపై తలను ఉంచి, శరీరం పై భాగాన్ని ముందుకు వంచాలి. మోకాలు వంగకూడదు. ఇది పశ్చిమోత్తాసనం. క్రమం తప్పకుండా చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచవచ్చు. తద్వారా మెరుగైన గుండె ఆరోగ్యానికి దారితీస్తుంది. అయితే అధిక రక్తపోటు ఉన్న రోగులు దీన్ని చేయడానికి ముందు వైద్యుడిని సంప్రదించాలి. ధనురాసనం.. వెనుకవైపు పడుకుని నడుము నుంచి శరీర ముందు భాగాన్ని పైకెత్తి, కాళ్ళను వెనుకకు మడిచి వాటిని పైకి లేపి, రెండు చేతులను వెనుకకు తీసుకుని, కాలి వేళ్లను పట్టుకోవాలి. ఇది సరిగ్గా చేస్తే.. భంగిమ విల్లులా ఉంటుంది. అందుకే దీనికి ధనురాసనం అని పేరు. క్రమం తప్పకుండా చేయడం వల్ల ఛాతీ విస్తరిస్తుంది. కండరాల ఒత్తిడి తగ్గుతుంది. ఊపిరితిత్తులకు ప్రయోజనం చేకూరుతుంది. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

## డయాబెటిక్ పేషెంట్లకు ఈ బియ్యం వరం. శాస్త్రవేత్తల సలహా ఏంటంటే..



సంప్రదాయ విత్తనాలకు భిన్నంగా అధిక దిగుబడుల్చిన వంగడం సాంబ మసూరి.. దక్షిణ భారతదేశంలోని ఎక్కువ ప్రాంతాల్లో రైతులు ఈ రకం వరినే సాగు చేస్తారు. దీని అన్నం తినడానికి రుచిగా ఉంటుంది. అదే సమయంలో పంట తక్కువ రోజుల్లో పండడం వల్ల రైతుకు పెద్దగా ఖర్చు ఉండదు. నేడు ఈ ఈ రకం వరి వంగడాన్ని ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, తెలంగాణ వంటి వివిధ రాష్ట్రాల్లో 1.5 లక్షల హెక్టార్లకు పైగా సాగు చేస్తున్నారు. నిర్వహించిన జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. హితేంద్ర పటేల్ సాంబా మస్సూరి బియ్యం గురించి వివరించారు. సాంబా మసూరి బియ్యం బాక్టీరియా ముడత వ్యాధికి నిరోధకతను కలిగి ఉంటుంది. చాలా తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. ఇది డయాబెటిక్ రోగులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ అనేది కార్బోహైడ్రేట్-రిచ్ ఫుడ్ లేదా డ్రింక్‌ని తినడం లేదా తాగిన తర్వాత రక్తంలో ఎంత గ్లూకోజ్ పెరుగుతుందనే దాని ఆధారంగా ర్యాంక్ చేసే స్కేల్ అని గమనించాలి. తక్కువ ఉన్న బియ్యం మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచిదని చెబుతున్నారు.. తక్కువ ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల రక్తప్రవాహంలోకి గ్లూకోజ్ నెమ్మదిగా విడుదలై మధుమేహం దుష్ప్రభావాలను తగ్గిస్తుంది. ఇది మంచి దిగుబడి మరియు చక్కటి ధాన్యం రకాన్ని కూడా చూపింది, దాని మార్కెట్ సామర్థ్యాన్ని మరియు రైతులకు లాభాన్ని పెంచుతుంది. ఇది బాక్టీరియా ముడతకు కూడా నిరోధకతను కలిగి ఉంటుంది.

### పోషకాల దానిమ్మ.. లాభాలతోపాటు నష్టాలు కూడా ఉన్నాయండోయ్.. ఈ సమస్యలున్న వారు తినకూడదంట..



పండ్లు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. రెగ్యులర్‌గా పండ్లు తినేవారికి జబ్బులు అంత తేలికగా దరిచేరవు. అందుకే.. వైద్యులు పండ్లను తినాలని సూచిస్తుంటారు. ఎందుకంటే.. పండ్లలో పోషకాలతోపాటు.. వ్యాధులను నివారించే లక్షణాలను కలిగి ఉంటాయి.. అలాంటి పండ్లలో దానిమ్మ ఒకటి.. దానిమ్మ పండు.. చాలా రుచిగా.. తీపిగా ఉంటుంది. ఇది అనేక వ్యాధుల నివారణకు కూడా ఉపయోగపడుతుంది. రక్తహీనత, పలు సమస్యల నివారణకు దానిమ్మపండు తినాలని వైద్యులు సూచిస్తున్నారు. దానిమ్మ పండులో విటమిన్ సి, బి ఉంటాయి. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, ఫాస్పరస్, సెలీనియం, జింక్ పుష్కలంగా ఉన్నాయి. అయితే.. దానిమ్మ పండు తినడం వల్ల కలిగే ప్రయోజనాలతో పాటు, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. దానిమ్మ తినడం వల్ల కలిగే లాభాలు, నష్టాలు ఏంటో తెలుసుకోండి.. దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి. ఇతర పండ్ల రసాల కంటే దానిమ్మ రసంలో ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది. క్యాన్సర్ రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దానిమ్మ రసం క్యాన్సర్‌తో బాధపడేవారికి మేలు చేస్తుంది. ప్రోస్టేట్ క్యాన్సర్ కణాలను నిరోధించడానికి దానిమ్మ రసం తీసుకోవాలి. ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. అల్జీమర్స్ వ్యాధి రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దీని విత్తనాలు అల్జీమర్స్ వ్యాధి అభివృద్ధిని నిరోధిస్తాయి. ఇంకా జ్ఞాపకశక్తిని బలపరుస్తాయి. దానిమ్మ రసం పేగు మంటను తగ్గించడం ద్వారా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. విరేచనాల సమస్య ఉంటే, దానిమ్మ రసం తీసుకోవద్దని నిపుణులు సూచిస్తున్నారు. కీళ్ల నొప్పులు, నొప్పి.. ఇతర రకాల ఆర్థరైటిస్‌లకు దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. దానిమ్మ రసం గుండె జబ్బులకు కూడా మేలు చేస్తుంది. రక్తపోటు రోగులకు కూడా దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. మధుమేహం ఉన్న వారు సైతం దానిమ్మ రసాన్ని తాగొచ్చు.. దానిమ్మ ఇన్సులిన్, రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది. దానిమ్మ తినడం వల్ల కలిగే నష్టాలు తక్కువ రక్తపోటు, మధుమేహంతో బాధపడుతున్న వారు దానిమ్మ రసాన్ని తక్కువ మోతాదులో తీసుకోవాలి. విరేచనాలు అయ్యే సమయంలో కూడా దానిమ్మ రసం తాగకూడదు. చర్మానికి దానిమ్మ రసాన్ని రాసుకుంటే చాలా మందికి దురద, వాపు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. దానిమ్మ ఎక్కువగా తీసుకుంటే.. మీ జీర్ణశయాంతర ప్రేగులను చికాకుపెడుతుంది.. ఇది జీర్ణవ్యవస్థను అడ్డుకుంటుంది. దానిమ్మను ఎక్కువగా తీసుకోవడం వల్ల కొన్ని సందర్భాల్లో వికారం, వాంతులు, కడుపు నొప్పి, మలబద్ధకం లేదా విరేచనాలు సంభవించవచ్చు.

# 30 ఏళ్ల తరవాత ఆసిస్‌తో టెస్ట్

గవాస్కర్ ట్రోఫీ కోసం ఇరు జట్లు పోటీ
ఇంటియన్ ప్లేయర్లపై ఆసిస్ మైండ్ గేమ్

ఆస్ట్రేలియా - భారత్ జట్ల మధ్య దాదాపు ముప్పై ఏళ్ల తర్వాత ఐదు టెస్టుల సిరీస్ జరగబోతోంది. బోర్డర్ - గావస్కర్ ట్రోఫీని మూడోసారి ఆసీస్ గడ్డపై దక్కించుకోవాలనే లక్ష్యంతో టీమ్ఇండియా పట్టుదలలో ఉంది. ఆసీస్‌తో ఈ నెల 22న పెర్త్ మ్యాచ్‌తో సిరీస్ ఆరంభమవుతుంది. అయితే, కెప్టెన్ రోహిత్ శర్మతోపాటు విరాట్ కోహ్లీ ఫామ్‌పై అభిమానుల్లో ఆందోళన నెలకొంది. ఈ క్రమంలో ఆసీస్ మాజీ క్రికెటర్లు ఇప్పటికే భారత ద్వయంపై మైండ్‌గేమ్ స్టార్ట్ చేశారు. మొన్న కోహ్లీ ఫామ్‌పై స్పందించిన రికీ పాంటింగ్‌కు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కౌంటర్ ఇచ్చాడు. తాజాగా ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ కెర్రీ ఓ కీఫె కూడా ఇదే బాటలోకి వెళ్లాడు. విరాట్‌పై ప్రశంసలు కురిపిస్తూనే.. బ్యాటింగ్‌లో బలహీనంగా కనిపిస్తున్నాడని వ్యాఖ్యానించాడు. రోహిత్‌ను లక్ష్యం చేసుకొని ఆసీస్ బౌలర్లు బౌలింగ్ చేస్తారని కీఫె వెల్లడించాడు. 'రోహిత్ తొలి టెస్టుకు మిస్ అవుతాడని తెలుస్తోంది. అతడు భారత జట్టు సారథి. ఎప్పుడు బరిలోకి దిగినా ఆస్ట్రేలియా బౌలర్లు మిస్సైల్‌లా దూసుకుపోయే అతడికి అడ్డుకట్ట వేసేందుకు ప్రయత్నిస్తారు. ఈ సిరీస్ రోహిత్‌కు కష్టంగా మారే అవకాశం ఉంది. ఇక కోహ్లీ ప్రపంచంలోనే అత్యుత్తమ ఆటగాడు. గత కొన్నేళ్లుగా ఆసీస్‌ను కలవరపెట్టిన బ్యాటర్. అయితే, ఇప్పుడీ కింగ్ కాస్త బలహీనంగా అనిపిస్తున్నాడు. ఈ సిరీస్‌ను కోహ్లీ ఎలా ముగిస్తాడో చూడాలని ఆత్రుతగా ఉంది. ఒకవేళ అతడు ఆధిపత్యం ప్రదర్శించాడో.. భారత్ విజేతగా నిలవడం ఖాయం' అని కీఫె తెలిపాడు. 'ఆసీస్‌తో టెస్టు సిరీస్‌కు ప్రకటించిన జట్టులో షమీ లేదు. అతడు గాయం కారణంగా ఫిట్‌నెస్ సాధించలేదు. ఒకవేళ షమీ కోలుకుని వస్తే ఫర్వాలేదు. రాకపోతే మాత్రం భారత్‌కు పెద్ద లోటు అవుతుంది. బుమ్రాకు తోడుగా షమీ ఉంటే భారత బౌలింగ్ విభాగం మరింత బలంగా మారుతుంది. ఎందుకంటే ఆసీస్ పిచ్‌లు బౌన్సీ కావడంతో పేస్‌కు అనుకూలంగా ఉంటాయి. త్వరగా కోలుకుని వస్తాడని ఆశిస్తున్నా' అని దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు పాల్ ఆడమ్స్ వ్యాఖ్యానించాడు. చాలా రోజుల తర్వాత షమీ మళ్లీ దేశవాళీ క్రికెట్‌లోకి అడుగు పెట్టాడు.



# వాకా స్టేడియంలో టీమిండియా ప్రాక్టీస్

ఈ నెల 22న పెర్త్ మ్యాచ్‌తో సిరీస్ ఆరంభం ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్ ఆడేందుకు భారత్ ఇప్పటికే ఆ గడ్డపై అడుగు పెట్టింది. వాకా స్టేడియం వేదికగా ప్లేయర్లు ప్రాక్టీస్ ప్రారంభించారు. ఈ సెషన్‌ను చూసేందుకు అభిమానులను అనుమతించ లేదు. సిబ్బంది ఫోన్లను కూడా తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. అయినా సరే, భారత ఆటగాళ్లు ప్రాక్టీస్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో వచ్చాయి. ఈ నేపథ్యంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. భారత్ ఆడే వార్మప్ మ్యాచ్‌కూ అభిమానులను అనుమతించడం లేదని సమాచారం. ఆసీస్‌తో ఈ నెల 22న పెర్త్ మ్యాచ్‌తో సిరీస్ ఆరంభమవుతుంది. దీనికి ముందు భారత్-ఎతో ఆడాల్సిన సన్నాహక మ్యాచ్‌ను టీమ్ఇండియా తొలుత రద్దు చేసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా ఇంట్రాస్క్వాడ్‌తో వార్మప్ మ్యాచ్ ఆడేందుకు భారత్ సిద్ధమని తెలుస్తోంది. వాకా వేదికగానే శుక్రవారం నుంచి ఆదివారం వరకు ఈ మ్యాచ్ జరగనుందని సమాచారం. నవంబర్ 22 వరకు ప్రాక్టీస్ కొనసాగించాలని తొలుత టీమ్ఇండియా భావించింది. పెర్త్ పిచ్ పేస్‌కు అనుకూలంగా ఉంటుంది. వార్మప్ మ్యాచ్ ఉంటేనే ఆటగాళ్లు అందుకు తగినట్లుగా సిద్ధమయ్యేందుకు ఎక్కువ అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో ఇంట్రాస్క్వాడ్‌తో భారత్ ఆడనుందని క్రికెట్ వర్గాలు తెలిపాయి. అభిమానులు, ప్రేక్షకులు లేకుండానే వార్మప్ మ్యాచ్ నిర్వహించేలా చూడాలని బీసీసీఐ కండీషన్ పెట్టింది. గ్రౌండ్ సిబ్బంది వద్ద కూడా ఫోన్లు ఉండకూడదని.. అప్పుడే వార్మప్ మ్యాచ్ ఆడేందుకు అనుమతి ఇస్తామని స్పష్టం చేసింది. వాకాలో జరిగిన తొలి ప్రాక్టీస్ సెషన్‌కు విరాట్ కోహ్లీ, బుమ్రా, జడేజా హాజరుకాలేదు. ఇది ఆప్షనల్ సెషన్ కావడంతో వారు విశ్రాంతి తీసుకోవడానికే మొగ్గు





# మహిళల అండర్ -19 ఆసియా కప్ షెడ్యూల్

## మలేషియా వేదికగా డిసెంబర్ 15 నుంచి మొదలు

**న్యూఢిల్లీ,నవంబర్13** మహిళల అండర్ -19 ఆసియా కప్ షెడ్యూల్ వచ్చేసింది. టీ20 ఫార్మాట్‌లో జరుగబోయే ఈ మెగా టోర్నీ మలేషియా వేదికగా డిసెంబర్ 15 నుంచి మొదలు కానుంది. ఆసియా కప్ టోర్నీ షెడ్యూల్‌ను బుధవారం ఆసియా క్రికెట్ కౌన్సిల్ విడుదల చేసింది. దాంతో, చిరకాల ప్రత్యర్థులైన భారత్, పాకిస్థాన్ జట్లు ఎప్పుడు తలపడుతాయి? అని అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.డిసెంబర్ 15న జరుగబోయే ఆరంభ పోరులోనే దాయాదుల పోరు క్రీడాభిమానులను అలరించనుంది. డిసెంబర్ 22వ తేదీన ఫైల్ మ్యాచ్ జరుగనుందని ఐసీసీ తెలిపింది. మహిళల అండర్ 19 ఆసియా కప్ రౌండ్ రాబిన్ పద్ధతిలో జరుగనుంది. లీగ్ దశలో ఆరు మ్యాచ్‌లు నిర్వహిస్తారు. ఆపై టాప్ -4 జట్లు సూపర్ 4కు అర్హత సాధిస్తాయి. అనంతరం సెమ్మీ÷నైల్.. డిసెంబర్ 22వ తేదీన టైటిల్ పోరు జరుగనుంది. ఈ మెగా టోర్నీలో పాల్గొనే జట్లను రెండు గ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్ ఏలో భారత్, పాకిస్థాన్, నేపాల్ ఉండగా.. గ్రూప్ బీలో బంగ్లాదేశ్, శ్రీలంక, మలేషియా ఉన్నాయి.



# స్పోర్ట్స్

## ఆ ముగ్గురే నా కొడుకు

# కెరీర్ నాశనం చేశారు

## సంజూ శాంసన్ తండ్రి ఆగ్రహం



**ముంబై,నవంబర్13** రికార్డు లు సృష్టిస్తున్న సంజూ శాంసన్ క్రికెట్ అభిమానుల్లో సరికొత్త ఆశలు రేపుతున్నాడు. ఇప్పటికే టీ20 జట్టులో తన స్థానాన్ని దాదాపుగా ఖాయం చేసుకున్నాడు. ఓ వైపు సంజుపై ప్రశంసల వర్షం కురుస్తుంటే.. మరోవైపు తండ్రి ఆగ్రహం కట్టలు తెంచుకుంది. భారత్‌లోని ముగ్గురు దిగ్గజ కెప్టెన్లపై తీవ్ర ఆరోపణలు చేశాడు. 2015లో టీ20లో అరంగేట్రం చేసిన సంజూ అద్భుత ప్రదర్శన చేసినా జట్టులో చోటు దక్కలేదు. అయితే ఇన్నేళ్లకు సూర్య కుమార్ కెప్టెన్సీతో వారి నిరీక్షణ ముగిసింది.టీ20 ప్రపంచ కప్ 2024లో కెప్టెన్ రోహిత్ శర్మ రిటైర్మెంట్ తర్వాత, సంజూ శాంసన్‌కు దారులు తెరుచుకున్నాయి. గౌతమ్ గంభీర్, కొత్త కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మద్దతుతో అతడిని ఓపెనింగ్‌లో ప్రయత్నించారు. కొన్ని మ్యాచ్‌లలో, శాంసన్ పరుగులు సాధించలేదు, కానీ ఆ తర్వాత అతను తన అద్భుతమైన ఫామ్‌ను చూపించాడు. టీ20లో వరుసగా రెండు సెంచరీలు సాధించిన తొలి భారతీయుడిగా శాంసన్ నిరూపించుకున్నాడు. మొదటి టీ20లో అతను కేవలం 50 బంతుల్లో 107 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. తాజాగా శాంసన్ గురించి అతని తండ్రి మాట్లాడుతూ.. ధోనీ, విరాట్, రోహిత్‌లను టార్గెట్ చేశాడు. సంజూ శాంసన్ తండ్రి విశ్వనాథ్ ఓ మలయాళ ఛానెల్‌తో మాట్లాడుతూ.. 'ముగ్గురు నలుగురు కలిసి నా కొడుకు కెరీర్‌ని 10 ఏళ్లపాటు నాశనం చేశారు. ధోనీ, కోహ్లి, రోహిత్, రాహుల్ ద్రవిడ్ వంటి కోచ్‌ల కారణంగా అతని కెరీర్‌లో 10 ఏళ్లు వేస్ట్ అయ్యాయి. వారు అతన్ని ఎంత తొక్కిపెడితే అతను అంతే వేగంగా తిరిగి వచ్చాడు అంటూ తన ఆగ్రహాన్ని వెళ్లగక్కాడు.

## 15 కోట్లు వారు

# మోసం చేశారు

## కేసులో ధోనీకి హైకోర్టు నోటీసులు



**రాంచీ,నవంబర్13** ఐపీఎల్ మెగా వేలానికి ముందు ఎంఎస్ ధోనీ విషయంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. భారత క్రికెట్ మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీకి జార్ఖండ్ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఓ కేసుకు సంబంధించిన ఈ నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. కోర్టుకు హాజరవ్వాలని ఆదేశించింది. తన వివరణ ఇవ్వాలని స్పష్టం చేసింది. మిహిర్ దివాకర్, సౌమ్య దాస్‌లు 'ఆర్కా స్పోర్ట్స్ అండ్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్' డైరెక్టర్లు. వీరు ధోనీ పేరుతో క్రికెట్ అకాడమీని ప్రారంభించేందుకు ధోనీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆ తరువాత వీరితో ధోనీ తన ఒప్పందాన్ని రద్దు చేసుకున్నాడు. ధోనీతో ఒప్పందం రద్దు చేసుకున్నప్పటికీ.. తన పేరును వినియోగించుకోవడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ మిహిర్ దివాకర్, సౌమ్య దాస్‌లపై కేసు పెట్టారు. రూ. 15 కోట్లు మోసం చేశారంటూ తన ఫిర్యాదులో పేర్కొన్నారు ధోని. అయితే, ఈ కేసును సవాల్ చేస్తూ దివాకర్, దాస్‌లు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు ధోనీకి నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో తన వైఖరిని స్పష్టం చేయాలని ఆదేశించింది.

# డయాబెటిస్ రోగులకు బిగ్ అలర్ట్..

- ఈ పండ్లు విషంతో సమానం • పొరపాటున కూడా తినకండి..




ప్రస్తుత కాలంలో డయాబెటిస్ కేసులు భారీగా పెరుగుతున్నాయి. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ మధుమేహం బారిన పడుతున్నారు.. అయితే.. మధుమేహ వ్యాధిగ్రస్తులు వారి ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. లేకపోతే.. రక్తంలో చక్కెర స్థాయి అమాంతం పెరిగి ప్రాణాంతకంగా మారుతుంది.. ఇలాంటి పరిస్థితుల్లో డయాబెటిస్ బాధితులు.. రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచడంలో సహాయపడే ఆహారాలను ఎంచుకోవడం చాలా ముఖ్యం. చాలా రకాల పండ్లు ఆరోగ్యానికి మేలు చేసేవిగా పరిగణించబడుతున్నప్పటికీ, కొన్ని పండ్లు అధిక చక్కెర కంటెంట్ కలిగి ఉంటాయి.. ఇవి డయాబెటిక్ రోగులకు హానికరం.. అందుకే.. తీసుకునే పండ్లపై అవగాహన కలిగిఉండటం చాలా ముఖ్యం.. డయాబెటిక్ పేషెంట్లకు విషపూరితమైనవిగా భావించే పండ్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

**మధుమేహం రోగులు ఈ 4 పండ్లకు దూరంగా ఉండండి..**

**పైనాపిల్:** పైనాపిల్ చాలా ఎక్కువ మొత్తంలో చక్కెరను కలిగి ఉంటుంది.. ఇది రక్తంలో చక్కెర స్థాయిని వేగంగా పెంచుతుంది. ఇది అధిక గ్లైసెమిక్ ఇండెక్స్ (%+×%) కలిగి ఉంది.. దీని కారణంగా ఈ పండు మధుమేహ రోగులకు ముప్పుగా పరిగణిస్తారు.. పైనాపిల్ తీసుకోవడం వల్ల ఇన్సులిన్ స్థాయిలు అసాధారణంగా పెరుగుతాయి%ొ% ఇది రక్తంలో చక్కెర నియంత్రణను కోల్పోయేలా చేస్తుంది.

**ద్రాక్ష:** ద్రాక్షలో అధిక మొత్తంలో ఫ్రక్టోజ్ ఉంటుంది.. ఇది డయాబెటిక్ రోగుల రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతుంది. ద్రాక్ష తినడం వల్ల చక్కెర స్థాయి వెంటనే పెరుగుతుంది. ఇది డయాబెటిక్ రోగులకు ప్రమాదకరమైన సంకేతం. మధుమేహ వ్యాధిగ్రస్తులు ద్రాక్షను పరిమిత పరిమాణంలో తీసుకోవడం లేదా అస్సలు తీసుకోకపోవడం మంచిది అని నిపుణులు సూచిస్తున్నారు.

**మామిడి:** మామిడిని పండ్లలో రారాజుగా పేర్కొంటారు.. అయితే ఇది డయాబెటిక్ రోగులకు ప్రమాదం కలిగిస్తుంది. మామిడిలో చక్కెర, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయి.. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతాయి. మామిడిని తీసుకోవడం వల్ల శరీరంలో గ్లూకోజ్ స్థాయి వేగంగా పెరుగుతుంది. ఇది డయాబెటిక్ రోగుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొంటున్నారు.

**అరటిపండు:** అరటిపండులో అధిక సహజ చక్కెర ఉంటుంది.. దాని గ్లైసెమిక్ సూచిక కూడా మధ్యస్థం నుంచి ఎక్కువ వరకు ఉంటుంది. అరటిపండు తినడం వల్ల రక్తంలో చక్కెర అకస్మాత్తుగా పెరుగుతుంది.. ఇది డయాబెటిక్ రోగులకు మంచిది కాదు.. ముఖ్యంగా పండిన అరటిపండు మధుమేహ రోగులకు మరింత ప్రమాదకరమని నిరూపించవచ్చు.

**పోషకాహార నిపుణుల సలహా ఏంటంటే..**

మధుమేహ వ్యాధిగ్రస్తులు పండ్లను జాగ్రత్తగా తీసుకోవాలి. అధిక చక్కెర కంటెంట్ ఉన్న పండ్లకు బదులుగా, వారు ఆపిల్, బెర్రీలు లేదా బొప్పాయి వంటి తక్కువ %+×% పండ్లను తీసుకోవచ్చు. ఏదైనా పండును తినే ముందు మీ వైద్యుడిని లేదా పోషకాహార నిపుణుడిని సంప్రదించడం మంచిది.. తద్వారా వారి రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంచుకోవచ్చు.. ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు..

# శరీరంలో ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా..?

- వామ్మో.. మీకు ఆ లోపం ఉన్నట్లే.. బీకేర్‌ఫుల్



శరీరానికి అవసరమైన పోషకాలలో విటమిన్ సీ ఒకటి.. విటమిన్ సి అనేది మనల్ని ఆరోగ్యంగా ఉంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషించడమే కాకుండా చర్మానికి కూడా అవసరమైన విటమిన్. శరీరంలో దంతాలు, చిగుళ్లు, రక్తనాళాలు ఆరోగ్యంగా ఉండేందుకు, రోగనిరోధక శక్తిని బలంగా ఉంచేందుకు విటమిన్ సి అవసరం. ఇది రక్తపోటును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. విటమిన్ సి లోపం వల్ల చర్మం మెరుపును కోల్పోయి పొడిబారడం మొదలవుతుంది. దాని లోపం కారణంగా, ముడతలు వంటి అకాల వృద్ధాప్య లక్షణాలు కూడా కనిపిస్తాయి. ఇవేకాకుండా తరచూ జబ్బుల బారిన పడడం, చర్మంపై పిగ్మెంటేషన్, వెంట్రుకలు చిట్లిపోవడం, బలహీనంగా మారడం, అలసట, బలహీనత, గాయాలు మానకపోవడం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి.

**విటమిన్‌సీ లోపం లక్షణాలు..**

శరీరంలో విటమిన్ సి లోపం లక్షణాలు కనిపిస్తే.. మీరు మీ ఆహారాన్ని మెరుగుపరుచుకోవాలి.. విటమిన్ సీ గురించి నిర్ధారించుకోవడానికి మీరు పోషకాహార పరీక్షను కూడా చేయించుకోవచ్చు.. ఎందుకంటే పరిస్థితి తీవ్రంగా మారితే అది స్కర్వీకి దారి తీస్తుంది. స్కర్వీ అనేది మీ ఆహారంలో విటమిన్ సి లేకపోవడం వల్ల వచ్చే వ్యాధి. దీనివల్ల ముఖం పాలిపోవడం (రక్తహీనత), శరీరంపై దద్దుర్లు, దంతాలు వదులుగా ఉండటం, రక్తస్రావం మొదలైన లక్షణాలను చూపుతుంది. కావున ఇలాంటి సందర్భాల్లో ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకోండి..

**ఈ కూరగాయలు తినండి..** విటమిన్ సి లోపాన్ని అధిగమించడానికి క్యాప్సికమ్, బ్రోకలీ (గ్రీన్ కాలీఫ్లవర్), బచ్చలికూర, ఆవాలు, బ్రస్సెల్స్ మొలకలు, పచ్చి మిరపకాయలు మొదలైన వాటిని రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి. వీటిని కూరలా లేదా.. రసం లేదా సూప్ గా తయారు చేసుకుని త్రాగవచ్చు. సల్సా వంటి తక్కువ కొవ్వు డిప్‌లలో యాడ్ చేసుకుని కూడా తినవచ్చు.

**ఈ పుల్లని పండ్లు విటమిన్ సికి మంచి మూలం**

విటమిన్ సి పుష్కలంగా ఉన్న పండ్ల గురించి మాట్లాడితే.. ఎక్కువగా పుల్లని పండ్లను తినాలి. ఆహారంలో నారింజ, కివీ, నిమ్మ, ద్రాక్ష, ఉసిరికాయలను చేర్చుకోండి. ఈ పండ్లను ఉదయం లేదా సాయంత్రం తినడానికి బదులు పగటిపూట తినడం మంచిది.. ఎందుకంటే వాటి చల్లని, ఆమ్ల స్వభావం కారణంగా, మీరు వాటిని ఉదయం లేదా సాయంత్రం తీసుకుంటే, మీకు ఎసిడిటీ అనిపించవచ్చు. విటమిన్ సి లోపం ఉన్నా.. ఒకవేళ మీరు తీవ్రమైన లక్షణాలను ఎదుర్కొంటున్నట్లయితే.. ఈ పరిస్థితిలో మీరు వైద్యుడిని సంప్రదించాలి.. తద్వారా మీరు సరైన ఆహారం గురించి సమాచారాన్ని పొందవచ్చు. అవసరమైతే సప్లిమెంట్లు కూడా తీసుకోవాలి.. నిపుణుల సలహా మేరకు వీటి మోతాదును తీసుకోవాల్సి ఉంటుంది..

# బాణపొట్టకు చెక్ పెట్టాలంటే ఈ వాటర్ ట్రై చేయండి.. ఇట్టే కరిగిపోద్ది!



చియావిత్తనాలు విటమిన్లు, ఖనిజాలు, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, ఫైబర్, ప్రోటీన్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. వీటిలో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్, ఐరన్, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు కూడా సమృద్ధిగా ఉంటాయి. ఇవన్నీ శరీరానికి చాలా మేలు చేస్తాయి. రోజుకు ఒక గ్లాసు చొప్పున ప్రతి రోజూ అల్లంతో పాటు చియా వాటర్ ను తీసుకుంటే అపారమైన ఆరోగ్య లాభాలు మీ సొంతం అవుతాయి. ఫైబర్ పుష్కలంగా ఉండే నీటిలో అల్లం కలిపి చియా సీడ్స్ తాగడం వల్ల పొట్టలోని కొవ్వును కరిగించి, ఆకలిని తగ్గించి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండే నీటిలో నానబెట్టిన చియా గింజలను తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మలబద్ధకం నుండి ఉపశమనం పొందవచ్చు. అల్లంలోని జింజెరాల్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో మేలు చేస్తుంది.

రోజుకు ఒక గ్లాసు చొప్పున ప్రతి రోజూ అల్లంతో పాటు చియా వాటర్ ను తీసుకుంటే అపారమైన ఆరోగ్య లాభాలు మీ సొంతం అవుతాయి. చియా సీడ్ వాటర్‌ను అల్లం కలిపి తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. చియా విత్తనాలు ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌ల స్టోర్‌హౌస్. కాబట్టి వీటిలో నానబెట్టిన నీటిని తాగడం వల్ల గుండె ఆరోగ్యానికి, మెదడు ఆరోగ్యానికి మంచిది. చియా గింజల్లో కాల్షియం,యు ఫాస్పరస్ పుష్కలంగా ఉంటాయి. కాబట్టి వీటిని నానబెట్టి తీసుకోవడం వల్ల ఎముకల ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుంది. అల్లం రసంతో తయారు చేసిన చియా వాటర్ లో ఫైబర్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ప్రోటీన్, విటమిన్లు, కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. అల్లంరసం చియా సీడ్స్‌తో తయారు చేసిన ఈ పానీయం బరువు తగ్గడానికి అద్భుతంగా సహాయపడుతుంది. అల్లం థర్మోజెనిక్ ప్రభావాలు, చియా విత్తనాల్లో ఉండే ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. కేలరీలను కాల్చడంలో సహాయపడుతుంది. ఆకలిని నియంత్రిస్తుంది. బ్లడ్‌షుగర్ ఉన్నవారికి ఈ డ్రింక్ ఎనర్జిటిక్‌గా పనిచేస్తుంది. జింజర్ చియా వాటర్ లో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల ఈ వాటర్ జీర్ణక్రియ క్రమబద్ధతను ప్రోత్సహిస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థకు మద్దతు ఇస్తుంది. అంతేకాకుండా అల్లంరసం, చియా వాటర్ శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. ఆర్థరైటిస్, గుండె జబ్బులకు అడ్డుకట్ట వేస్తుంది. సీజనల్ వ్యాధుల ప్రభావాన్ని తగ్గిస్తుంది. అర అంగుళం అల్లం ముక్కను తీసుకుని తొక్క, మట్టి ఉంటే తీసేసి సన్నగా తురుముకోవాలి. ఇప్పుడు ఒక గ్లాసు గోరువెచ్చని నీటిని తీసుకుని అందులో అల్లం తురుము వేసుకోవాలి. అలాగే హాఫ్ టేబుల్ స్పూన్ చియా సీడ్స్ వేసి బాగా కలిపి 15 నిమిషాల పాటు పక్కపెట్టుకోవాలి. ఆ తర్వాత మీ రుచికి తగిన మోతాదులో తేనె కలిపితే జింజర్ చియా వాటర్ రెడీ

## అవని

# క్యారెట్ జ్యూస్ తాగితే.. ఏమవుతుందో తెలుసా..?



క్యారెట్‌లో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. దీన్ని జ్యూస్ చేసి తాగడం వల్ల బాడీలో ఇమ్యునిటీ పవర్ పెరుగుతుంది. దీనివల్ల సగం అనారోగ్య సమస్యలు దరిచేరవు. అనేక ఇన్ఫెక్షన్లు రాకుండా విటమిన్ సి కాపాడుతుంది. ముఖ్యంగా ఉదయం సమయంలో రోజూ ఒక గ్లాసు క్యారెట్ జ్యూస్ తాగడం వల్ల అలసట లేకుండా యాక్టివ్‌గా ఉంటారు. శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్, వ్యర్థాలను తొలగించడంలో కూడా క్యారెజ్ జ్యూస్ బాగా ఉపయోగపడుతుంది. క్యారెట్‌లోని ఫైబర్ జీర్ణ సమస్యలను కూడా తగ్గిస్తుంది. ఇందులో బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగుపరుస్తుంది. అలాగే ఎలాంటి కంటి సమస్యలు రాకుండా కూడా చేస్తుంది. క్యారెట్‌లో బీటా - కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. వీటిని మన మానవ శరీరం విటమిన్- ఎ కిందకు మార్చుకుంటుంది. ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది. క్యారెట్‌లో ఉండే విటమిన్ సి ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది. ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. శీతాకాలంలో ఎక్కువగా వేధించే.. జలుబు, దగ్గు, ఫ్లూ వంటి సమస్యల నుంచి రక్షిస్తుంది. ఈ సీజన్‌లో రోజూ క్యారెట్ జ్యూస్ తాగితే.. ఆరోగ్యంగా ఉంటారు. క్యారెట్‌లో ఉండే పోషకాలు చర్మ సౌందర్యాన్ని పెంచడంలో బాగా ఉపయోగపడతాయి. రోజూ ఈ జ్యూస్ తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మెరుస్తుంది. క్యారెట్‌లోని విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు కొల్లాజెన్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఇవి చర్మం నేచురల్‌గా కాంతివంతంగా ఉండేలా చేస్తాయి. చర్మం మృదువుగా ఉండటంతో పాటు ఎలాంటి ముడతలు, మొటిమలు లేకుండా చేస్తుంది. యవ్వనంగా కనిపించే చర్మాన్ని ఇస్తుంది. మొటిమలను కూడా తొలగిస్తుంది.

ఉదయాన్నే క్యారెట్ జ్యూస్ తాగడం వల్ల మీ శరీరానికి నేచురల్ గ్లో వస్తుంది. ఇందులోని ఫైబర్ వల్ల కడుపు నిండిన ఫీలింగ్ కలుగుతుంది. దీంతో చిరు తిండ్లు తినకుండా ఉంటారు. ఇది బరువు తగ్గడానికి బాగా ఉపయోగపడుతుంది. క్యారెట్‌లో పొటాషియం అధిక మొత్తంలో ఉంటుంది. ఇది మెదడు పనితీరును మెరుగుపరచడంతో పాటు జ్ఞాపకశక్తిని పెంచుతుంది. మానసిక సమస్యలతో బాధపడుతున్న వారికి కూడా ఈ క్యారెజ్ జ్యూస్ బాగా సాయపడుతుంది.




# MARKET

# నగర ప్రజలకు అనువైన ఈవీ స్కూటర్ ఇదే

- స్పీడ్ తక్కువైనా ఫీచర్లు ఎక్కువే

దాదాపు అన్ని ద్విచక్ర వాహనాల కంపెనీలూ ఈ విభాగంలోకి ఎంట్రీ ఇచ్చాయి. ఈ నేపథ్యంలో జెలియో ఈబైక్స్ కంపెనీ తన ఎక్స్ మెన్ 2.0 ఎలక్ట్రిక్ స్కూటర్ ను మార్కెట్ లోకి విడుదల చేసింది. జెలియో ఈబైక్స్ తన ఎక్స్ మెన్ సిరిస్ లోని అప్ గ్రేటెడ్ వెర్షన్ ఎక్స్ మెన్ 2.0 ఎలక్ట్రిక్ స్కూటర్ ను నవంబర్ 12వ తేదీన విడుదల చేసింది. ముఖ్యంగా నగర ప్రజల అవసరాలకు అనుగుణంగా దీన్ని రూపొందించింది. ఈ కొత్త స్కూటర్ స్పెషల్ లుక్ తో ఆకట్టుకుంటోంది. రెండు రకాల బ్యాటరీ ఎంపికలు, నాలుగు వేరియంట్లలో అందుబాటులోకి వచ్చింది. లెడ్ యాసిడ్ వేరియంట్ 60వీ 32 ఏహెచ్ రూ.71,500కు, 7వీ 32ఏహెచ్ రూ.74 వేలు పలుకుతోంది. అలాగే లిథియం అయాన్ వేరియంట్ లో 60వీ 30 ఏహెచ్ ధరను రూ.87,500, 74వీ32ఏహెచ్ ధరను రూ.91,500గా నిర్ణయించారు. ఎక్స్ మెన్ 2.0 ఎలక్ట్రిక్ స్కూటర్ గరిష్ట వేగం గంటకు 25 కిలోమీటర్లు మాత్రమే. ఒక్కసారి చార్జింగ్ చేస్తే దాదాపు వంది కిలోమీటర్లు పరుగులు పెడుతుంది. 60/72వీ బీఎల్డీసీ మోటార్లను దీనిలో అమర్చారు. ఒక్కసారి చార్జింగ్ చేయడానికి 1.5 యూనిట్ల విద్యుత్ ఖర్చవుతుంది. ఈ స్కూటర్ బరువు 90 కిలోలు, అలాగే 180 కేజీల వరకూ బరువును మోస్తుంది. లెడ్ యాసిడ్ బ్యాటరీని చార్జింగ్ చేయడానికి 8 నుంచి 10 గంటలు, లిథియం అయాన్ వేరియంట్ చార్జింగ్ కు 4 నుంచి 5 గంటల సమయం పడుతుంది. బ్యాటరీకి ఏడాది లేదా పది వేల కిలోమీటర్ల వరకూ వారంటీని ఇస్తున్నారు. అలాగే గ్రీన్, వైట్, సిల్వర్, రెడ్ కలర్లలో ఈ స్కూటర్ విడులైంది. ఎక్స్ మెన్ 2.0 లో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఫ్రంట్ మరియు రియర్ డిస్క్ బ్రేకులు, ముందు అల్లాయ్ వీల్స్, వెనుక హబ్ మోటారు ఏర్పాటు చేశారు. స్కూటర్ ముందు భాగంలో టెలిస్కోపిక్, వెనుక స్ప్రింగ్-లోడెడ్ షాక్ అబ్జర్వర్లు అమర్చారు. ఇక యాంటి థెఫ్ట్ అలారం, సెంట్రల్ లాకింగ్, రివర్స్ గేర్, పార్కింగ్ స్విచ్, యూఎస్ బీ చార్జర్, డిజిటల్ డిస్ ప్లే తదితర అదనపు ఫీచర్లు ఉన్నాయి. ఎక్స్ మెన్ 2.0 స్కూటర్ గరిష్ట వేగంతో తక్కువగా ఉన్నప్పటికీ



సమర్ధవంతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా పట్టణాల్లోని ట్రాఫిక్ లో సులభంగా ప్రయాణం చేయవచ్చు. ధర తక్కువగా ఉండడంతో పాటు అనేక ఫీచర్లు ఆకట్టుకుంటున్నాయి. తక్కువ స్పీడ్ గల ఎలక్ట్రిక్ స్కూటర్ విభాగంలో మంచి గుర్తింపు లభిస్తుందని భావిస్తున్నారు.

# మీకు ఐసీఐసీఐ క్రెడిట్ కార్డ్ ఉందా?

**ఇవి తెలుసుకోవాల్సిందే.. మారనున్న రూల్స్!**



దేశంలో కోట్లాది మంది వినియోగదారులు క్రెడిట్ కార్డులను ఉపయోగిస్తున్నారు. ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులపై ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. దేశంలో క్రెడిట్ కార్డులను ఉపయోగించే చాలా ప్రైవేట్ బ్యాంకుల పేర్లలో బ్యాంక్ పేరు కూడా ఉంది. మీకు బ్యాంక్ క్రెడిట్ కార్డ్ కూడా ఉంటే, ఈ వార్త మీకోసమే. నవంబర్ 15 నుండి ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ నియమాలు మారబోతున్నాయి. మీకు ప్రయోజనం చేకూర్చే అనేక నియమాలు ఇందులో ఉన్నాయి.

**ఏయే రూల్స్ మారనున్నాయి?**

విద్యా లావాదేవీలపై ఎటువంటి ఛార్జీలు లేవు
ఆలస్యమైన కార్డ్ చెల్లింపు రుసుములకు ఛార్జీలలో మార్పు
యుటిలిటీ, ఇంధన చెల్లింపులపై కొత్త రకాల ఛార్జీలు
ఇక నుండి క్రెడిట్ కార్డ్ ద్వారా అంతర్జాతీయ విద్య లేదా పాఠశాల-కళాశాల ఫీజు చెల్లించడానికి ఎటువంటి ఛార్జీలు ఉండవు. అయితే, మీరు థర్డ్ పార్టీ యాప్‌ల ద్వారా అలాంటి ఫీజులు లేదా విద్యా లావాదేవీలు చేస్తే, మీరు 1 శాతం రుసుము చెల్లించాలి.

**నవంబర్ 15 నుండి లేట్ పేమెంట్ ఛార్జీలో మార్పు:**

ఇక నుంచి ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ బిల్లు ఆలస్యంగా చెల్లింపు చార్జీలు మారనున్నాయి.
రూ.101 నుంచి రూ.500 వరకు రూ.100 చార్జీ
రూ.501 నుంచి రూ.1,000 వరకు రూ.500 ఛార్జీ
రూ.1,001 నుంచి రూ.5,000 వరకు -రూ.600 ఛార్జీ
రూ.5,001 నుంచి రూ.10,000 వరకు -రూ .750
రూ. 10,001 నుంచి రూ.25000 వరకు -రూ.900
రూ.25,001 నుంచి రూ. 50,000 వరకు -రూ. 1100 వసూలు చేస్తారు
రూ. 50,000 కంటే ఎక్కువ - రూ.1300 ఛార్జీ వసూలు చేస్తారు
ఇంకో విషయం ఏంటంటే.. బకాయి మొత్తం రూ. 100 వరకు ఉంటే, దానిపై ఆలస్య చెల్లింపు రుసుము ఉండదు.

**యుటిలిటీ, ఇంధన చెల్లింపుపై ఇతర ఛార్జీలు**

మీరు క్రెడిట్ కార్డ్ ద్వారా రూ. 50,000 కంటే ఎక్కువ యుటిలిటీ చెల్లింపులు చేస్తే, మీరు 1 శాతం ఛార్జ్ చెల్లించాలి.
మీరు 1000 రూపాయల కంటే ఎక్కువ ఇంధన చెల్లింపు లావాదేవీ చేస్తే, మీరు దానిపై 1 ఛార్జ్ చెల్లించాలి. పొడిగించిన క్రెడిట్, నగదు అడ్వాన్సులపై ఓవర్ డ్యూ వడ్డీ నెలకు 3.75 శాతం వసూలు చేస్తారు. అయితే దీనిపై వార్షిక వడ్డీ రేటు 4.5 శాతంగా ఉంటుంది.

# స్విగ్గీ, జొమాటోల నుంచి మరిన్ని సేవలు..
# కస్టమర్లకు మరింత ప్రయోజనం




వ్యాపారంలో ఒకదానితో ఒకటి పోటీ పడుతూ ముందుకు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రెండు సంస్థలు తమ సేవలను మరింత విస్తరించేందుకు ప్రణాళిక రూపొందించాయి. స్విగ్గీ సంస్థ ఎల్లో అనే పేరుతో కొత్త సేవలను, రేర్ అనే ప్రత్యేక సేవలను అందుబాటులోకి తీసుకురానుంది. ఇక జొమాటో కూడా వాట్సాప్ ద్వారా ఫుడ్ ఆర్డర్ చేసుకునే సదుపాయం తీసుకురానుంది. స్విగ్గీ సంస్థ ఎల్లో పేరుతో కొత్త సేవలను ప్రారంభించనుంది. దీని ద్వారా ఆన్ లైన్ లో సేవా నిపుణులను అందుబాటులోకి తీసుకురానుంది. అంటే లాయర్లు, థెరపిస్టులు, ఫిట్ నెస్ ట్రైనర్లు, ఆస్ట్రాజలర్లు, డైటీషియన్లను ఒకే ప్లాట్ ఫాం మీదుకు తీసుకువచ్చి సేవలను అందించనుంది. అయితే ఎల్లో సేవలను స్విగ్గి యాప్ లోనే కొనసాగించాలా, వేరే యాప్ తో సేవలందించాలనే విషయంపై స్పష్టత రాలేదు. దానిపై చర్చలు జోరుగా జరుగుతున్నాయి. అలాగే ప్రీమియం కస్టమర్ల కోసం రేర్ పేరిట ఫార్ములా వన్ రేస్, మ్యూజిక్ కాన్సర్ట్, ఆర్ట్ ఎగ్జిబిషన్లకు ప్రవేశం కల్పించాలనుకుంటోంది. జొమాటో సంస్థ కూడా ప్రజలకు కొత్త సేవలను అందించడానికి ప్రణాళిక రూపొందించింది. ఫుడ్ ఆర్డర్ విషయంలో చాట్ బాట్ ల స్థానంలో మనుషులను వినియోగించాలని భావిస్తోంది. అలాగే తన క్విక్ కామర్స్ వేదిక బ్లింకిట్ ద్వారా ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు, కార్పెంటర్ సేవలను అందించేందుకు వేదికను సిద్ధం చేస్తోంది. జోమాటో ఇటీవల ఫుడ్ రెస్క్యూ అనే కొత్త ఫీచర్ ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఎవరైనా వినియోగదారులు క్యాన్సిల్ చేసిన ఫుడ్ ఆర్డర్లను సమీపంలోని కస్టమర్లకు డిస్కౌంట్ పై అందజేస్తుంది. ఈ ఫీచర్ ద్వారా వాటికి కస్టమర్లు కొనుగోలు చేసుకోవచ్చు. జోమాటో సీఈవో దీపిందర్ గోయెల్ మాట్లాడుతూ ఫుడ్ రెస్క్యూ ఫీచర్ ద్వారా తక్కువ ధరకు తొందరగా ఫుడ్ కొనుగోలు చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు. ఫుడ్ వేస్టేజీని తగ్గించడానికే ఈ ఫీచర్ అందుబాటులోకి తీసుకువచ్చినట్టు ఆయన వెల్లడించారు. ఫుడ్ డెలివరీ యాప్ లైన స్విగ్గీ, జోమాటాలో మధ్య ఎప్పుడూ ఆరోగ్యకరమైన పోటీ జరుగుతోంది. గత దశాబ్దంగా ఈ రెండు సంస్థలు తమ సేవలను విస్తరించుకుంటూ పోతున్నాయి. ముఖ్యంగా అడిగిన వెంటనే నచ్చిన ఆహారాన్ని ఇంటికి తీసుకువచ్చి ఇవ్వడంతో ఈ రెండింటికీ ప్రత్యేక ఆదరణ లభిస్తోంది. ముఖ్యంగా ఇంటి నుంచి బయటకు వెళ్లలేని వారికి, కొత్త నగరానికి వచ్చిన వారికి, అర్జెంట్ పనులపై ఆహారం తయారు చేసుకోలేని వారికి ఎన్నో సేవలు అందిస్తున్నాయి.

# త్వరలో ఐపీవోకు ప్రముఖ కంపెనీ..
# స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లకు పండగే..!



ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెట్ అతి పెద్ద ఐపీవోను ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ కంపెనీ ఎప్పుడు ఐపీవోకు వస్తుంది, ఇతర వివరాలను తెలుసుకుందాం. ఎన్టీపీసీ క్లీన్ ఎనర్జీకి చెందిన అనుబంధ సంస్థ ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెట్. దేశంలో పెరుగుతున్న ఇంధన అవసరాలను తీర్చేందుకు గాను సౌర, పవన, హైబ్రిడ్ ప్రాజెక్టులపై ఇది పనిచేస్తుంది. కర్బన్ ఉద్గారాలను తగ్గించడంతో పాటు ఇంధనానికి సంబంధించిన పునరుత్పాదక వస్తువుల వాటాను పెంచడానికి చర్యలు తీసుకుంటోంది. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెట్ సంస్థ ఇప్పటికే దేశంలో అనేక భారీ సౌర విద్యుత్ ప్లాంట్లను ప్రారంభించింది. ఇవి సూర్యరశ్మిని ఉపయోగించుకుని విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాయి. అలాగే దేశంలోని కోస్టల్, ఇన్ ల్యాండ్ విండ్ కారియర్ లను సద్వినియోగం చేసుకుంటూ పవన విద్యుత్ ప్రాజెక్టులను చేపడుతోంది. అలాగే సౌర, పవన శక్తిని మిళితం చేసే హైబ్రిడ్ పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటోంది. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెట్ ఐపీవో వస్తున్న నేపథ్యంలో సర్వత్రా ఆసక్తి నెలకొంది. దీని ఐపీవో ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.వంద కంటే తక్కువగా ఉంటుందని భావిస్తున్నారు. వేలంలో రూ.10 వేల కోట్ల వరకూ సమీకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. నవంబర్ 18వ తేదీన సబ్ స్క్రిప్షన్ కోసం ఐపీవో మొదలవుతుంది. పెట్టుబడి దారులకు నవంబర్ 21 వరకూ సమయం ఉంటుంది. అయితే స్టాక్ విలువ, ధర, తేదీలను పూర్తిస్థాయిలో ఖరారు కావాల్సి ఉంది. ఎన్టీపీసీ గ్రీన్ తో పాటు ఏసీఎంఈ సోలార్ హోల్డింగ్స్ లిమిటెడ్ కూడా ఐపీవోకు రావడానికి సన్నాహాలు చేసుకుంటోంది. వేలంలో దాదాపు 344 మిలియన్ల డాలర్లు సమకూర్చుకోవాలని భావిస్తోంది. వివిధ కంపెనీలు తమ మూలధరం పెంచుకోవడం కోసం ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో)కు వస్తాయి. తమ షేర్లను ప్రజలకు విక్రయిస్తాయి. తద్వారా సమకూరిన డబ్బును తమ పెట్టుబడికి ఉపయోగించుకుంటాయి. అయితే ఐపీవోకు రావడానికి సెబీ అనుమతి తప్పనిసరిగా ఉండాలి. అలాగే సేకరించిన మూలధనాన్ని ఏ పనులకు వినియోగిస్తున్నారో కంపెనీ ముందుగానే స్పష్టం చేస్తుంది.

Printed, Published & Owned by **B. Srinivas**, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289, Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S ) Editor: B.Shyamala, **RNI NO. APTEL/2006/18964,** cell : 9100411396, mail: thecrimenews123@gmail.com